UNIVERSAL
LIBRARY

OU_204550

UNIVERSAL
LIBRARY

శ్రీ

# సౌభాగ్యకామేశ్వరి

## (ఉత్తరార్థము)

శ్రీ తిరుపతి వేంకటీయము

1943

వెల ౦—౬—౦

శ్రీ

# సౌభాగ్య కామేశ్వరి

(ఉత్తరార్ధము)

శ్రీ తిరుపతి వేంకటీయము

1943

వెల 0—6—0

# తొలిపలుకు

నేను నాముప్పదవయేఁట మొదలు 'కామేశ్వరీ' అనుమకుటముతో వందలేకాదు వేలుపద్యములు వ్రాసితిని. 'కలౌషష్టి' అను వయస్సు దాఁటినపిమ్మట నామకుటము సౌభాగ్యపదమును జేర్చికొన్నది. ఆపదము చేయుటకుఁ గారణము వ్రాయుచో నెంతో వ్రాయవలెను. పైఁగా దానిని లోకము విశ్వసించునో లేదో! ఆరోగ్యకామేశ్వరి చి॥ కేశవకర్ణునికి సంబంధించినది. ఆయీ ప్రస్తుత రచనలో 'ఉత్తరార్ధము' అని యుంచుటకుఁ గారణము కొలఁదినాళ్ల క్రిందట సుమారాఱువందల పద్యము లీమకుటముతోడనే వేఱొకరికిఁ గృతి యీఁబడి ముద్రిత మగుటయే. ఎప్పటికప్పుడే తుదిరచనగాఁ దోఁచియు సప్తదేవతానుగ్రహవశమున నియ్యది పెరుఁగుచున్నది. లోగడఁ బ్రచురించినపద్యములకు 'పూర్వార్ధము' అని వచ్చుముద్రణమునఁ జేర్పఁదగు. ఇందు స్పేసులును అఱసున్నలును దప్ప నితరముద్రణప్రమాదములు విశేషించి లేవు. 10వ పుట 17వ పంక్తిలో తప్పునే మనుజుఁడు—— తప్ప నేమనుజుఁడు అనియు, 66 వ పుట 14 వ పంక్తిలో బాఱికఁజేయక—— బాఱికఁజేయుక అనియు, 35 లో 13 వ పంక్తి గొ—— గా అనియు, 37 లో 8 వ పంక్తి మగుల--- మిగుల అనియు, 38 లో 19 వ పంక్తి వర్తించు—— నర్తించు అనియు, 39 లో 23 పంక్తి అది—— ఇది అనియు, 59---25 వ పంక్తి యోగినామతి-— యోగినామపి అనియు, 73 —— 22 వ పంక్తిలో నీసత్తు—- నీసత్త అనియు, 80—— 6వ పంక్తి దీనావనమ్ము నతాసక్తి-- దీనావనమ్మున నాసక్తి అనియు, 81 -- 4 పంక్తి యెంతో—- యెందో అనియు, 11 —— 19 వ పంక్తి వ్యయముల్—- వ్యయమున్ అనియును సవరించి చదివికోనగు. కొన్ని కామాలు స్పేసులు సవరించుకోనగు.

**వేం॥ శా॥ శతావధాని.**

# ఆశీర్వచనము

శా॥ శ్రీమంతుల్ గల రెందఱో జగతి, నిన్ సేవించుచే పూర్వమం
దా మాన్యత్వము గల్గఁజేసెనని వ్యాఖ్యానింత్రు పౌరాణికుల్
నేమంబొప్ప సదా నినున్ గొలుచువానిన్ భక్తిమచ్ఛిష్యు శ్రీ
వేమార్యన్వయు రాముజీని గరుణ స్వీక్షింపు కామేశ్వరీ !

ఉ॥ ఎందఱు స్కూలునం జదివి, రింతకు నా చదువెంతపాటి, దా
మందకుఁ గాపుగాచు నొకమాదిరి గొల్లఁడు 'టీచ' రందులో
నం దెలుఁగు న్వచించుటయునన్ దొలిజన్మపుఁగర్మ మండ్రుగా
కందఱు నాయెడం బెరిమ మంతయొ యింతయొ చూపిరాప్తులై॥

తే॥ గీ॥ కతలుగాఁ జెప్పికొండ్రు నేఁ గవితఁగట్టి
కొంచు వాండ్రకు నా సల్పు గురుతగుఱిచి
ఐరి కవులెందఱో, యితఁడందుఁ జేరఁ
డుత్త భక్తుండు వర్ణ్య మా బత్తిరీతి॥

మ॥ "గురువన్నన్ భయభక్తిసంభ్రమము లేకోశమ్మునం గానరా
వరయన్ రా వొక కొన్నియేనియును మర్యాదాస్థితుల్ హూణవి
ద్య రహిన్నేర్చెడిబాలురం" దనుచు నే నన్నాఁడ; నాశిష్యులం
దఱు నాపట్టునఁ జూపుగౌరవముచే నామాట పొల్లయ్యెడిన్॥

కం॥ ఇతనికి దేవియెడంగల
మితిమీఱినభక్తి కేను మెచ్చి కృతినోసం
గితి శిష్యుఁడనియు మిక్కిలి
కృతజ్ఞుఁ డనఘుండుననియు నెంచి ముదమునన్॥

ఆ॥ వె॥ చిన్నతనమునుండి సేవించెశిష్యుఁడై,
నేనుగొలుచుదేవినే సతంబుఁ
గొలుచు, నన్ను నెపుడుఁ దలఁచు దేవునిగాఁగ
వీనికోర్కె గారవింపవలదె ?

కం॥ దేవికి సంబంధించిన
వేవో పద్యములు మున్నె యేఁ జెప్పిన వీ
దేవీభక్తునికోరిక
కై వేచుచునుండె దేవియనుమత మిదియే॥

* తే॥గీ॥ శిష్యుచేత నిప్పింపఁగఁ జిత్తమందు
దలఁచితిని సంస్కరించితి, దైవవశత
నది యెటో అంతరించె, నే నతనికోర్కె
తీర్పవలసి తీర్చితి నిటు ధీరులార!

కం॥ ఇతనికి దీర్ఘాయువు స
త్సుతులు ధనము ధాన్య మాత్మతుష్టియు సుఖజీ
వితమును గామేశ్వరి యి
చ్చుతమని యాశీర్వదింతు సుతతుల్యునకున్॥

శ్రీ శ్రీ శ్రీ

* చి॥ పిశుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిచే, ఆంధ్రీకరింపఁబడిన మూకపంచశతి ప్రమాదవశమున నెట్లో పోయినది.

శ్రీ మత్స్వగదేవతాయైనమః

శుభమస్తు అవిఘ్నమస్తు

# శ్రీ సౌభాగ్యకామేశ్వరీస్తవము

## ఉత్తరార్ధము

శా॥ కన్నప్పన్ వినియుంటి భక్తుఁడని; త్వత్కాంతుండు రక్షించెనా
దున్న, న్విప్రుఁడనయ్యుఁ దాదృశుఁడ క్షుద్రుండంచునన్నెంచ కె
ట్లున్న న్నాదుసపర్య గైకొనుము, నే యోగ్యుండనే యూదునే
నిన్ని న్నింతగ వేడికొందునె భవానీ తల్లి! కామేశ్వరీ ॥౧॥

మ॥ నవరాత్రమ్ములఁ బూజ యెట్లొ జరిగె, న్నాపుత్రులున్ శిష్యులు
న్నవుఁ బాటొందకయుండఁ జేసి, రెపుడు న్నాపూజ యెట్లున్న న
న్నవమానింప వటం చెఱుంగుదు, సపర్యం జేసి మెప్పించు ధీ
రవరుల్ మృగ్యులు; భక్తియే పరిణతులన్ రక్షించుఁ గామేశ్వరీ॥

మ॥ క్రమమైనట్టిదిగాదు నాదగుసపర్యాచర్య; నీచిత్తప
ద్మమునం దీనికిఁ జోటు చేకుఱునోకో! తల్లీ! పొరిన్ భక్తవ
ర్గము లీపుణ్యదినమ్ములందు నిను నారాధింతు, రే నందు లే
శమునుంగా నెటు నన్ను నోమెదో? కటాక్షంబుంచి కామేశ్వరీ॥

మ॥ * ఫలపుష్పాదులులోనుగాఁగలుగుసంభారమ్ములా? లేవు, వి
ప్రుల కన్నంబిడినట్లు లే, దఖిలమున్ బూజ్యంబ, పూజాంతమం
దలిశ్లోకంబును జ్ఞప్తికిన్ గొలుపు నీ నాపూజ; యుద్ధానికీ
వెలమిన్ గైకొని నన్నుఁ బ్రోవవలె నింతే కోర్కి కామేశ్వరీ॥ ౪

---

* శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం—పరిపూర్ణం తదస్తు తే ॥

శా॥ శ్లోక మ్మయ్యది పుట్టిబుద్ధెటేఁగి యెచ్చోఁగాని లక్ష్య మ్మిటుల్
ప్రాకట్యమ్ముఁ గాంచియుండ, దెట లోపం బబ్బునో? యన్న యా
భీకంపమ్మునఁ జేసి వాడుదురు తద్విద్వాంసు, లీనాఁటికిన్
జేకూరెన్ దగులక్ష్య, మిద్ది గొని యాశీ స్సిమ్ము కామేశ్వరీ॥ ౫

మ॥ జననీ! ఆయువు వృద్ధిఁ జేసితి, వపుస్సారమ్ము బెండయ్యె నె
ట్లనుభూతమ్ముగఁ జేసికోవలయు నిన్ బ్రార్థింతు నో దేవి? యి
చ్చినయద్దానికిఁ దగ్గమట్టుకయినన్ జేవన్ గటాక్షించి నీ
ఘనతన్ వర్ణ్యముఁ జేసికొమ్మని యిదే కైమోడ్తుఁ గామేశ్వరీ॥

మ॥ కృతకృత్యుండను నేను, నా కెదియు లేనే లేదు కర్తవ్య, మే
కృతికై నిల్పితి నన్ను? నిల్పునెడ నా కేమాత్రమో చేవ ని
మ్మతిగా నిన్నును వేడికొందుఁ గవనమ్మర్పింతు సేవింతు స
న్నుతిఁ జేతున్ భజియింతు సారె యజియింతున్ దల్లి కామేశ్వరీ॥

మ॥ నిను నే నెన్ని భవమ్ములన్ గొలిచియో నేర్పించు కార్జించియుం
టిని నన్మించెడి భక్తుఁ డెవ్వఁడొ నను న్నెట్టున్ భువిన్ దాదృశున్
గనఁబోనిప్పటి, కిప్పు డెవ్వరొ ననున్ గంగారుమై వచ్చి మా
ర్గాని యోడంది శపింతు రిమ్ము మది నాకున్ శాంతి కామేశ్వరీ॥

మ॥ ♦ అరిషడ్వర్గము సర్వమున్ దురితమే ఆర్జించు నోయమ్మ; య
వ్వరుసన్ రెండవ దాచరించు దురితప్రారంభముల్ మెండు, గొం
దఱు తద్దాస్యమొనర్చి దుస్తర 'మరణ్యానిం' బ్రవేశించి దుః
ఖరసావాలములౌదు రెల్లరుఁ దమున్ ఖండింపఁ గామేశ్వరీ॥ ౯

మ॥ ఎవరో తిట్టినయంతఁ బోయెడియశం బెన్నాళ్ళు నిల్చున్ మహో
దవధూమంబుల నెల్ల నార్పఁగల యుద్దామంపుసత్కీర్తియే
కవి నాకల్పము నిల్పుఁ, (దుమ్మిన యెడన్ గంగారుగాఁ బోవు ము
క్కు వడిన్ దగ్గిన నిల్వ నేర్చెడినె?) నాకున్ దెల్పు కామేశ్వరీ॥ ౧౦

♦ "అరణ్యాని" అనుతిట్టుపాత్తము, ఇతరులది చూడనగు.

మ॥ అవసానంబు సమీపమాయె వయసులో నన్యేచ్ఛ లేముండు ? మృ
త్యువు కన్నే భయమంద, మృత్యువె భయంబొందున్న నుంజూచి; నా
కవనమ్మే ఘటియించు నాకవనమున్ గర్వమ్ముతో నుంటి నో
శివసంధాయిని ! నాదు గర్వమున కాశీస్సిమ్ము కామేశ్వరీ॥ ౧౧

శా॥ ఏజన్మానకుఁ బంపినన్ సరియె నీయిష్టంబు, నీసేవ నా
కోజన్ గూర్చుటతప్పఁ దక్కఁగలయుద్యోగమ్ము లే నొల్ల నే
రాజత్వమ్మును నొల్ల నంబ ! నిను నారాధించు సౌభాగ్యమే
రాజత్వమ్ము లొసంగు? నియ్యది మహారాజ్యమ్ము కామేశ్వరీ॥

మ॥ అల లెప్డున్ జలరాశిలో నొలయున ట్లాశ్వాసపర్యంతమున్
గలుగుం జిక్కులు సంసృతి, న్నిను మదిన్ గళ్యాణి సేవించువా
రలచిక్కుల్ దొలఁగున్ గ్రమక్రమముగాఁ బ్రారబ్ధముల్గూడవా
రల బాధింప వటంచు నే నెఱిఁగి యారాధింతుఁ గామేశ్వరీ॥

శా॥ నా కన్నన్ బలవంతు లేగిరి యిటుల్ నానాఁటికిన్ జిక్కుచున్
వీఁకన్ జర్మము నెమ్ములున్ మిగిలి నిన్ వేమాఱు వేధించుచున్
జాకే నిల్చితి నించుకంత యెటులో శక్తిన్ బ్రసాదించి నన్
సాఁకంగోరెద వట్టియాయు విది యైశ్వర్యంబె ! కామేశ్వరీ॥౧౪

మ॥ బలహైన్యమ్మున కేను వచ్చుపిదపం బ్రాణమ్ముల న్నిల్పినం
* దులకున్ మూఁడు ప్రబంధముల్ సలిపితిన్ గొంగ్రొత్తవ్యాసాలు బం
దులకున్ దోలితిఁ గాలమొక్క త్రుటియున్ దుర్వ్యాపృతిన్ బోవనీ
నెలమి న్నీ కిడినాఁడఁ బద్యముల నెన్నే నంబ? కామేశ్వరీ॥ ౧౫

మ॥ జననీ ! నీదగుపాప్రపు చూచికొని నే సాఁగింతు నేదేని; నేఁ
జనుచుంటిన్ బెజవాడ, కయ్యది భవత్థ్సానంబులం దొండు; భ
క్తుని రెడ్డిన్ గరుణించి నాతనువునం గొండొక్కదార్ఢ్యంబు నిం
పినఁ జాలున్ బల మెక్కుడిమ్మని నినున్ బీడింపఁ గామేశ్వరీ॥ ౧౬

---

* (1) సుశీల (2) శివభక్తి (3) పతివ్రత శివలీల మొదలైనవి.

మ॥ కనులం దున్నవి నాకుఁ బ్రాణములు; నిక్కంబింత; నీతోడ నే
నన్నృతంబాడ నెఱుంగ దీవు జననీ! ఆయీననున్ మన్ని 'నీ
యనుకంపాఖని వీఁ' డటన్నసుయశం బర్పింపు మోయమ్మ! రా
ననినం దప్పని దీప్రయాణమగుటం బ్రార్థింతుఁగామేశ్వరీ॥ ౧౭

మ॥ ధనలోభమ్మునఁ జేసి యేగు టనుచున్ దర్కింపఁగాఁబోకు మో
జననీ! యింటనె యున్న నాముదుపు హస్తమ్ముగున్ వచ్చి, న
న్నును విద్వత్సభలో యజించుటకు నెంతో కోర్కెతో నున్న రె
డ్డిని మన్నింపు మతండు భక్తుఁడగువాఁడే నీకుఁ గామేశ్వరీ॥

మ॥ జననీ! నీదగుకొండయందు నిలిపెన్ సత్రమ్మునొక్కండు; మొ
న్నని పాల్ద్రావెడి చంటిపిల్లలను మన్పఁ లచ్చకున్ హెచ్చుగా
ధనముఁ వెచ్చగఁబెట్టి యింకనొకసత్రమ్ముంచ యత్నించె నా
తనిమోమోట గణించి నా కొసఁగుమీ దార్ఢ్యంబు కామేశ్వరీ॥

మ॥ పరలోకమ్మున కేగు టేనియు నెటో ప్రాల్మాలి తప్పించుకోఁ
దెరు వూహించుకొనం గనంబడెడిఁగానీ యీప్రయాణం బెటుల్
సురుఁగంజూచినయేని తప్పనియటుల్ చూపట్టు, నీసత్కృపా
భరమే సర్వము నిర్వహింపవలె నంబా! చూడు కామేశ్వరీ॥

మ॥ జని కల్పించినదాన వీవ, పిదపఁ సంసారిగాఁ జేసి సం
తును గల్పించినదాన వీవ, కవితాదుగ్ధాబ్ధి నోలాడు బు
ద్ధిని గల్పించినదాన వీవ, యిపు డీదీనుఁ గృపన్ శక్తిమం
తునిగాఁ జేసినదాన వీవ, యని సంతోషింతుఁ గామేశ్వరీ॥ ౨౧

శా॥ నాకు న్నీ విడినట్టి ముఖ్యధనమన్నఁ గైత యొక్కండె, త
త్ప్రాకట్యమ్మున నే యిహంబుఁ బరసందర్భంబు సాధించుచు
న్నీకారుణ్యము సార్ధకత్వమునకు న్నేఁ దేవలె, న్నన్ రుజా
భీకంపమ్ము దొలంచి ప్రోచి తిదియే వేవేలు కామేశ్వరీ॥ ౨౨

రెడ్డి=చుండూరి వేంకటరెడ్డి. ధర్మపురుషుఁడు.

శా॥ తూలాలేశముకన్న డీల్పడిన నా దోశ్శాలిగా నింతలో
నేలాచేసితి వంబరో! యెఱుఁగ, నె ట్లీపోశ్రిలు రప్పించితో?
నీలోఁ దేరికి గోచరంబగు భవానీ! నీదుకారుణ్యమే
వాలాయమ్మను నాదు వార్ధకము సంభాళించుఁ గామేశ్వరీ॥ ౨౩

శా॥ నాకే. యక్కజమయ్యెడిన్ జననిరో! నావైదముల్, నీకృపా
శ్రీ కల్గన్వలెఁ గాని యయ్యది యెటో సిద్ధించుచో దోమ యే
నైన కర్జంబులొనర్చు, నిందులకు నే నావంత శంకింప, నా
కేకార్యమ్మును నీకృపాకలనమే యీడేర్చుఁ గామేశ్వరీ॥ ౨౪

మ॥ నినుఁబ్రార్థించి యెటోయెటో సభలకు న్నేనేగుటల్ గాంచి న
న్నును జుట్టమ్ములు గేలిసేయుదురు 'విందుల్ గల్గుచోఁ బోవు నీ
యన' యంచున్ గలతత్త్వముం దెలియలే రవ్వారు, పోనిమ్ము నా
జని నిట్లే తుదిదాఁక; నా కిదియె యాశాస్యమ్ము కామేశ్వరీ॥ ౨౫

శా॥ అంతో యింతయొ చేవ నిచ్చితివి నీ యవ్యాజకారుణ్యమున్
స్వాంతమ్మందున నమ్మినందుకు ; సభాస్తారుల్ జగజ్జేతలా
నంతర్యాణులు నిండియున్నసభలో నస్మత్కృతిన్ విన్చితిన్
సంతోషించె సదస్సు, నీ కిదె నమస్కారమ్ము కామేశ్వరీ॥ ౨౬

శా 'గ్రామోఫోను' నలంకరించి సభలో గానమ్ము నాలించిన
ట్లే మాన్యుల్ ననుఁ దీసికొంచుఁజని సంతృప్తింగనం జూతు, రే
మోమోమోటమ్మున మాఱువల్కుటకునై ముగ్ధుండనై యేగుదు
న్నీమాహాత్మ్యము సర్వ, మేను దృణమేనిన్ జేయఁ గామేశ్వరీ॥

మ॥ కొడుకుల్గూఁతులుమన్మరాండ్రుమనుమల్ కోడండ్రుసల్లుండ్రు వ
చ్చెడి యభ్యాగతు లాశ్రితాదు లతిథుల్ శ్రీ నీవు గల్గించుటన్
గుడువన్ లో టగుపట్టకున్నయది, నన్ గోటీశ్వరున్ జేయుమం
చడుగన్, దీనికి లోటురానిసిరి నే యాచింతుఁ గామేశ్వరీ ॥౨౮॥

శా॥ నాదౌనార్జన హెచ్చెయయ్యును 'యదహ్నా' త్తన్నయట్లుండు, నే
నేదైన్యంబు నెఱుంగ, బెట్టుసరిగానే నీదు చేయూఁతచే
నీఁదన్ జాలితి సంసృతిన్, గృపణతన్ వృద్ధుండ రుగ్ణుండ నా
పైఁ దాఁకింపక యిట్టులే భవము సంబాళింపు కామేశ్వరీ॥

మ॥ అతిథుల్ దప్పరు యాచకావళికి ద్రవ్యం బిచ్చుటల్ మానితిన్
మృతికిన్ దాపుననున్న నే నిపు డెటుల్ జేండ్లన్ గనంబోదు సం
తతికిన్ ద్రవ్యము సేకరించుట కదీనంబైన యాచ్ఞన్ గణిం
చితి, నాయార్జన నీ వెఱింగినదియే శ్రీదేవి కామేశ్వరీ॥ ౩౦

మ॥ జననంబందితి బాల్యమేగె నటుపై సాక్షాత్కరించెన్ భవ
ద్ఘనకారుణ్యము, పెండ్లి పేరఁటము తత్తత్సర్వమున్ యత్నమం
చును లేకే జరిగెన్, ధనార్జనకు నెచ్చో నేను గష్టింపలే
దనిమిత్తమ్ముగ నీ కటాక్షమది నా కర్పించెఁ గామేశ్వరీ॥ ౩౧

మ॥ అపకార మ్మొకఁ డాచరించినది నీయవ్యాజకారుణ్య; మే
నెపుడున్ విద్యనుగాని ద్రవ్యమునఁగాని చాలసామాన్యుఁడన్
గపటం బిందు లవంబు లే, దధికునింగాఁ బేరుకల్పించి, తీ
విపుల న్నేఁ డది వార్ధకమ్మున నను న్వోధించుఁ గామేశ్వరీ॥ ౩౨

శా॥ నేనేమో కడులోభినై మెలఁగుచుంటి న్మత్తనూజుల్ వృథా
గా నెన్నో కొఱమాలినట్టి వ్యయముల్ గావింతురీ సంసారమీ
పై నెట్లున్న విచారమే యెఱుఁగ రవ్వాం, ద్రేది యేమైన స
జ్ఞానం బీవగ, జ్ఞాని కేటికి భవిష్యచ్చింత? కామేశ్వరీ॥ ౩౩

మ॥ సకలంబున్ సమకూర్చి మంచితి కవీశానుల్ ననుంబోలె ల
చ్చికిఁ దావుల్గడుమృగ్య; లీనుడు లోరుల్ చెప్పన్ వినంగంటిఁ, బు
త్రికు లార్జించినపండో? వేఱొకపదార్థంబో; తినన్ జిత్త ము
త్సుకమైయుండెడి; నిద్ది వృద్ధజనకౌత్సుక్యమ్ము కామేశ్వరీ॥ ౩౪

మ॥ తినినాఁడన్ జననాఁడు తండ్రిధనమున్ దేవీ ! భవత్సత్కృపా
జనితంబౌధనమున్ భుజించుట వయస్సంప్రాప్తికింబూర్వమే
యనుబంధించిన, దిప్డు నయ్యదియెభక్ష్యమ్మయ్యె, మత్పుత్రకుల్
ననుఁ బోషించు టెఁకెప్పుడో తెలుపుమీ? నాతల్లి! కామేశ్వరీ॥

శా॥ వేదాంతమ్ములు శ్రద్ధతోఁ జదివితిన్ విజ్ఞత్వమార్జించితి
న్నా దౌర్బల్యము చిత్తసంభవము నీనామధ్య గోప్యంబెదిన్
లేదంచున్ విశదీకరించితిని దల్లీ! కోర్కె పూరించి ఆ
హ్లాదమ్మున్ ఘటియింపు మయ్యది యసాధ్యంబౌనె? కామేశ్వరీ॥

మ॥ తనయార్జించినద్రవ్య ముత్తమము, తద్ద్రవ్యంబుకన్నన్ గడున్
దనయస్వార్జిత ముత్తమంబనుచు నేఁ దర్కింతు నిద్దాన నె
మ్మన మా నిశ్చల, మట్టినిశ్చలతనే మానింద్రులాసింత్రు, వృ
ద్ధున కీభాగ్యము నీవొసంగునెడ సంతోషింతుఁ గామేశ్వరీ॥ ౩౭

మ॥ ముదిమిన్ జిత్తముదప్పి కోరుటనుకోఁ బోకమ్మ! యీకోర్కె; నె
మ్మదికిన్ దీన ఘటిల్లు హాయి; గృహసంబంధంబు వార్ధక్యమం
దెదియున్నన్ ద్వదుపాస్తిసల్పుటకు నెంతే సంతరాయంబగూ;
నదిగానన్ సుతులన్ బ్రయోజకులఁ జేయన్ జూడు కామేశ్వరీ॥

మ॥ వెలమల్గల్గిన యూరు మాది, యలవా ర్వీరుల్, జమీందార్లు వీ
రలకున్ బంధులు, రాజసమ్ము కడుఁ దోరమ్ము కొల్లమ్మందు నేఁ
డలవా ర్వీడిరిగాని దాని, నది మాయందున్ బ్రవేశించె నీ
యలవాటు న్నిరసించు నాకె యది సంప్రాప్తించెఁ గామేశ్వరీ॥

మ॥ ఎఱుఁగున్ లోభగుణమ్ము చెడ్డదని నాహృచ్ఛ్లోశ మట్లయ్యు సం
సరణమ్మందలిదోషమో ? మఱి భవిష్యత్కాలపుంజైది గో
చరమై తోఁచుకతాననో ? తెలుపఁగాఁజాలన్ గతంబేమొ? నే
నరికిన్ లోభగుణాన కిచ్చితిని జో టావంత కామేశ్వరీ॥ ౪౦

శా॥ నావంశమ్ము నవారి నెల్లఁ గనుఁగొంన్నన్ వారిలో నెల్ల నే
నే విత్తేశుఁడఁ గూరుచుండి తినుచో నెన్నాళ్ళగున్ దీనితో;
దేవీ ! కుట్టిల కింతమాత్రమయినన్ దెల్వన్ గటాక్షింప, వె
ట్లో వీండ్రన్ గరుణించి ప్రోచుటకు నీ వూహింపు కామేశ్వరీ॥

శా॥ వేదాంతశ్రవణమ్ముగాని మననంబేగాని పల్మాఱు నే
నేదో వెట్టిగఁ జేసిచూచితిని గాని యీ మనోవ్యాధి పో
లే, దున్నట్టిది యున్నయట్టులుగఁ దల్లీ! తెల్పితి న్నీ, కెటో
యీ దౌర్భాగ్య మడంపనేర్తువని; న న్నే మందు కామేశ్వరీ॥

మ॥ ఇది యజ్ఞానమటంచు నే నెఱుఁగనే, యెవ్వారి కేనిం బదిం
బది బోధింపఁగనేర్తు సత్సభల విద్వత్సన్నిధిన్ , స్వాత్మకే
విదితం బియ్యదియయ్యుఁ గానియటులే వేధించు; నేరీతిగా
మదికిన్ శాంతిఘటించునో తెలుపుమంబా దేవి కామేశ్వరీ ॥

మ॥ 'విరజాహోమ' మొనర్చి బోడితలతో విచ్చేయుసన్యాసు లం
దఱుగాకున్నను గొందఱేనియు నెటో ద్రవ్యార్జనం జేయు టే
మఱు, రద్దానిని బుత్రపౌత్రులకు నంపంజూతు రంబా! విర
క్తిరతుల్ ధన్యులు దానికోసమె నినుంగీర్తింతుఁ గామేశ్వరీ॥

మ॥ ఒరులం బెంచుటతప్పనే మనుజుఁ డుద్యోగాదులన్ జేయుచోఁ
బరికింపం దనపొట్టకే యనుట సంభావ్యంబు గా, దొక్కనిన్
బరివేష్టించెద ర ప్రయోజకు, లెఱుంబాల్పోక వాఁ డెన్నియో
దురితమ్ముల్ పొనరించి నారకము నందున్ దల్లి కామేశ్వరీ॥ ౨౫

మ॥ అరరే! జానెఁడు పొట్టకోసముఱు ద్రవ్యంబర్థ్యుదాల్ శంఖముల్
నరు లార్జింతురె ? ఆత్మసంస్కృతియు నన్యంబైన సంసారముల్
పరితుష్టింగను టన్న దే ఫలము సంపాదించు విత్తాన, కె
వ్వరికో తక్కిన నిట్టిపుణ్య మది లభ్యంబౌనె? కామేశ్వరీ॥ ౨౬

శా॥ చాలీచాలని విత్తముల్ గలుగు సంసారుల్ జమీందారులన్
బోలెన్ గర్వ్వనరింతుర్, వీరలు మహాభూమండలంబేలు భూ
పాలాగ్రేసరుఁబోలెఁ గర్వ్వలోనరింపంబూని పాడౌదు, రి
ట్లోలిన్ బాడగు గేస్తులే తఱచుగానున్నారు కామేశ్వరీ॥ ౪౭

మ॥ పనికిన్మాలిన చెత్తసంతును కుటుంబంబంచుఁ బ్రేమించి దా
నిని బోషించుటకోసమై తనదుపాండిత్యంబు వెచ్చించి యె
వ్వనికి న్ముష్టినిగూడఁ బెట్టుటకు లోభమ్మడ్డి బాధింప జీ
వనమున్ జేసెడిగేస్తు ముట్టఁగలఁడే పారమ్ము? కామేశ్వరీ॥

మ॥ ధనసంపాదన మేరికోస మని యాదాసీన్యమున్ జూపుచోఁ
దనకు న్ముష్టి లవమ్ము లేకయు ధనార్ధంబే ప్రయత్నించుఁబో
తినువాం డేరును లేనివాఁడు, నది బుద్ధిన్ జొన్పిచూడం బురా
తనకర్మం బని తోఁచుఁ గారణ మనిర్ధార్యంబు కామేశ్వరీ॥ ౪౯

మ॥ ఇపు డేకుల్జుఁడుగాని కాళ్లు గడుగం, డేనేమమున్ లేకయే
శ్వపచుండున్ బలె మెక్కుఁ, గాలగతిచే సర్వప్రపంచమ్ము నీ
విపరీతస్థితి నుండె; వీండ్రకు వృథా వెచ్చించి "ఆధాన" మా
దిపురాప్రోక్తము లేటికో తెలుపరాదే? తల్లి కామేశ్వరీ॥ ౫౦

శా॥ అన్నప్రాశనలోనుగాఁ గలుగుకార్యంబుల్ గడున్ లోభినై
న న్నేరె ట్లనుకొందురో యనక మానంజాలిరిన్, గుజ్జిలో
నన్నుంగాదని లేనిపోనివ్యయముల్ గావించుచున్నారు, లో
భి న్నైనప్రయోజనంబుగలదే వీసమ్ము? కామేశ్వరీ॥ ౫౧

మ॥ కవినంచున్ భవదీయమైన కృపకున్ గాణాచినంచున్ ననున్
గవులున్ బండితులున్ దదన్యులుఁ గనంగావత్తు రే నెట్టులో
భవితవ్యమ్ము గణించి లోభినగుచున్ వర్తించుచున్నాఁడ నా
యవివేకమ్మును దెల్పినాఁడ నిది తప్పౌనేమొ? కామేశ్వరీ॥

మ॥ భగవంతుండగు కృష్ణునోట వినినన్, బ్రహ్మాంబె యానన్న య
య్యగజాభర్త శివుండు చెప్ప వినినన్, వ్యక్తంబుగాఁ దేల దా
నిగమాంతార్థము, నీదయాకలనచే నే నేర్చితిన్ సుంత; లో
భగుణం బయ్యది పాపనేర, దెది పాపన్నేర్చుఁ? గామేశ్వరీ॥ ౫౩

శా॥ వేధం దిట్టఁ గవీశ్వరుం డొకఁడు త న్వేధించుదారిద్ర్యపున్
బాధ న్నెట్టఁగ లేక, వేఱొకరుఁడో ప్రాణమ్ములన్ బోసి స్వ
ర్వీధిన్ గాఁపురముండె, సత్కవికి దాతృత్వమ్మునం బ్రీతి మెం
డౌ ధాత్రిన్ ధనమిమ్ము వారలకు ధాన్యమ్మిమ్ము కామేశ్వరీ॥ ౫౪

శా॥ నాకీ విచ్చితి కోరినంతవఱకే, నాలోటె, నీలోటు లే,
దీకాలానకుఁ బుత్రపౌత్రులును దౌహిత్రాదులున్ గల్గుటన్
వీఁకన్ సంస్కృతి విస్తరించె, మిగులన్ వృద్ధుండ నే నిందఱన్
సాఁకంగావలె నీ వొసంగినదియే సర్వంబు కామేశ్వరీ॥ ౫౫

మ॥ ఎపు డేమాత్రము నాకుఁ గావలయు నంతేకాని విస్తార మి
మ్మిపుడే నాకని కోరు టే నెఱుఁగ, రే పేమౌనో యన్భీతి నా
కెపుడున్ లే దిపు డేగుదెంచెనది, యీ వృద్ధత్వమం దెందుకీ
రిపువున్ లోభము నంటఁగట్టి! తిది దారిద్ర్యంబు కామేశ్వరీ॥

మ॥ వడుగుల్ చేసితిఁ బెండ్లిళుల్ సలిపితిన్ వార్ధక్యమున్ బొందిన
ప్పుడె వేల్ కర్చొనరించినాఁడ నెఱుఁగం బోసుంత లోభంబు త
ప్పుడు లోభం బిపు డావరించినది, రేపో నేఁడో యన్ప్రాయమ
ప్పుడు నా కెందుల కీ యపాత్రపు గుణమ్మున్ బాపు కామేశ్వరీ॥

మ॥ * ఇది తిండిన్ దిననీదు దుర్వ్యయముగానే దానిఁ దోఁపించు 'ని
మ్మది నా' కం చెదిరేని గోర సుతుఁడేని శత్రువౌ నంచుఁ గో
విదమాన్యుండల సంకుసాలకవి చెప్పెన్ బద్యమొక్కండు; నా
కది కంఠస్థమయయ్యు లోభనిలయం బైనాఁడఁ గామేశ్వరీ॥ ౫౮

* కవికర్ణరసాయనములో-చ॥ ఇదుమను ధర్మశాస్త్రకథలు॥ అను పద్యము చూ॥

మ॥ అరులన్ జంపెడియాయుధమ్ము లెవియో ఆనాఁడు నీనాఁడునున్
బరిశీలించిన లోహనిర్మితములే; ప్రాణ్యంతరంగస్థమా
నరిషడ్వర్గము మాయఁజేయునని, వేదాంతార్థవిజ్ఞానమే
అరు దాజ్ఞానము పైపయిం గలదె? దుష్ప్రాపంబు కామేశ్వరీ॥ ౫౯

మ॥ చిలుకల్ పల్కుట విందు, మర్థమట నిక్షేపించి వాక్రుచ్చునే?
ఖిల నట్లే యనుభూతిలే, దుపనిషత్తెల్లన్ బఠిం; త్రేను వా
రలలో నొక్కఁడనంచుఁ దేలె, వచనప్రాగల్భ్య మేలాభమున్
గలిగించు? న్నను సానుభూతికునిగాఁ గావింపు కామేశ్వరీ॥ ౬౦

మ॥ భవకాలానలదహ్యమానమగు జీవవ్రాతమున్ బ్రోవ నీ
స్త్రవ మొండే శరణమ్మటంచు నొడువున్ దత్త్వజ్ఞసిద్ధాంతముల్
శివసంధాయిని పూర్వజన్మకృత మీశ్రేయస్సు నా కిచ్చె నా
కవన మ్మన్నివిధాల నా కవనమే యౌఁగాక కామేశ్వరీ॥ ౬౧

మ॥ పనికిన్ మాలిన గుల్లలో నిమిడి స్వప్రాణమ్ము రక్షించుకొం
చు నెదో పుర్వు చరించు, వృద్ధుఁడు చరించున్ సారహీనంబు మే
నునటే మోయుచు, స్వాభిమాన మవలన్ ద్రోయంగలేఁ డెందుకీ
తనువంచాడును,వీఁడలేఁ, డిది వృథాదైన్యంబు కామేశ్వరీ॥ ౬౨

శా॥ స్నానంబుల్ నియమంబుపోషణములున్ సంధ్యాగ్నిహోత్రాదిని
త్యానైమిత్తికనిత్యసత్క్రియలు వాసశ్శుభ్రతల్ ధ్యానముల్
మానంబుల్ సకలంబు మాలఁబడె బ్రాహ్మణ్యమ్ము నేమంచు స
న్మానింపన్వలెఁ జెప్పుమంచును నినున్ బ్రశ్నింతుఁ గామేశ్వరీ॥

మ॥ ఆధానమ్ములు మాసె నిల్చిన వెవో ఆధానముల్, వేదబు
ద్ధ్యోబోధమ్ముల్ నిదురించె నెల్లెడల దుర్బోధమ్ము వ్యాపించె, ఛం
దోధిక్కారము దేవహేళనము సాధుద్వేష మధ్యాత్మవి
ద్యాధఃకారము నివ్వి యెవ్వరికి శ్రేయంబిచ్చుఁ గామేశ్వరీ॥ ౬౪

శా॥ వందల్ వేలు గణించు విప్రతతి పూర్వమ్ముండె, నాచారముల్
బొందంబూడ్చిన యట్లు లే, దిహపరంబుల్ బీరువోకుండ నా
నందంబందిరి లచ్చి కిక్కులయి; యీ నాఁడన్ననో జాతరా
నందంబే కనుపట్టు, శాశ్వతమె జన్మంబిద్ది? కామేశ్వరీ॥ ౬౫

మ॥ చరణమ్ముల్ గల వయ్యనూరునిబలెన్ సాగింత్రు వీ ర్జీవితం,
బరుగన్ లే రటకోసుగూడను మొటారామాత్రికున్ గావలెన్
దిరిపం బెత్తగ 'హార్మోనీయము' కదా, దేశమ్మునం దెట్టినా
గరికత్వమ్ము ప్రవేశమందినదియో! కన్గొమ్ము కామేశ్వరీ॥ ౬౬

మ॥ అరుగున్ 'డాక్ట'రొగిన్ మొటారుపయి రోగార్తున్ బరీక్షింపఁగా
దొరవేసమ్మున; నేదొ కర్మకయి సందుల్గొందు లూరేగు భ
స్మరజం బాస్యమునుండి రాల 'సయికిల్ జాకీ' ద్విజోత్తంసుఁ డి
మ్మరియాదల్ గని యేవగించుకొను న న్మన్నింపు కామేశ్వరీ॥

శా॥ అన్నప్రాశనకన్నమున్న "సిగరె"ట్టభ్యాసమా, 'టీ' సరే
యెన్నండో జనియించునన్నతఱియందే నేర్చు, నేనేమముల్
సున్నైన దేశము సర్వథా పతితమై శుష్కించె, నీదేశమే
బన్నంబందిన నందుఁగాక పరితాపంబేల ? కామేశ్వరీ॥ ౬౮

మ॥ పరమాన్నం బాకగేస్తుపంక్తిఁదినుటే బాగో? స్వహస్తమ్ముతోఁ
దిరిపంబెత్తినదేని వరడితినుటే దివ్యంబొ? యీమర్మ మీ
శ్వరి ! నీకేని యగోచరంబె? పరమచ్ఛందోవిధుల్ చక్కఁగా
నెఱుఁగన్నేర్చిరి తేండ్లకన్నఁ బయివారే వారు కామేశ్వరీ॥

శా॥ కూరల్ గాయలుఁ బిండివంటలెవియున్ గోరంగఁబో రూరకే
ప్రారంభింత్రు స్వహస్తపాకమనుచున్ బ్రాహ్మణసకున్ లోపుగా
సారాచారులు దేవతార్చనపరుల్ సాయాహ్నమేపచ్చిసాం
ఖాదో తోడుభుజింత్రు వారికి నమోవాకంబు కామేశ్వరీ॥ ౭౦

శా॥-స్వాతంత్ర్యమ్మన భుక్తియు న్నిదురయుఁ సర్వమ్మునన్యానుకం
పాతాత్పర్యములేక యెవ్వని కగున్ వానిన్ వరించుఁ; దురా
శాతీతుల్ గల లోకక్కొంద ఱెవరో అద్దానిపై హెచ్చుగాఁ
బ్రీతిన్ జూపెడివారు, వారలను నేఁ బ్రేమింతుఁ గామేశ్వరీ॥ ౭౧

శా॥ భోగమ్ముల్ గలవారిఁ గాంచి తమ కాభోగమ్ము లార్జించికోఁ
గాఁ గష్టింపఁబ్రయత్నమున్ సలుప సంకల్పించుకన్నఁ మనో
రాగమ్ము న్విదళించుశక్తిగల వైరాగ్యమ్ము నార్జించు నే
ర్పే గణ్యమ్మగు, దానిచేఁ దొలఁగు దారిద్ర్యమ్ము గామేశ్వరీ॥ ౭౨

మ॥ అనుభూతిఁ వినివృత్తిఁగాంచు నని భోగారంభముంగూర్చి చె
ప్పినవారుఁ గల, రేమిలాభ మలవా ర్విద్వాంసులేయయ్యుఁ జె
ప్పినసందర్భ మెదోగతిఁ గనుపడుఁ, వేయేండ్లు భోగించినఁ
జనునే వాంఛలు? నాఁడునాఁటి కవి హెచ్చంజొచ్చుఁగామేశ్వరీ

మ॥ బెడదన్ బెంచుకొలంది పెచ్చుపెరుఁగున్ భీ గేస్తుకు న్గాతులుం
గొడుకుల్ మన్మలు గల్గుసంస్మృతిఁ దగుల్కొన్నట్టివాఁడెట్టు ని
న్నెడఁదన్నిల్పి భజింపనేర్చుఁ? దనకాయాసంతు గల్పించునా
గొడవఁ మున్గి తరించుమార్గ మెటు చిక్కున్ దల్లి? కామేశ్వరీ॥

మ॥ సకలంబియ్యది రాగమూలకము నిస్సందేహ, మిప్పట్ల జ్ఞా
నికి నజ్ఞానికి లేదు భేద, మొకఁడెంతే నింద్యమం చాడుచున్
బ్రకటించు న్మమకార, మింకొకఁడిదే స్వర్గమ్ముగా నెంచు, వా
రక స్త్రీమూలకమైన యీ గొడవకున్ రారేరు? కామేశ్వరీ॥

శా॥ చీకున్ జింతయులేక యీ వయసులో శ్రీకాంతునో నిన్నునో
నీకాంతున్ శివునో మదిన్ సుగతికై నిశ్శ్రేణిఁ గల్పించుకో
వీఁకన్నిల్పి భజించికో కెవరినో వీక్షింప నాకేల ? సు
శ్రీకున్ జేయుము నన్ను వృద్ధుఁడనిదే చేమోడ్తుఁ గామేశ్వరీ॥

మ॥ నెలకుఁ దూపికయేని తేఁగలుగువానిఁ గూడ నాసంతులో
పలఁ జూపింపవు, తోడిగేస్తులసుతుల్ భారంబు సాంసారికం
బెలమిఁ బూనిచరింపఁ దంద్రులు సుఖంబ్రీక్షించుచుండ్; మత్తనూ
జులనట్టుల్ పొనరింపుమంచుఁగరముల్ జోడింతుఁ గామేశ్వరీ॥ ౭౭

శా॥ వైరాగ్యమ్మున కాలవాలమగు మత్స్వాంతమ్మునన్ దోడిసం
సారుల్ పుత్రులప్రోపుగైకొనుచుఁ 'కృష్ణా! రామ!' యన్నాంచు సం
సారమ్మందున నంటియుంటనిగతిన్ స్వైరమ్ముగానుంట క
న్నారన్ గాంచినమీఁదఁ బుట్టినది కామ్యంబిద్ది కామేశ్వరీ॥ ౭౮

మ॥ జననంబందెడినాఁటికే కొలఁదిమైశ్వర్యంబు నాకున్న నె
ట్లనుకూలించెడి? విద్యలోనయినభవ్యంబైన సంపత్తి; ని
ర్ధనికత్వంబె మధూకరమ్మునకు సైతిమ్మున్ననున్ బంపనే
ర్చిన, దస్మత్తనుజాతు లిందిడుదురే చిత్తమ్ము? కామేశ్వరీ॥ ౭౯

శా॥ దారిద్ర్యంబునఁ బొందులాభములు విద్వత్తావివేకిత్వముల్
సారాచారత సత్యవాక్యరచనాసంసక్తిలోనైన వే
నారంగాంచితిఁ, ద్వత్కృపాకలనచే నైశ్వర్యమబ్బెన్, బునః
ప్రారంభం బలదాని కీసమని నిన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ॥ ౮౦

శా॥ నాతో మాటెడి మార్పులెన్నిగలవో? నాకిప్డుగన్పట్టె నా
చేతమ్మున్ గలఁగించు, దీనికయి నన్ జీవింపుమంచందువా
నీతో పాటుగ? లేక నాహృదయము న్నిశ్చింతమున్ జేతువా?
వే తెల్పంగదవమ్మ! నిన్నడిగెదన్ వ్రేటెత్తి కామేశ్వరీ॥ ౮౧

శా॥ చీమన్ గుట్టఁగనీక దోమనుదరిన్ జేరంగనీ కెంతయో
వ్యామోహమ్మునఁ బెంచు దేహమును గేహమ్మున్గలాదుల్ మఱిన్
భూముల్ సంతుసమస్తమున్ విడి యెటో పోనున్న జీవాత్మకే
దేమైనన్ మఱియేమి? తెల్పుము భవాని తల్లి కామేశ్వరీ॥ ౮౨

శా॥ తన్నే మో కడుసుప్రయోజకునిగాఁ దానెంచు నవ్వానినే
అన్నల్ దమ్ములుఁ బుత్రిలాదిగలవా రట్లెంచుఁబో, రెట్టులో
యెన్నంజూతు, రహంకృతిన్ విడువలేఁడే వృద్ధుఁ డప్డైని, యీ
చిన్నెల్ సర్వము నీ ప్రభావమనుచున్ జింతింతు గామేశ్వరీ॥

శా॥ అన్నంబాస్యమునందుఁబెట్ట నమలం, డాపైని మ్రింగండు, సం
పన్నుండౌజనకుండుగన్నకొడుకంబా! విద్య కామ్యంబా? సం
పన్నత్వమ్మది కామ్యమో? యనిన సంపన్నత్వమే కామ్యమై
యున్నట్టుల్ గనుపట్టు నేమికతమో యోజింపు కామేశ్వరీ॥ ౮౪

శా॥ నన్నున్ దూఱునొ యేమొ లోక మిచట న్నాలోపమేమున్న, దే
నెన్నండేనియు సోమరిం గనినచో నేవమ్మ చూపింతు, నీ
సన్నన్ గాంచియొ యేమొ? తత్సరణి మత్సంతానమందే సుసం
పన్నమ్ముంబొనరించితంచు మది సంభావింతుఁ గామేశ్వరీ॥ ౮౫

మ॥ చివుకంబాఱెడి తాటియాకుబలె నే జీవించుచుంటిన్ సదా
శివుని న్నిన్ స్మరియించుకొంచు, నిది బల్ చిత్రమ్ముగాఁదోఁచు నే
లవముఁ దాలియు లేని మేనియెడ నేలా నిల్చెనో ప్రాణవా
యువు? కాయంబన నింతప్రీతియొకో ఆయుశ్శ్రీకిఁ? గామేశ్వరీ॥

మ॥ కదలంగా మెదలంగ మెక్కఁగను బల్కంగా వినోదింపఁగా
నిదురింపన్ బెదరింప సర్వమునకు న్నీ తేజపున్ లేశమం
దొదవంగావలెఁ, గేవలాయువున కే యోగంబు గన్పట్టుఁ, గో
విదు లీతత్త్వము చప్పచేసిరదియే వేసాట్లు కామేశ్వరీ॥ ౮౭

మ॥ ఇలువాకిళ్లను వీడవచ్చు, ధనమేని ధాన్యమేని సుతా
దులనేని త్యజియింపవచ్చు, మదికిన్ దుఃఖంబుగన్పట్ట ది
మ్ములఁ నాబాల్యముఁగూడి వర్తిలుధనమ్మున్ సత్కవిత్వమ్ము నే
యలసుండున్ విడఁడాత్మయందు నొకటన్ హత్తించుఁ గామేశ్వరీ॥

మ॥ * జనుఁడెవ్వానికిఁగాని పూర్వజనిసంస్కారమ్ము లేకున్నచో
ఘనవిద్యల్ కవితాదు లబ్బవని వక్కాణింపఁగా విందుఁ "బ్రా
క్తనవిద్యల్ నినువచ్చి కొల్చు" ననియెన్ గాదే భవద్దాసుఁ,
డాయనయే నీ, వతఁడేదియాడె నది తథ్యంబంబ! కామేశ్వరీ ॥

శా॥ రాజాస్థానము లేను బోవునెడ "ఫారాల్" దీని నడ్డంగ లే,
దేఁజన్న న్నను వెంబడించెడిది, యీదృక్సాహసోపేత వి
భ్రాజద్రాజశిరోనమస్కృత నెటుల్ వర్జించి నే వత్తు? నీ
వోజన్ దీనిని దోడనుంచికొనఁగా 'నో' మన్ము కామేశ్వరీ॥ ౯౦

మ॥ ♦ ఒకవిద్వత్కవి సన్న్యసించుచుఁ గవిత్వోద్యోగమున్ వీడలే
క కడున్ వందురినట్లు గన్పడెడి శ్లోక మ్మొకండు, నాబోటివా
నికి దానిన్ విడశక్యమే? జనని! దీనిన్ గూడఁ దోనుంచికొం
టకు నీ సమ్మతిఁజూపఁగావలయు న న్మన్నించి కామేశ్వరీ ॥

మ॥ † జననీ! విద్యలు పెక్కు లున్న నిలలో సంగీతసాహిత్యముల్
చను నుత్కృష్టములై, ద్వితీయము కడున్ శ్లాఘ్యంబు రెంటన్; గవీం
ద్రునిసాహిత్యము రెంటిలో ఘనము; నిన్నున్ మున్నె నేఁగోరియుం
టిని గేల్మోడ్చి యిదేవర, మ్మధికము న్నేఁ గోరఁ గామేశ్వరీ॥

మ॥ నినుఁబూజించినవారు భూమిపతులై నీరంధ్రభాగ్యమ్ముతోఁ
గనక మ్మొల్లెడ మూల్గుసౌధములలోఁ గాలమ్ము హేలాగతిన్
జనఁగాఁ గుల్కుట శాస్త్రసిద్ధ మిది విజ్ఞానుల్ ప్రశంసింప, ర
జ్ఞుని యైశ్వర్యము విజ్ఞలేమి ద్వయమున్ శోచ్యంబ కామేశ్వరీ॥

---

* ప్రిపేదిరే ప్రాక్తనజన్మవిద్యాః, కుమారసంభవము ౧ వ సర్గ—

త్వమేవాఽహం త్వమేవాఽహం త్వమేవాఽహమ్

♦ శ్లో॥ హేగోదావరి! దేవి! తావకతటోద్దేశే కళింగః కవి ర్వాగ్దేవీం, బహు
దేశదర్శనసఖీం త్యక్త్వా విరక్తింగతః, ఏనా మగ్నవమధ్యసుప్తమురజిన్నాభీ
సరోజాసనం, బ్రహ్మాణం గమయుక్షితౌ కథ మసావే కాకినీ స్థాస్యతి॥
(కువలయానందము)

† మ॥ జననాభావ మనుగ్రహింపుము...సంగీత సాహిత్యముల్..., కామేశ్వరీ"
(మొట్టమొదటి కామేశ్వరి)

శా॥ నూటంతస్థుల మేడ నుండినను దన్నున్ గాల మల్లంతలో
జాటన్ లాగి గ్రసించుఁ, గ్రిందఁ గుటివాసంబున్న యవ్వాని కే
తీరో వీనికిఁ గూడ సర్వ మదియే తీరౌట తెల్లంబు; సం
సారుల్ విద్యనె కోరఁగావలె నదే శ్లాఘ్యంబు కామేశ్వరీ॥ ౯౮

శా॥ శ్రీయున్ ధీయును నీ ప్రసాదములె, యీ రెండున్ గటాక్షించుచో
నాయోగమ్ము ముదావహ, మ్మొకటినే ఆసించుచో శ్రీవినా
ధీ యుక్తం, బిది లేని శ్రీకి లవమున్ దేజంబు లే, దుండెడిన్
శ్రీ యోగమ్ము వినాగ ధీకలిమికిన్ దేజంబు కామేశ్వరీ॥ ౯౯

మ॥ చదువం జొక్కటి యుండఁబట్టి జననీ! సాక్షాద్భవత్తేజ మ
య్యదినన్నుం గబళించుచున్న యది సాయం బెంతొ కావించి యీ
ముదిమిం జార్థక మద్దియే సలిపెడిం జున్ముందు జన్మాన కి
య్యదియే నా కిడుమమ్మ! వేఱొకటి నిం బ్రార్థింపఁ గామేశ్వరీ॥

మ॥ జయపూఁ గేయను, బొబ్బిలే యను, ప్రకాశం బల్ల యుగ్గంటి, త
ద్దయు సచ్చిత్తుఁడు వెంట్రప్రగ్గడ, మహోదారుల్ నృపుల్ సారె కం
తయుఁ దామింతయుఁ గాదు నూట్లకొలఁదిన్నాకంపుటల్ చూడ వి
ద్దియ కేకాదె? యనుగ్రహింపు మదియే దేవేశి! కామేశ్వరీ॥

మ॥ జననాభావము దుర్ఘటంబు జనియే సంప్రాప్తమా నెట్టిస
న్మని కేని, న్ననువంటివాని కదియే ముమ్మాటికిన్ బ్రాప్య మో
జననీ! నన్ గవిగాఁగ సూనృతవచస్సంసక్తుఁగా వచ్చు న
జ్జనిలోఁ జేయు మరోగిగా; నిదియె సాక్షాన్ముక్తి కామేశ్వరీ॥

మ॥ కలదంచున్ శ్రుతి చెప్పు ముక్తి, అది యక్కంజోద్భవుండేని యి
మ్ములఁ దాఁ గాంచవశంబుగానిదనియున్ బోధించు నద్వైత, మ
వ్వల ద్వైతమ్మొకఁ డుండె, నయ్యథియసూ బ్రహ్మాణ్యులా మేటి ని
ర్మలినుల్ పొందెడి, దేరికో దొరకదు నారాజ్యంబు కామేశ్వరీ॥

మ॥ తను వేమాత్రము రక్తమాంసములకున్ స్థానమ్ముగా లేకయు
న్నను రోజుల్ దిగజాఱుచున్నవి భవన్నామస్మృతిన్ జేసి ; న
న్నును నొప్పిప్పుడు సోకఁ జొచ్చె నిది గన్గోవమ్మ! త్వత్పాదభ
క్తుని కేపీడలు నుండవందురుగద! విజ్ఞుల్ తల్లి! కామేశ్వరీ॥ ౧౦౦

మ॥ జనికిన్ జంకనియట్లు మృత్యువునకున్ జంకందు ప్రాజ్ఞుండు; దే
వి! నినున్ గొల్చెడిభక్తుజీవితములో బృందారకాంశంబు స
జ్జనగణ్యం బది గోచరింపవలె లేశంబేని, కాకున్నచో
నిను నెవ్వాఁడు భజించునం చడిగెద న్నే నిన్నుఁ గామేశ్వరీ॥

మ॥ మృతియన్నన్ భవదంఘ్రిభక్తున కెదో వ్రేఁగున్ బ్రకల్పించు దు
ర్గతిగాఁ దోఁచిన భక్తికిన్ ఫల మెటుల్ గన్పట్టు? నిర్మోక మే
గతి వీడున్ ఫణి, అట్టు లుండవలె భక్తస్వర్గతుల్, విజ్ఞులా
మతిమంతుల్ మృషలన్ లిఖింప రది యామ్నాయంబు కామే॥

శా॥ * వైరాగ్యంబు గడించుటన్న నది పైపై లేదు, సామ్రాజ్యసం
భారంబుల్ గడియించుటే సులువగున్; వైరాగ్యసామ్రాజ్యపీ
ఠారూఢుల్ గణియింతు రింద్రుని దృణప్రాయంబుగా, సర్వదా
"వైరాగ్యంబభయం"బనండె? హరి విద్వన్మౌళి కామేశ్వరీ॥

శా॥ నాకన్నన్ బలవంతులన్ బలువుర న్నాకానకున్ బంపుచు
న్నీకున్ భక్తుఁడనంచు నన్నిలిపితే నిస్సత్త్వు? రుద్వైరితో
వీఁకం బోరాకఁ డబ్బెఁ, బోరుటకు దోర్వీర్యంబు లేదయ్యె నె
ట్లో! కర్మక్షయముం బొనర్పఁదగదే? యోజించి కామేశ్వరీ॥

మ॥ ఋతమున్ దెల్పెద నీరుజాభరముతో నే వేఁగుచున్ గూడఁ ద్వ
త్కృత సాహాయ్యముకల్మిఁ గొంతసుఖిగానే కాలము న్నెట్టితిన్
'గతినీవే' యని నమ్మ భక్తునకు దుఃఖంబుండఁ బోదం చెఱిం
గితి, నాదానుభూతి దెల్పితిఁ బ్రసక్తింబట్టి కామేశ్వరీ॥ ౧౦౫

---

* హరి=భర్తృహరి, (వైరాగ్యమేవాభయమ్)

శా॥ ♦ ఐతిన్ దాతను దగ్గులేనియెడ లేదౌచిత్యమం చెంచితో ?
తాతల్ తండ్రు లెఱుంగనట్టి కలపైఁ దాత్పర్యముల్ గొల్పినా
వో తల్లీ ! సహజానుభావముల కేరో నేర్పఁగానేల ? నీ
చాతుర్యం బది యాఁగిన ప్రగుఁజుమీ శ్లాఘ్యమ్ము కామేశ్వరీ॥

శా॥ బమ్మిన్ దిమ్మిగఁ దిమ్మి బమ్మిగ నొనర్పం జాలు నీ శక్తికిన్
దుమ్ముల్ దగ్గులు మాన్పు టెంతపని? భక్తుల్ నిన్ను సేవించి రో
గమ్ముల్వాయుటెకాదిహమ్ముఁ బరముం గైకొందు రేనాటిపు
ణ్యమ్మో నా కిది నేర్పె, ధన్యుఁడను నే నైనాఁడఁ గామేశ్వరీ॥

మ॥ భరియింపందగురీతి నున్నది రుజాభారంబు; పద్యం బెటుల్
విరచింపంగల నట్లుకానియెడలన్; విశ్వేశ్వరీ! కర్మముల్
సురుఁగున్ ద్వత్పదభక్తులౌనరుల కంచు న్వందు నీమాట సు
స్థిరమున్ జేయఁగదమ్మ! నాయెడల వర్తింపించి కామేశ్వరీ॥

మ॥ అదియే జీవిత మెన్నఁడైన భవదీయాంఘ్రిద్వయీసేవనం
బౌదవున్ దేని; కదోఽన్యజీవితము లేయుద్యోగముల్ చేసి యెం
త దిగంతమ్ములఁ బేరుమ్రోఁగినను వ్యర్థమ్ముల్, జనుర్బంధముల్
విదళింపంగల దొక్క నీచరణమే వేయేల, కామేశ్వరీ॥ ౧౦౯

మ॥ చదువో సంధ్యయొ లేక వేళొకటియో సాగించుచున్ గాలమున్
ముదమొప్పన్ దగ వెళ్లఁబుచ్చుజనియే ముమ్మాటికిన్ శ్లాఘ్య; మె
య్యదియున్ లేక భవమ్ము నౌకరులపై నర్పించునైశ్వర్య మే
ముదమిచ్చున్? గనలేరు సోమరు లహో మోహంబు కామేశ్వరీ

మ॥ కవియేగాని బుధుండుగాని యెవఁడేగానిమ్ము ధీసత్తకై
శివసంధాయిని ! నీజపంబుసలుపన్ సిద్ధించు సర్వంబు; బు
ద్ధివిహీనుం డసమర్థుఁ డెందుకు, ననున్ ధీమంతుఁగా నిల్పు మీ
భవ మున్నంతకు; దానిచే నఖిలమున్ బ్రాపించుఁ గామేశ్వరీ॥

---

♦ తాతను దగ్గులు నేర్పవలెనా? అని లోకోక్తి —

శా॥ ప్రాణమ్మప్పుడెపోవునేమొ యనుపర్యంతమ్ము వచ్చున్, బోరిన్
స్థానమ్మున్ జను, నెందు కీ బ్రదుకు! నీ సంస్థానమం దేదియో
స్థానం బిచ్చి యనుగ్రహింపుము భవద్దాసుండ, దోసమ్ము లే
వే నున్నన్ క్షమియింపు మెందుకుఁ దగండే? వీఁడు కామేశ్వరీ॥

మ॥ తనువున్ బ్రాణము వేఱుసేయుటకునై తత్తద్రుగుత్పాదనల్
ఘోనరించున్ శమనుం డటంచ్రు నిజమేమోగాని నే నమ్మఁ, 'బో'
మ్మనినం బోక శరించునే! అసువు లంబా! కర్మనాశమ్ము ద
న్కను నిల్చున్ దను వెంత లోఁగినను బ్రాణం బందుఁ గామే॥

మ॥ తిరుగున్ గన్నులు, లేశమాత్రమయినన్ దేహమ్మునన్ గండ లే,
దుర్వై కంఠమునందు శ్వాసవలనం బుత్పన్నమై పిల్లులన్
దఱుమంజొచ్చెను, జీవితంబుపయిఁ దాత్పర్యంబుపో లే, దహం
కరణం బున్న, దిఁ కెప్డు తత్త్వమరయంగా నౌట కామేశ్వరీ॥

మ॥*పదియేడుల్ పయిరెండుఁగూడ జరిగెన్ బ్రాయంబు, కాయంబునం
దుదయించెన్ వళు, లాత్మశక్తి యొకటే యొక్కింత గన్పట్టు, సం
పద బాగున్నది, లేదు లోప మెచటన్, బ్రాణాలపైఁ దీపి కే
మది లేదన్నను నమ్మఁబోదు జగ, మేలా? చాలుఁ గామేశ్వరీ॥

శా॥ "జీవశ్రాద్ధము చేసికొన్న యతికిన్ జీవించునవ్వాంఛయే
ఆవిర్భావము చెందు" ధూర్జటి నిజం బన్నాఁడు విజ్ఞాని స
చ్ఛైవుం డాగమవేది సత్కవి, వపుస్సారంబు బెండైనయా
జీవున్ మన్చి ప్రయోజనంబు గలదే? శ్రీదేవి! కామేశ్వరీ॥ ౧౧౬

మ॥ మనుమల్ చేతులు సాఁప నెత్తికొను నమ్మర్యాదకు న్నోఁచనై
తిని, బన్నుండు పెయమ్యో రేయుఁబవలున్, దీనత్వ మింకింతక
న్నను వేఱుండునె? తొమ్మిదేండ్లు గడచె న్నాకిట్టిదైన్యంబుతో
జననీ! కైత యొకండు సాఁగుట భవత్సాహ్యంబు కామేశ్వరీ॥

* పదియేళ్లు డెబ్బై, పయినిరెండుచేరిస్తే 72. ప్రస్తుతం 73 వ యేఁడన్నమాట.

మ॥ శయనంబందుఁ బరుండియేని కవితాసాహిత్యమున్ వీడ కే
దియొ నీసేవయొనర్చుచుంటి సతమున్, దేవీపురాణంబు పా
పయ శైవాగ్రిణి చేసినట్టిది సదర్థాంబానటుల్ దిద్దుచుం
టి యథాశక్తిఁ దపం బిదేయనుచుఁ గొంటిన్ దృష్టి కామేశ్వరీ॥

మ॥ కవితల్ సెప్పుచుఁ బాఠముల్ నుడువుచున్ గ్రంథమ్ములన్దిద్దుచున్,
జవసత్త్వమ్ములు లేకయుండియు సభాస్థానాలకున్ బోవుచు
న్నవవర్షమ్ములు వెళ్లఁబుచ్చితిని విన్నాణమ్ముగా; నాకె విం
తవు, నీభక్తున కీజగమ్మున నసాధ్యంబేది ? కామేశ్వరీ॥

మ॥ అనుభూతిన్ గనిపెట్టి పూర్వఋషు లీయంశమ్ము వాక్రుచ్చి, రా
ఘను లేనాఁడు నసత్యమాడరని తద్గ్రంథమ్ముల న్నమ్మి నా
చిననాఁ డాదిగఁ బూర్వజన్మసుకృతశ్రీకారణమ్మై మనం
బున నిన్నే స్మరియించుచుంటి ఫలితంబుల్ గంటిఁ గామేశ్వరీ॥

మ॥ శయనమ్మందుఁ బరుండి వేలకొలఁదిన్ సంపాదనంజేయు వా
గ్దయితుం డొక్కఁడుగూడ లేఁడని ననుఁ గావ్యజ్ఞులే మెచ్చున
ట్లయసంధాత్రి! యశోధనమ్ములిడి ప్రేమావేశముఁ జూపి, తా
మయముం బాపఁగ లేకపోతి విది కర్మమ్మొక్కో! కామేశ్వరీ॥

మ॥ చెడఁడెవ్వాఁడును నిన్ను నమ్మియని నేఁజేతుం బ్రమాణమ్ము మూ
ర్ఖుఁడెయౌఁగాక బహూక్తులేమిటికి మూకుండే యగుంగాక, వి
జ్ఞుఁడగు న్నిన్ను నునమ్మి సత్కవియగుఁ శుంఠాగ్రగణ్యుండు,నా
కొడుకుల్ నా నుడి నమ్ముచోఁ గలుగు నాకుఁ గీర్తి కామేశ్వరీ॥

మ॥ భగవద్భక్తి యనేకజన్మసుకృతప్రాగ్భారముఁ జేసి కా
కగునే మిన్నక ? అందులో సుకవిగా నావిర్భవంబంది పే
రు గడింపంగలఁ డేమియన్యుఁ ? డొగి నారోహింప రాట్పీఠమే?
నగుఁబా టీకవిపీఠ మెక్కిన బిరానం దల్లి! కామేశ్వరీ॥

శా॥ ఏకాంతమ్మున జీవితమ్ము నెటులో యీనేను సౌఖ్యమ్ముగా
నీ కాలమ్మున దీని సాయ మది లేకే నెట్టఁగానేర్తునే ?
నీ కారుణ్యము దీనిరూపమున మన్నించె న్నను, స్వార్థక
శ్రీకిన్ వన్నియఁగూర్చె, నియ్యది తపస్సే నాకుఁ గామేశ్వరీ॥

మ॥ ఇదియే నాతప, మింక నాచమనమేనీ తిన్నఁగా నేర, నే
ను దప మ్మేమియొనర్తు జాల్మఁడ, జడానుగ్రాహి నీపేర్మి న
న్నొద నీమాత్రికె మెచ్చి సత్పదవి నా కీఁగావలెన్ దల్లి, యు
న్నదియున్నట్లు లిఖించుచుంటి నెటు నన్ రక్షింతువో? కామేశ్వరీ॥

మ॥ తపముల్ చేసి తరించువారి కత లంతస్తాపముల్ బెంచు నా,
కెపు డేనేమము లేనిపాపు లెపుడో యేహేతువో అబ్బి నీ
కృపకున్ బాత్రతగాంచినట్టికత లేవే విన్న నానందమం
దపురూపంబుగఁ బుల్కలుద్భవిలుఁ దథ్యం బింత కామేశ్వరీ॥

మ॥ అఱువై మూఁడు సమల్ వయ స్సరుగు పర్యంతమ్ము నిస్సత్త్వమే
నెఱుఁగం, బిమ్మట మూఁడె నియ్యది భవానీ! నీకటాక్షంబ యా
దరువై కాలము సాఁగుచున్నయది, మీఁదన్ గూడ నిట్లే కృపా
భరము న్నింపిన మాటదక్కెడి భవద్భక్తుండఁ గామేశ్వరీ॥

శా॥ ఆయుర్వృద్ధిని గోరుచుంటినని నీ వావంత స్వాంతమ్మున
న్నాయుద్దేశము నెంచఁగూడ, దఖిలజ్ఞాత్రి! భవత్సన్నిధి
న్మాయంపున్నుడు లాడనేర్చు పరమాజ్ఞానంబు నాకున్నదే?
నా యీజీవితచర్య ధన్యమగుటే నాకోర్కి కామేశ్వరీ॥ ౧౩౮

మ॥ కని సంతానము హాని కెల్లపుడు యోగక్షేమముల్ చూచుటే
జనిసంతారకమా తపస్సుగను సంసారమ్ము సాఁగించువా
నిని నన్నే కనియుండ వీవు, మనుజానీకంబు సర్వమ్మిత్రే
కననో, నందును నాదుప్రీతి పురతోగణ్యంబు కామేశ్వరీ౧౩౯

శా॥ ఆరోగ్యమ్ములరారువృద్ధు లనదే యన్నొండ, మట్లయ్యు నా
హారమ్మింతగఁ దగ్గి సత్సభల కాహ్వానింపఁగాఁ బోవువా
రేరున్ వృద్ధులయందుఁ గన్పడరు, నా కీయోగ మెట్లబ్బె? ని
స్సారున్ జేసితి, మేను నిల్పితి మహాశ్చర్యంబు కామేశ్వరీ॥౧౩౦

శా॥ "జీవన్పశ్యతిభద్ర" మందురు బుధుల్, శిష్టోక్తి వ్యర్థమ్ముగా
దేవో కావ్యములన్ రచించితి నిదే వృద్ధత్వమందు, న్మహా
దేవు న్నిపతి నిన్ను వేఁడితిని, మద్దేహంబు వేతెందుకన్
జేనంజూపదు, నాకె యక్కజమగున్ శ్రీదేవి! కామేశ్వరీ॥

మ॥ భరియింపందగు శక్తిలేని నను దుర్వ్యాధివ్యథాభారముల్
తఱచై మూఁగొన నేమిసేయుదు నిన్నున్ ధ్యానించుటే తప్ప? ము
ష్కరమై నేఁడు 'జపాను' పైఁబడిన భక్తవ్రాతముల్ గూడ నీ
శరణున్ గోరుటతప్ప నేమి యొనరించన్నేర్చుఁ గామేశ్వరీ॥

శా॥*ఆర్తుల్ భక్తులకెల్ల నాద్యులని వ్యాఖ్యానించినట్లయ్యె, న
య్యార్తాఖ్యన్ దొలుతన్ వచించుకతనన్, వ్యాఖ్యాతలీభక్తిచే
నార్తిధ్వంసము తప్పలేదనుచు వ్యాఖ్యానింతురేమో! సరే,
ఆర్తిధ్వంసమె నేను గోరెద నదే యందిమ్ము కామేశ్వరీ॥౧౩౩

శా॥ ఆర్తుండేగద యగ్రజేంద్రుఁడును బ్రహ్లాదుండు, రోగార్తులే
ఆర్తుల్, కారు తదన్యులన్నియమ మున్నట్లెందుఁ గన్పట్టదే
యార్తిన్ జెంది నిన్నున్ భజించినఫలం బద్దాని నాశంబె, నేఁ
డార్తిన్ యుద్ధజ మాఁగి ప్రోవుమని నిన్ యాచింతుఁ గామేశ్వరీ॥

శా॥ ఏరోగమ్మును నే భయమ్మును మఱిం కేపీడయున్ గాని లే
కేరు న్నిన్ను భజింప, రట్టిబుధు లిక్షైవ్యోచ్చటనున్నారు? నీ
కారుణ్యమ్మును గోరుచుండె నిల; సంగ్రామమ్ముఁ బోఁద్రోలి దు
ర్వారం బాపదఁ బాపుమం చనియె నిన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ॥

---

* శ్లో॥ "ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానిచ" అని గీత—

శా॥ 'నాజీజం' బఁట! 'ఫాసిజం' బఁట! యెదో నాకర్థమేకాదు, దు
ర్వ్యాజం బొండొకఁడేదొ పెట్టికొని యివ్వారల్ ధరాజానులై
రోజున్ రోజొకరుండు మాఱుచు జగద్ద్రోహమ్ము గల్గించు నీ
యోజన్ దెచ్చిరి, వీండ్రతుందుడుకు సహ్యంబౌనె? కామేశ్వరీ॥

మ॥ సలుబైలక్షల సేనతోడనఁట! ఆ 'నాజీలు' రష్యా పయిన్
గల నూహించుచుఁ బోవుచుండిరఁట! భూకంపమ్ము రాకుండునే?
జలధుల్ పొంగవె? గాజులన్ దొడిగి రష్యా మూలఁ గూర్చుండునే?
తలతిక్కన్ విడిపించు శత్రువుకు సిద్ధంబింత కామేశ్వరీ॥ ౧౩౭

మ॥ సమసెన్ మున్ను 'నెపోలియన్' దుదకు రష్యామంచులో శత్రులె
ల్ల మృతిన్ గాంచుటలోకశాంతికరమిా యార్యేతరుల్ జర్మనుల్
సుమనోనింద్యులు వీండ్రకృత్యము కడున్ శోచ్యంబు, తన్నాయకుం
డమరారాతుల దీటు రెండవహిరణ్యాక్షుండు కామేశ్వరీ॥ ౧౩౮

శా॥ ఏకాపోశనఁబట్టి లోకము నెవండేలున్, బ్రజాశక్తి దు
ర్ధీకున్ సైఁపదు, వీలుచూచికొని మర్దించుం దుదిన్, మూఁడునా
ళ్లేకంకోష్ఠుఁడొ వెల్గ నేమియగు? దుష్కృత్యుల్ శతంబేగి ర
శ్లేకస్తింగని జర్మనుల్ చెడుదురం చేనంతుఁ గామేశ్వరీ॥

మ॥ అవనిన్ సర్వముఁ జాపఁజుట్టెను హిరణ్యాక్షుండు సంద్రమ్ముసం
దు వసించెన్ హరి పోత్రిరూపమున నాదుష్టున్ వధించెన్ బురా
ణవిదుల్ వల్కెద రిట్లు, జర్మనులకున్ సంద్రమ్ము లాకాశమున్
వివశంబుల్ వశమౌనుగాక చెడుటే నిక్కంబు కామేశ్వరీ॥

శా॥ ఆరాజ్యంబు ఋషిప్రదేశమని వ్యాఖ్యానించినారేహో, "ర
ష్యా"రాజ్యం బనుపేరు వైకృతము, నీ కవ్వారిపైఁ బ్రేమ మ
వ్వారింగాఁ దలపోతు, నాఋషుల నంబా! నేఁడు జర్మన్లహో
ఘోరా లెన్ని యొనర్చిరో? యెఱుఁగవో కో నీవు కామేశ్వరీ॥

శా॥ "పాపం బట్టిది పుణ్య మిట్టి" దనుచున్ వ్యాఖ్యానముల్ సేయుచో
రే పాధారము లేమి యుండెడి దురదేశికుల్ జయమ్మందుచో?
రూపున్మాపుము జాగువల్వదు జగద్ద్రోహమ్ము సహ్యమ్ముగా,
దీపట్లన్ గలిగించుకొమ్మది యెసుమిమ్మా వేళ కామేశ్వరీ॥ ౧౪౨

మ॥ జననీ "పూర్వసువాసినీ" గతికి లక్ష్మమ్మయ్యె రష్యా కటా!
అనఘాత్మల్ ఋషులున్న దేశ మచట న్నాస్తిక్యమీనాఁడు నిం
డిన దేమూలకు నేగిచూచినను, దానింబట్టి యన్కొందు నీ
జననాశంబు ; వినన్ వినన్ మతిచెడున్ జన్యంబు కామేశ్వరీ॥

మ॥ చెడిపోఁ గాలము దాపరించినపు డశ్రేయస్కరంబైన తుం
దుడుకున్ బుద్ధులు పుట్టు; దైవమని యెందున్ విస్న నవ్వానికిన్.
మెడపై నాయుధమెక్కి తీరునని యామేశించి చాటించె నె
వ్వఁడు "రష్యా" అపుడే చెడెన్ సుపథ మున్మాలించి కామేశ్వరీ॥

శా॥ దేవస్థానపుబోర్డు వచ్చుకతనన్ దేవాలయాచారముల్
త్రోవల్ తప్పి చరింపఁజేయుకతనన్ దుఃఖంబు దేశానకున్
రాపిలైనది, బుద్ధులట్లు పెడమార్గం బంటు నొక్కప్డు, మా
కీవే దిక్కు, క్షమించి ప్రోవు మెటులో యీ తప్పు కామేశ్వరీ॥

మ॥ కులభేదమ్ములు మాపికొన్న యెడఁ గల్గున్ రాజ్యమంచెంచి కూఁ
తుల నేజాతికొ యిచ్చికోఁదలఁచి యేతుచ్ఛాన్నమో తింటకున్
దలఁపున్ జేసితి మేమిలాభము, వృథా "దైవంబు గన్పట్టు ము
క్కలమిన్ గోసికొనంగ" నన్న నుడి కాదే యిద్ది? కామేశ్వరీ॥

శా॥ "సంగీతానకుఁ జింతకాయ" లను నాసామ్యోక్తి ప్రత్యక్షమ
య్యెంగానీ మనవారికోర్కి లవమేనీ లేశమేనీ ఫలా
ప్తింగొన్నట్టులు లేదు, యుద్ధపువిపత్తిం దట్టుకోలేక నీ
కుం గూపెట్టెద మాజినిల్పి యెటులో గోడాఁగు కామేశ్వరీ॥

శా॥ హిందూదేశము నీకుఁ బుట్టినిలుగాదే తల్లి ? యీ దేశ మి
బ్బందుల్ చెందకయుండఁ బ్రోచుటది నీభారంబు, నానాఁట స్వ
చ్ఛందుల్ శత్రువు లేపుమీఱి వసువాంఛన్ జేసి కావించు నా
చిందుల్ దూరమునంద నిల్పుమనుచున్ జేమోడ్తుఁ గామేశ్వరీ॥

మ॥ మహిషున్ బోలుదురొక్కొ, శుంభునదలింపంజాలువారొక్కొ, దు
స్సహతేజుం డలరక్తబీజుని శతాంశంబౌదురో? “బాంబులన్”
దహనం బుప్పతిలంగఁజేసి జగమున్ దగ్ధమ్ముగావించు ధూ
ర్వహు, లీమూర్తుల యేపడంచు టది కర్తవ్యంబు కామేశ్వరీ॥

మ॥ కలిగెన్ మంచికో చెడ్డకో యొకటి కీకంగారు దూరాన, నాం
గలరాజ్యంబె జయించితీరుఁ దుద నిక్కం, బీవు సాయమ్ముగా
బలమెక్కన్ ‘బ్రిటు’,నంబ ! బాంబులకు మాపైరాక కేహేతువో
తెలియంజెప్పుము దేశదోష మది యేదే నున్నఁ గామేశ్వరీ॥

శా॥ దేవాగారము లంటుచేసితిమి మాదే తప్పు, దుర్బుద్ధి మా
కీవే కల్పనచేసితేమొ ? తుద కాయీయాపదల్ మూఁడునం
చేవాఁడేని యెఱింగిచేసినదె? యీహేయంపుదుర్దోష, మం
బా! వైదగ్ధ్యము లీ విదగ్ధతల నాహ్వానించెఁ గామేశ్వరీ॥ ౧౫౧

శా॥ ఏమో! దేవళమందు నున్నయది రాయేయన్న దుర్బుద్ధియే
యీ మాంద్యమ్మును దెచ్చిపెట్టినది; నీ వేమాత్రమో. నీదు స
త్తామాహాత్మ్యము పూర్వమే తెలుప కేతద్ఘోరదుర్వారశ
త్రూమూలమ్మున మందలించుట యయుక్తం బమ్మ ! కామేశ్వరీ॥

శా॥ ఏదో యుద్ధపురంగమం చొకటి మున్నేర్పాటుగా నుంటచే
నేదౌర్భాగ్యము దేశపుంబ్రజకు లేనేలేదు, నేఁ డట్లుకా,
దేదోసమ్ము నెఱుంగనట్టిప్రజలన్ హింసింతు, రేవృష్టిచే
నీదావాగ్ని యడంగు? నీకృపయెసుమ్మా దిక్కు కామేశ్వరీ॥

మ॥ నలుదిక్కుల్ దవ మాక్రమించుకతనన్ గానీ అశోకానిచో
నిలయు న్నాకము నేకమై యెదురుగా కింగ్లీషుకున్ లక్ష్యమే?
గెలుపొందుం దుద, కిష్టు దేశమునకున్ గీడ్పాటువాటిల్లె నీ
చలువన్ జూపు మనుగ్రహింపు మరులన్ శాసించి కామేశ్వరీ॥

మ॥ మును దుర్ధీకులు వైరు లాగ్రహమునన్ మూఁగంగ సింహాద్రిదే
వునకున్ గోకులపాటికూర్మకవి తాఁ బుట్టించెఁ గోపమ్ముఁ జ
క్కనిసీసమ్ములఁ, దేనెటీఁగలగముల్ గా స్వామి తేజమ్ము మా
ఱినదై శాత్రవసేనలన్ బిలుకుమార్చెన్ రేఁగి కామేశ్వరీ॥

మ॥ కలరా, ప్లేగు, మశూచి, లోనయిన రోగాల్ గాని సంగ్రామభీ
ష్ఠలనాదుల్ మొదలైన సంకటములేగానీ తటస్థించుచోఁ
దొలఁగంద్రోచెడి దొక్క నీ చరణమే దోర్వీర్యమే మాత్రమి
క్కలికింగాదు నివారకంబని యెఱుంగన్ మేలు కామేశ్వరీ॥

మ॥ తొలి నాహైహయజాతి భార్గవుల నెంతో బాధవెట్టంగ నా
వల నీవల్లనకాదె? హైహయుల కాపత్త్రాంధ్యరూపమ్ము వా
టిలు తేజమ్ము దయించె భార్గవవధూటీసక్థిలోనుండి; నీ
వలుగన్ జర్మనులున్ జపానులును నీతైపోరె? కామేశ్వరీ॥

మ॥ అలనాఁ డల్లసుదర్శనున్ గవియుస్కంధావార మేమయ్యె? నీ
వలనన్ ధాత్రి ధరించు భాస్కరుఁడు భాస్వద్దీప్తిఁ జెల్వారు, సం
చలనంబున్ గనువాయువుల్ జననీ! "భీషా"యన్నశ్రుత్యర్థమున్
దెలియన్నేరమి నిట్లు త్రుళ్లిపడెడిన్ దృప్తుండు కామేశ్వరీ॥౧౫

శా॥ ఏనాఁ డేనియు గౌతమీనదిజలంబేనీ మఱిం గృష్ణయే
కానీ అల్ల కవేరజాసలిలమే కానీ సముద్రానకుం
బోనీ కిట్లరికట్టినట్టిదొర లీభూభాగమం దుండిరే?
మానేరమ్ములు సైఁచి మాదొరలనే మాకిమ్ము కామేశ్వరీ॥౧౬

శా॥ రైళ్లా, వంతెనలా, సుదీర్ఘములు నీరంధ్రమ్ము లాన్కట్టలా,
కాళ్ల న్నేలకుఁ దాఁకనీయని మొటార్కార్లా, హోటళ్లా, మఱిన్
స్కూళ్లా! యెన్నని చెప్పనేర్తు నివి మాకున్ జూపె నీరాజ్యమే
యేళ్లెన్నేనియు మాకు నీదొరలనే యీవమ్మ! కామేశ్వరీ ౧౬౦

మ॥ గుడులన్ గూల్పఁగ లేదు, విగ్రహములన్ గొడ్డళ్ళ ఛేదింపలే,
దడుగుల్ పెద్దలనెత్తిమీఁద నిడి మర్యాదావిహీనంపుఁ దుం
దుడుకుంజేఁతలు సేయలేదు, ప్రభుతన్ దోర్వీర్యమున్ జేసి పెం
పడరన్ గైకొని రాంగ్లరాజ్యము ప్రశంసార్హంబు కామేశ్వరీ॥

శా॥ ఏదేవాంశయు లేక పాల్యమగునే యీదేశ! మార్వేల మై
ళ్లాదూరమ్మున వీరిపుట్టువుగదా, ఆశ్చర్యమాశ్చర్య! మా
యీ దేశమ్మును వీర లేలుదురు, పైసేనిన్ గరమ్మందు లో
టేదే నబ్బినఁ గాంతు, రెక్కడి దహో యీశక్తి కామేశ్వరీ॥

శా॥ నీ వేమన్న మజేమిగాని విను నా నిర్ణీతి, ఋవ్వారిలో
దేవీ! నీ కళ చాల నున్నయది, తాదృక్ఛక్తి కీహేతువే
కావచ్చున్, దొసఁగుల్లఁగింప నెచటన్ గన్పట్ట వార్యోత్తముల్
'నావిష్ణుఃపృథివీ' ట్టనన్ వినమె? తథ్యంబద్ది కామేశ్వరీ॥ ౧౬౩

మ॥ ఎవఁ డేలున్ జగ మింతశాంతముగ, మాయీ భారతక్ష్మాస్థలిన్
వివిధంబుల్ స్థిరసంస్థల న్నిలిపి రీవిక్టోరియాబందుగుల్,
చవిచూపించిరి కొత్తచిత్రములు, తత్సంబంధమున్ మాకు నె
వ్వారికిన్ వీడుట కిష్టముండ దెటు సంబాళింతొ? కామేశ్వరీ॥

శా॥ రాణీయేల్బడి, తత్సతీతనుజసూరాజ్యంబుఁ; దత్పౌత్రుఁడున్
రాణాయాటయుఁ, దత్ప్రపౌత్రుఁడు ధరారాజ్యంబుపాలించుటల్
గోణంబూనుటయాది నేఁడుతుద గన్గొన్నాఁడ, విక్టోరియా
రాణీ నీ యపరావతారమని యారాధింతుఁ గామేశ్వరీ॥

మ॥ ప్రజ లాయమ్మ ప్రభుత్వమందు సుఖవిభ్రాజిష్ణులై యెందు నీ
రుజులై కూడును గుడ్డయుఁ గలిగి వైరూప్యంపు వేసాలయా
రజపుంబోకలు పోక, ఆత్మకులధర్మస్వాస్థ్యముం జెంది ని
ర్వ్యాజినుల్గాఁ గనుపట్టి, రాణెకు నతుల్ వేవేలు కామేశ్వరీ।

మ॥ ఉదరం బెంతగఁ బెంతుమేని యెపుడో యూడుఁగదా మేను, కో
విదు లెవ్వారును బారమార్థికమునన్ విశ్వాసముల్లేని సం
పద లాపత్తులుగా గణింతురు, క్షణికప్రాయంబు లీమేను, ల
ప్పదమే శాశ్వత, మద్దియే బుధజనుల్ వాంఛింత్రు కామేశ్వరీ॥

మ॥ ఎవ రెం తెంత విచారణల్ సలిపి యేయేత్రోవలం బోయినన్
భవ మీపుట్టుకతోడ నాఁగుననుటల్ ప్రామాణ్యపూరంబు, స
త్కవు లీ యంశము దెల్పి, రేలినను భైక్ష్యం బెత్తినన్ వచ్చునా
భవమం దుత్తరవాదిగావలయుఁ, దత్త్వం బింత కామేశ్వరీ॥

శా॥ సీ! కామం, బల దారుకావనమునిస్త్రీ లందచందమ్ముల
న్నీకన్నన్ గణనీయలే? అన్నృతమో నిక్కమ్మొ నీభర్తపై
నీకాలుష్యము నంటఁగట్టిరి భవానీ! సిగ్గుగాఁ దోఁచు ని
ప్పాక, మ్మామ్మథ్యత సర్వదోషముల కావాలమ్ము కామేశ్వరీ॥

మ॥ సురరాజ్యమ్మునుగూడ నేలె నహుషక్షోణీంద్రుఁ డాతం డటన్
సరిగా వర్తిలనేర్చెనే? శచిపయిన్ స్వాంతంబు గుల్కించె, న
చ్చరల న్మించునె ఆపె? రాజ్యమునకున్ సన్న్యాసి నేమించినన్
దురితంబే పొసరించు, సర్వ మిది తద్దోషంబు కామేశ్వరీ॥

మ॥ ఇపుడే కాదు ప్రపంచవృత్త మెపుడే నిట్లే బలంబున్న భూ
మిపతు ల్లోఁకువజేండ్లపై కరిగి భూమీపాలకత్వంబు వా
ర్థిపరీతంబగున ట్లొనర్చుటకునై దృప్తుల్ ప్రయత్నించిన
ట్లు పురాణంబులు సెప్పఁ, జెడ్డదిగదా లోభమ్ము! కామేశ్వరీ॥

శా॥ గాలిన్ దూలెడి చిన్నదీప మనఁగా ప్రాణ, మిద్దానికై
వాలాయమ్ముయతించుమానవుఁడు స్వప్నాలెన్ని యోగాంచుఁ బ్రా
ణాలన్ దీయు నెవో యెవో పొనరుచున్నా తల్లి! నీమాయ యీ
లీలన్ ద్రిప్పెడి, దీని దాఁటువిబుధు ల్లేరమ్మ కామేశ్వరీ॥ ౧౭౨

శా॥ చీమల్ దోమలు నల్లులు న్నుసమలున్ జేయన్ బ్రయత్నమ్మెటో
క్షేమార్థం, బిఁక మానవుల్ సలుపరే శ్రీదేవి! యీనాఁడు సం
గ్రామం బియ్యది సర్వనాశకముగాఁ గన్పట్టు "బర్మా" ప్రజా
క్షామాదుల్ వినికూడ నేమ్మిటి కపేక్షాబుద్ధి?కామేశ్వరీ ౧౭౩

మ॥ జగదేకప్రళయమ్ముగా నెగడు నీ సంగ్రామరంగమ్మునన్
బగతుం డెవ్వఁడు, మిత్రుఁ డెవ్వఁడని సంభావింప శక్యమ్ముగా,
దగు నేఁడొక్కఁడు శత్రు, వన్యదినమందవ్వాఁడె మిత్రుండు, లో
భగుణ మ్మంతకు హేతువై దురము నిష్పాదించెఁ గామేశ్వరీ

మ॥ పనికిన్మాలినదానిఁగా జలనిధిన్ ప్రాచీను లూహించి అం
దున యాత్రాదులుగూడఁ గూడదని; రీ దోశ్యాలు లబ్ధాని వా
రిని "సర్వే"యొనరించి కొల్చి యట ధాత్రిన్ బోలె వర్తించి కై
కొని యుద్ధంబులు పన్ను; దానికొఱకిం గొండాట కామేశ్వరీ॥

మ॥ ♦అడవుల్ సంద్రము లేఱు లొక్కరివి గావన్నారు ప్రాచీను; లి
ప్పుడటుల్ గాదవి యిచ్చుచున్నవి ధనంబున్ దెచ్చి యింగ్లండు, కే
ర్పడె నీ సక్కతమాచు, జర్మనులు సంగ్రామంబుగల్పించి, రీ
యెడ రెవ్వాఁగునో? క్షామమేర్పడి జగమ్మల్లాడుఁ గామేశ్వరీ॥

శా॥ ఈపో రెప్పటి కాఁగునో తెలియఁబో, దింగ్లీషువై నీర్ష్యయే
ప్రాప్తై దీనిని సంఘటించె, భరమై పర్ణిల్లె, సంద్రమ్మునన్
శ్రీపుట్టె, న్లిపు డాపె యమ్మెడలకే చేరెన్, సహస్రాంశమిం
కేపాలో యిల నుండె, నిల్పు మది యేని తల్లి! కామేశ్వరీ॥

---

♦ క॥ అడవులు నేఱులు నవి నీ పడసిన యవి యెట్లు పుణ్యభాగీరథి యిప్పుడమిఁ గలవారికెల్లను నెడపక సేవ్యంబకాక॥ భారత-అరణ్య

మ॥ పురముల్ వోనివి యుద్ధనౌకలు శతమ్ముల్ నేఁడు సంద్రమ్మునన్
బోరి మున్గె, న్మఱి మున్గుచున్నవి, పురమ్ముల్ దగ్ధమౌచున్న, వం
బరయానమ్ములు గూర్చుముప్పు వివరింపన్ శక్యమే? నీకు సం
బరమే? యెందుల కాఁగకుంటివి? జగద్ధ్వంసమ్ము కామేశ్వరీ॥

శా॥ లే వీ వంచు శరించువారల కటే లేకుండుగా, నాస్తికుల్
దేవీ! లోకమునందు లేరె? కరుణాదృష్టిన్ బ్రసాదించి యే
లా వారిన్ బ్రదికింప? నీసమయమే ఆస్త్రిక్యముం దెల్పికోఁ
గా వీలైనది, క్షామ మాలమును నాఁగన్ లేవె? కామేశ్వరీ॥

మ॥ $ భవదీయంబు ప్రపంచసృష్టి, యదియున్ బాగైన నోగైన నీ
కవనం బెట్లును దప్పు; దీ వెఱుఁగవే అంబా విషాగంబె య
న్మెవఁడుం బెంచినవాఁడు త్రుంపఁడుగదా, పృథ్వీభరం బూడ్చుచో
ప్పవునో యిద్ది! యటే సనాగసుల కేలా పీడ? కామేశ్వరీ॥

మ॥ 'మొనగాఁడొక్కరుఁ డాఱుమాసములు సాముం జేసి' యన్నట్టులీ
జనమాన్యుల్ పసిపాపలన్ ముదుకలన్ సాధ్వీవతంసమ్ములన్
గొనుచున్నా ర్బలిగాఁగ, వీరలపయిన్ గోపంబు నీ కేల రా
దని ప్రశ్నించెద, నీదు సత్తకు సనేహం బిద్ది కామేశ్వరీ॥

మ॥ ఎపుడో కాలము మంచిదౌ ననుచు మే మీక్షింతు మేమమ్మ! పా
పపుఁగాల మ్మెదురయ్యె క్షామ మటుపై బాంబ్వభ్రనిర్ఘోషముల్
శ్వపచుల్ దేవళమందుఁ జొచ్చు, టిదియే సత్త్వాలచిహ్నంబె? యీ
విపరీతస్థితి నాఁగి ప్రోవుమని నిన్ వేధింతుఁ గామేశ్వరీ॥

శా॥ "యూరొ" ప్రదేశమునుండి యెక్కడిన మేదో నౌక రాకున్నచోఁ
దీఱుంబో భరతప్రదేశ, మిఁక నేదీ దంతముల్ దోమికో
నేరండయ్యెను "బ్రష్షు" లేనియెడ; నీసిచత్వ మేకాలమం
దీ రాజ్యానకుఁ గల్గె నీ వెఱుఁగుదేనీ తెల్పు కామేశ్వరీ॥ ౧౮౩

$ "విషవృక్షోఽపి సంవర్ధ్య స్వయం ఛేత్తు మసాంప్రతమ్"

శా॥ రాజ్యంబేల సమర్థమైన దొక 'యూర' ఖండమే, వారలే
పూజ్యుల్, వేలకువేలదూరమున నేభూపాలకుల్ నిల్చి సా
మ్రాజ్యంబేలిరి సర్వశాంతముగ; సంపాదింపనేమయ్యె ? నే
రాజ్యం బిట్టిది యున్నయట్టు లెఱుఁగన్ రాదమ్మ కామేశ్వరీ॥

మ॥ మగఁడున్ బెండ్లముఁ గేళికాగృహములో మాటాడునాగోష్ఠి స
ర్వగుఁడయ్యున్ భగవంతుఁడున్వినఁడు, సామ్రాజ్యాధినేతల్ సుదూ
రగులయ్యున్ వినుచుండి, రీదృశవిచిత్రం బున్నదే? యోగులే
నగరాట్పుత్రి "యురోపు"వాసు? లిది తంత్రప్రజ్ఞ కామేశ్వరీ॥

శా॥ కానీ దీనికి నేమిగాని యిఁక సంగ్రామంపు విన్నాణ మే
నానందమ్మున సంగ్రహింతు, నెటులో ఆకాశమున్ జేరి ఆ
స్థానమ్మందుననుండి దూఁకు టది యాశ్చర్యంబు గా; దప్డుఁ బ్రా
ణానంబోల్చుటకన్న సక్కజము లున్నం జూపు కామేశ్వరీ॥

శా॥ ఆకాశమ్మున నేగుటాదిగల ఆయాశక్తులంబట్టియే
పాకార్యాదుల ఖేచరాహ్వయముతో వాకొందు, రా దేవతా
నీకంబున్ బలె వీర లేగుకలన న్నేఁడీ మహాభాగులే.
కా కెందుండిరి దేవతల్? నిజము వక్కాణింపు కామేశ్వరీ॥

మ॥ సవనంబుల్ పొనరించువార లెదుటన్ సాక్షాత్తుగానున్న వీ
రి విసర్జించి మ తెచ్చటో కలబలాలెన్ బిల్తు,రాతెంచు రాఁ,
డవలోకంపఁడు వీ రొసంగెడిపురోడాశాదికం; బీదొరల్
చవిగానుండిన నావకాయబలె నాస్వాదింత్రు కామేశ్వరీ॥ ౧౮౮

శా॥ గ్రామోఫోనులు రేడియోల్మొదలుయంత్రమ్ముల్గనుంగొన్నబల్
ధీమంతుల్ గలకాలమం దెవరికిన్ దేవుండనన్ దేవతా
ధామమ్మన్నను నాస్థగన్పడమి సత్యం, బీవుఁ గల్పించుకోఁ
గా మాంద్యమ్మువహింతు వేని చెడు లోక మ్మిట్లె కామేశ్వరీ॥

మ॥ ఇపుడే ఆస్తికులెల్ల డీల్పడిరి, నిన్నెవ్వారలోగాని యీ
విపదంభోధిఁ దరింపఁజేయుమనుచున్ వేఁడంబ్రయత్నింపకుం
ట పరీక్షించితివేని యంశమిది స్పష్టంబౌ జగన్నేత్రి! భ
క్తపరత్వమ్ము వెలార్చి లోకము నెటో కాపాడు కామేశ్వరీ॥

మ॥ సురల న్వారొనరించుకృత్యముల మించున్ వీరికృత్యమ్ము, లె
వ్వరు వీరి న్నరులంద్రు! వేద మెవరిన్ వర్ణించెనో వార లి
న్నరులన్ బోల, రసూయవీడి నిజమున్ వాకొత్తు, నివ్వారి క
ధ్వరభాగమ్ము లొసంగి లోఁబడుట కర్తవ్యమ్ము కామేశ్వరీ॥

శా॥ ఏవో దోసములున్న నుండెడినిగా, కేదోసముల్లేవె ఆ
దేవస్వాములయందు? శిష్టులెవరున్ ద్వేషించిరే? వారినే
యే విద్వాంసులు హవ్యమిచ్చుటకునై యుచ్చోటికిం బిల్వరే?
దేవత్వంబు ఖగత్వ, మయ్యది యిటన్ దీపించుఁ గామేశ్వరీ॥

మ॥ పురరక్షోవిభు లేని యీవిధమునన్ భూవాసులన్ మున్నుగో
ల్చిరో, లేదో? ఖచరుల్ సురల్ ప్రజలఁ గించిత్తేనిబాధింప, రీ
కరుణాశూన్యుల నెవ్వరాఁగెదరు, "సన్ గా" దన్నయట్లుంటి వె
వ్వరు దిక్కింక ననాథలోకమును సంబాళింపఁ? గామేశ్వరీ॥

మ॥ వరముల్ గాంచిన రక్కసుల్ బలెనె యివ్వారల్ జగంబేర్పఁగాఁ
దొరఁకొన్నారు, పిపీలికల్ బలెఁబ్రజన్ ద్రుంగించుచున్నారు, ము
ష్కరుల న్నివెటులో మరల్పనియెడన్ గ్రాఁగున్ జగం, బగ్నికిన్
భరువే? యింధనమార్పఁగావలెఁ గృపన్వర్షించి కామేశ్వరీ॥

శా॥ ఎంతెంతేని విపత్తి నీ కరుణచే నీశానుకారుణ్యసం
క్రాంతిన్ శాంతిలునంచుఁజెప్పెడిఁబురాగ్రంథమ్ము లాయీజగ
త్సంత్రాసమ్మున కేను నీపదములన్ ధ్యానింతు, నీ యుద్ధవి
శ్రాంతిన్ గన్పడఁజేసి భూప్రజల సంరక్షింపు కామేశ్వరీ॥

శా॥ నీసత్తర్గ గమనింపనేర రలసుల్ నిన్నెట్లు ధ్యానింతు? దు
ర్వ్యాసుండున్మతివ్యాసుఁడుగ్ మఱియుఁగుంభప్రోద్భవాదుల్ భవ
ద్దాసుల్ నీమహిమం బెఱుంగుదురు, నేఁదగ్రంథముల్ చూచి నీ
వాసిగ్గొంత యెఱింగి కుయ్యిడెద నంబా! ప్రోవు కామేశ్వరీ॥

మ॥ తలకుగ్మించు విపత్తు మూఁడునెడఁ ద్వద్దాస్యంబుకన్నగ్ జనం
బుల కేదిక్కును లేమి నే నెఱిఁగి యాపుంతన్ బ్రవర్తింతు, నిం
దలి యాథార్థ్యము నెన్నిసార్లొ యెఱిఁగె న్నాడెంద మేకష్టముం
దొలఁగగ్ నిన్నుజపించుచోఁ గలుగు సంతోషమ్ము కామేశ్వరీ॥

మ॥ మును లేలాభము గోరి లోకమఖిలమ్మున్ వంచనంజేయఁ గ
ష్టనివృత్తిన్ గుఱియించి అట్టినుడు లుట్టంకించి, రవ్వారికిన్
ధన మే రిచ్చిరి? లోకులన్ మనుచుటే తద్వృత్తి, అవ్వారి శా
సనముంబట్టి చరించువారల కరిష్టం బున్నె? కామేశ్వరీ॥ ౧౯౮

శా॥ ఆకాశమ్మున రాలు పిడ్గులభయం బావంతయున్ లేక యే
వీఁకగ్ లోకము సంచరించెడినొ, ఆవీఁకన్ జగం బిప్డు ని
ర్భీకంబై మనునట్లు నీయభయమున్ భిక్షింతు,రక్షింపు మో
లోకాంబా! గొడు గొతఁ దావకకృపాలోకంబు కామేశ్వరీ॥

శా॥ ఆకాశమ్మున గోళముల్ నిలిచె నేయాధారమున్ జేసి యం
చేకొంచెమ్ము వితర్కముగ్ సలుపుచో నే తేజమో కారణం
బై కన్పట్టెడి; నద్ది నీవయని సర్వాపత్తులందు న్నినున్
వీఁకం గొల్చి నిరాకులుండనగుదున్ విశ్వేశి! కామేశ్వరీ॥ ౨౦౦

మ॥ నెలపిల్లల్ మఱి వత్సరంపునిసువుల్ నీసత్కృపావృష్టిచే
నెలమింగాంచి తరింపఁగావలయుఁజుమ్మీ నేఁటిగండమ్ము; న
న్నిల నిందాఁకను నిల్పు టిందులకెయుంచెల్లన్ మనీషుల్ సభా
స్థలులన్ వాకొనుకీర్తికై యిటు నినుగ్ ధ్యానింతుఁ గామేశ్వరీ

మ॥ ఎఱుఁగన్ బందరు గాలివానవిధ, మే నెవ్వారొ వాక్రుచ్చ బం
దరులోన న్వినియుంటి, నే గడియనో దక్షిత్రరంబైనమ
బ్బులుము ల్మెర్మ్మలు గాలివానయుసముద్రోజ్జృంభణమ్మంతయున్
ద్వరలోనే, యిది యట్టిదా? మిగుల దుర్దాంతమ్ము కామేశ్వరీ॥

శా॥ పోయెం, బోయినఁబోవుఁగాక జల ముప్పొంగన్ బ్రిజానీక; మే
గాయమ్మేని రవంత సోఁకెనె ? తుఫ్రిటన్ గాయమ్ము వర్జించి తాఁ
బోయెన్ వాయువు, కొండఱో బ్రదికి రేభూజమ్ము చేపట్టి; యీ
యాయాస మ్మటువంటిదా? మగుల శోచ్యం బంబ కామేశ్వరీ॥

మ॥ గుటైయై చచ్చినవారు ధన్యు లసువుల్ గోల్పోనివా రన్న దు
ర్భరకష్టాలకుఁ బాలుగావలయు, సంపన్నుల్ దరిద్రుల్ సరా
సరిగాఁ గూటికిలేక మాడవలయున్, శర్వాణి ! యీఘోరసం
గర మాఁగంగదనమ్మ నీ కిదె నమస్కారమ్ము కామేశ్వరీ॥

మ॥ ఒక గర్భాలస కాకినాఁడ విడి యెంతో భీతిమైఁబోవుచున్
సుకుమారున్ బ్రసవించెఁ దోవ, నిటు లీక్షోభంబునం దెంతమం
దికిఁ జిక్కుల్ ఘటియించుచున్నవొ కదా! దేవీ! భవత్సృష్టిరా
నికరంబున్ గనిపెట్టువా రెవరహో! నీకన్నఁ గామేశ్వరీ ॥

మ॥ నలుబైకోట్లు ప్రజల్ గలట్టి చెయినా నానాఁట క్షీణించి గా
సిలె, నీదేశము తాదృశంబ, అసిచే జృంభించుసేన న్నిరా
షలు లోకుల్ నతులొచుఁబొతెదరు, శ్రీశుండో మఱెన్నివో రా
వలయున్ లోకము నుద్ధరింప, నిది సంవర్తంబు కామేశ్వరీ॥

శా॥ నాతల్లీ! కలరందువా హరిహరుల్? నాజీలు జేజేలుగా
నేతల్లోకము వీడిపోయిరనెదా? సృష్టించెఁబో స్రష్ట, ర
క్షాతంత్రమ్మున కేర్పరించితివిగా కంజాక్షు; నీయల్లుడిన్
భీతుం దత్తిలుసొచ్చెనందువో సరే పిల్పింపు కామేశ్వరీ॥ ౧౦౭

మ॥ అతనిన్మాత్రిము కాద, ఆతనికి శయ్యారూపియా శేషునిన్,
గృతు లీ జర్మనులున్ జపానులునెటో గిలించి గాలాన లా
గి తినన్నేర్తురు, "డాఁగనేల?" యని చక్రిన్ వేగ రప్పించి దు
ర్మతులన్ దోలుమటంచుఁ దెల్పఁగదవమ్మా! తల్లి కామేశ్వరీ॥

శా॥ తా మత్స్యంబగుఁగాక కూర్మమయి సంద్రమ్మందునేడాఁగుఁగా
కేమిన్ లాభములేదు, పందియగుఁబో, యివ్వారు గాన్మ్లేచ్ఛులా
యీమాంసమ్ములె కాదు, కుక్కపలమే నివ్వారు భక్షింతు, రా
శ్రీమంతుండు నృసింహరూపియగుటే శ్రీయమ్మ కామేశ్వరీ॥

మ॥ హరి పాఱెంగద నాఁడు కాలయవనుండన్వాఁడు పైకెత్తిరాఁ
జరకాల మ్మటు లుక్కుకంబమున నిల్చె, న్నేఁడు నట్లే సుదు
స్తరులై వైరులు లోక మేర్చ నొకటన్ దాఁ డాఁగెఁగాఁబోలు దు
ర్భరమీ వేనియు నీయని న్నిలిసి సంబాళింపు కామేశ్వరీ॥ ౨౧౦

మ॥ కలుగన్ జేసికొనంగ నీకు మదిలోఁ గారుణ్యమే లేనిచో
జలధుల్ పొంగునటుల్ పొనర్పుము జపాన్ సర్వంసహాయుక్తమై
యిల సర్వమ్ము క్షణమ్ములో మునుఁగు నిం కేచిక్కు లేకుండు బాం
బులచేఁ జంపకుమమ్మ నిన్నుఁ గవితన్ బూజింతుఁ గామేశ్వరీ॥

శా॥ పిల్లల్ జెల్లలతోడ నిండినకుబుంబి న్నేఁటికంగారులోఁ
దల్లీ! నీ వెటు లోమఁగాఁదలఁచితో, దావంబు నల్దిక్కులం
దెల్లన్ బెల్లుగ నావరించెఁ, గరుణావృష్టిన్ బ్రవర్తించుచోఁ
జల్లంగాఁబడు, వే ఉపాయమున దుస్సాధంబు కామేశ్వరీ॥

మ॥ కరు లశ్వమ్ములు విండులమ్ములును ఖడ్గంబుల్ పురాణంపుసం
గరపుంబద్ధతి, యూళ్లుగాల్చుటయు నౌకల్ ముంచుటల్ నేటిసం
గరపుంబద్ధతి, పాఱిపోవుటయు నీకంగారులో గౌరవ
స్ఫురణంబే, నిరయాన కేగుటయు నామోదంబ కామేశ్వరీ॥

మ॥ పరిశయంబింతకు నెన్నిరెట్లొ మెఱుఁగన్ భావంబు సూచించు ని
క్కలికాలంపుసమీకమున్ గడచి లోకంబెట్లు జీవించునో
తెలియంగాఁబడ; దిం దొకండయిననున్ దేవీ! భవత్సత్తకున్
దలయూఁపం, డఖిలంబు నాస్తికము తథ్యం బింత కామేశ్వరీ॥

మ॥ జగమెల్ల న్నశియింపఁజేయుట యవశ్యంభావియై వ్యాజ మి
ట్లుగ నీవే ఘటియించుచో నెవఁడు వల్కన్నిన్నుఁగాదం చటే
యగుఁగా కందులకుం బురాణములయం దార్యోత్తముల్ వ్రాసిన
ట్లుగఁ జేయన్ వలెఁగాని చేతుకాకొ యిట్టుల్ సష్టి కామేశ్వరీ॥

శా॥ పాపంబుల్ ఘొనరింపలే దనను, మాపాపంబె నానాఁటి కీ
యాపత్తున్ ఘటియింపఁబూనుటయు సిద్ధాంతంబె, మాకన్న న
ప్పాపుల్ యోగ్యులె? వాంఛ్రమా ప్రజలఁజంపంగారణంబేమి? నీ
వే పాపిష్ఠుల నెల్లరన్ గెడపు మొండేనాఁటఁ గామేశ్వరీ॥ ౨౧౬

శా॥ అంతేకాని, భవాని నీగుడులెకా, దాకాశము న్మట్టు నీ
కాంతుం డుండెడిగుళ్లెకా, దఖిలమున్ గారుణ్యమే లేనిచో
నంతమ్మందెడి, నాస్తికప్రజల సిద్ధాంతమ్మె నానాఁట సి
ద్ధాంత మ్మయ్యెడిఁ గల్గఁజేసికొనవమ్మా తల్లి! కామేశ్వరీ॥ ౨౧౭

శా॥ కంగారై ప్రజలెల్లఁ బ్రాణములు చిక్కంబట్టి చెట్టొక్కరై
బంగారమ్మును వెండియున్ ధనము నిల్వాకిళ్లలో డించిపో
వం గాలమ్మరుదెంచె, నైళమ భవద్భక్తుండ నాకై కృపా
పాంగమ్ముల్ ప్రసరింపఁజేసి జగదాపత్తాఁపు కామేశ్వరీ॥ ౨౧౮

మ॥ పడియెన్ బాంబులు కాకినాఁడపయినన్ బట్నంబుమద్రాసుపైఁ
బడకున్నే బెజవాడలోనగు పురాల్ భస్మమ్ముగాకుండ ని
ప్పుడమి న్నిల్పుట కీవె పూఁట, అది నీపోరితాఁగదా దాని ని
ప్పుడ జాగ్రత్తగఁ జూచికొమ్మనుచు నుద్బోధింతుఁ గామేశ్వరీ॥

శా॥ పోని మ్మమ్మరో! రైలువంతెనలు రేపో మాపొ నిర్మిం, తరిచే
పోనిమ్మా 'హాయికోర్టు', నిల్పుమెటులో పొల్పారునాన్కట్టు, అ
ద్దానిం గొట్టిన క్షామమేర్పడి జగద్దారిద్ర్య మారంభమౌఁ
గాన న్నీ కిది విన్నవించితి నెటో కాపాడు కామేశ్వరీ॥ ౨౨౦

మ॥ చవుడెం దోడెడి పట్టుభూములు నదీసఖ్యమ్మునన్ జేసియే
నవధాన్యమ్ములు పండుచున్నయవి, యాన్కట్టల్ చెడంబంట లే
దవు, శేషించినభూపరిజల్ చెడుదు, రీయత్యాహితం బెట్టు లాఁ
గవు? నీ బిడ్డలపోరిపు చూచికొను మో కామాక్షి! కామేశ్వరీ॥

శా॥ పన్నుల్ పెంచిననేమి యాంగ్లవిభు లీభాగ్యంబకా కెన్నియో
తెన్నుల్ చూపిరి పాడిపంటలకు; నీదేశంబు నానాఁటికిన్
విన్నాణమ్ము త్యజించి నాగరికతావేశమ్మునం జిక్కి యా
పన్నమ్మై యిపు డంగలార్చునెదియున్ బాల్పోక కామేశ్వరీ॥

మ॥ ధనికుల్ రిక్తులునన్న భేద మిచటన్ దైవాఱ దీయిర్వురున్
దిననన్నమ్ము లభింపకుండుకతనన్ దీనత్వపర్యాప్తులే,
కనరా రెండును దంపువాండ్రు, మరకన్ గావల్వదే "ఆయి"? లే
మని వాకొందును దేశదుస్థితి దురన్యాయంబు కామేశ్వరీ॥

మ॥ ధనమున్నన్ లభియించుటబ్బురమగున్ ధాన్యమ్ము, ధాన్యమ్ము చి
క్కిన బియ్యమ్ముగమారుటెటు? ట్లఖిలశక్తిన్ గూడఁ గోల్పోయిరీ
జను లేమౌదురొ? చాన కేమిగులుచో సాదమ్ము పూజ్యమ్ము ము
న్గన రీలాటివిపత్తు, నియ్యది యెదో క్షామంబు కామేశ్వరీ॥ ౨౨౪

శా॥ ఏతెంచెన్ సమరంబు డగ్గఱుచు, నాయీదేశ మేమౌనొ యీ
యాతంకమ్మున, నిట్టిబెట్టిదపు ఘోరాపత్తు మున్నెప్డు మా
తాతల్ వారలతాతలే నెఱుఁగ, రేతత్కాలమందున్ జగ
ద్భీతిన్ మాపఁగ నీకృపాకలనమే దిక్కంబ! కామేశ్వరీ॥ ౨౨౫

శా॥ అమ్మా! దేశము దగ్ధమైననగుఁగా, కాయుర్ధనాలన్నియున్
వమ్మాఁగాక, కులాంగనామణుల సత్పాతివ్రతీగౌరవ
స్వమ్ముఁ బోయవనమ్మునన్నిలిపి త్వజ్జన్మప్రదేశాభిమా
నమ్మున్ జూపినఁజాలు మత్కవిత ధన్యంబౌను గామేశ్వరీ॥

మ॥ భవదారాధకు లున్న దేశమిది యంబా! దీని కాపత్తు రా
నవునే? వచ్చెడిపట్ల నీదుకృప యేమా? దాని వారింపదే?
శివసంధాయిని! నీదుపుత్రికల కాశీస్సిమ్ము, తద్దైవ్యరిసం
భవ మాపత్తది యేసముద్రమునకో వక్రించుఁ గామేశ్వరీ॥ ౨౨

మ॥ హిమవత్పుత్రివి నీవు, నీజనిగృహంబేలాటిదో! చూడు, ఘో
రము లగ్నుల్ కమలింపకుండ నెటులో రక్షింపుమీదేశ, మా
శమెయిన్ గొట్టికొనంగని మ్మెవరినో, చానిమ్ము, దోషంబెఱుం
గము మాజోలికిరాము చూడు, మిదియే కామ్యంబు కామేశ్వరీ

శా॥ రానుండెక్ బ్రిశయం, బెఱింగియును నారాధింపరే యేరు ని
న్నో నాతల్లి? భవత్కృపాగరిమమే యుద్వేగముం బాపలే,
దే నేరంబులు సైఁపలే, దెఱిఁగియే యేనిన్ను వాపోదు, నీ
ధ్యానం బూరకపోదు శ్రేయములు సంధానించుఁ గామేశ్వరీ॥

మ॥ ప్రళయంబుల్ ద్వివిధంబు, లం దసమయప్రాప్యమ్మొకం, డిప్పుడీ
విలయంబే తలచూపె, స్వార్థపరత విశ్వంబు పాలించుకో
ర్కులె యీనష్టికిఁ గారణం, బవి యడంగుంగాని యవ్వానితో
నిలయున్ గూడ నడంగు, నిట్టిదిసుమీ యూపోగు కామేశ్వరీ॥

మ॥ ♦ప్రళయంబన్న నవగ్రహంబు మొదటన్ బ్రాపించు, మీఁదట దుపా
నలముం, లోకము సర్వమున్ జలమయంబౌనందు, రీనాఁటి యీ
ప్రళయంబట్టిది కాదు, ద్రవ్యగతలోభమ్మొక్కఁడే దీనికిన్
దలయుం బైమొలయుం సమస్తమును, దధ్యమ్మింత కామేశ్వరీ॥

---

♦ అవగ్రహము=వర్షంలేకపోవుట. చైతావని అనే పుస్తకంచూ.

శా॥ చుక్కల్ రాలఁగ లేదుగా, మఱియు నా సోముండు నర్కుండునున్
దిక్కుల్ దప్పి చరించిరే, రగిలి వార్ధిన్ వహ్ని దీపించెనే?
నక్కల్ పట్టపగంట గ్రామములలో నాట్యమ్ము గావించెనే?
యిక్కాలమ్మున నెట్లు పుట్టుఁ బ్రళయం బేనొప్పఁ గామేశ్వరీ॥

మ॥ ఎవరో 'రేపటనెల్లుటన్ గలియుగం బేగున్, గృతం బంతలో
నవనిన్ వ్యాప్తికివచ్చు, ధర్మమయమౌ' నం చాడి, రీమాట లో
క విరుద్ధంబుఁ, బురాణసారమునుగాఁ గప్పట్టు, నేదో యుప
ద్రవ మాసన్నము, దానినాఁగి జగమున్ రక్షింపు కామేశ్వరీ॥

మ॥ వినినన్ గుండెలు వ్రీలుచున్నవి, దురావేశమ్మునన్ శత్రుదు
ర్జను లేదోసమెఱుంగ సట్టి ప్రజలన్ రక్షస్సులుంబోలెఁ జే
సి సహింసల్; భవితవ్యమెట్టులు? శిశుస్త్రీగోద్విజంబే గతిన్
మనునింకన్? గలిగించికోవలయునమ్మా! నీవు కామేశ్వరీ॥ ౨౩౪

శా॥ నీకున్ లేవఁట లింగభేదములు, కానీ సత్కవుల్ స్త్రీవిగా
వాకొన్నా, రబలాజనంబును గృపావచ్ఛిత్తవై యెట్లొ దు
ర్ధీకుల్ ముట్టకయుండఁ బ్రోవుమని ప్రార్థింతు న్నిన్ను, నీవు స్త్రీ
వే కానన్ స్వకరక్షణంబ యనుకొమ్మిమ్మా! దీనిఁ గామేశ్వరీ॥ ౨౩౫

శా॥ 'యూరప్సభ్యత పూర్వసభ్యతలతో నున్నట్టి యీదోసమం
దే రివ్వంతయుఁ జెర్మిమూష, పెదయే యీ దేశముల్ మీరు సాం
పారం బాలనసేయుమేంతు, విది తథ్యంబయ్యె; దక్షజయు
ప్రారంభం బెపుడెల్లినూఱునో? నినుం బ్రార్థింతుఁ గామేశ్వరీ॥

శా॥ ఆకాశమ్మున నే విమానపురవం బావంత వీతెంచినన్
జీకాకై ప్రజ దాఁగుచున్న దసువుల్ చేతన్ బిగంబట్టి; దు
ర్ధీకుల్ లోకము నేర్చుచుండి రిటులో దేవీ! భవద్రక్షణం
బేకాంతో కనుపట్టకున్న గతి లేనే లేదు కామేశ్వరీ॥ ౨౩౭

మ॥ ఎపుడో దుర్భగజాతులన్ గెడపి సద్వృత్తింబ్రవర్తించువా
రిపయిన్ గూరిమిఁజూపి తీవని పురావృత్తజ్ఞు లైతిహ్యముల్
తపసుల్ వ్రాసిరి, వాని నమ్ముటకునై తార్కాణగా నీదు స
త్కృప మాఱేఁడులపట్లఁ జూపవలె నింతేకోర్కె కామేశ్వరీ॥

శా॥ ఏయేదేశము లెప్పుడెప్పు డెటు లుద్వృత్తిన్ బ్రకోపించి నీ
మాయన్ బ్రుంగి యధోగతింబడిన నామ్నాయార్థవిశ్వాసముల్
వాయన్ లేనిది భారతమ్మొకటియే, ప్రార్థింతు, నేఁడెట్టులో
యీయా పత్తెడఁజేసి వేదములమే లీక్షింపు కామేశ్వరీ॥ ౨౩౯

మ॥ $ ఇపుడున్ బూర్తిగ గొడ్డువోదు భువనం, బేమూలనో వేదశా
స్త్రపురాణజ్ఞులు త్వత్పదార్చనరతుల్ బ్రహ్మణ్యు లున్నారు, వా
రిపరాకాష్ఠకునై ఫలమ్ముగ భవత్ప్రేమానుబంధమ్ము మా
రిపులన్ ద్రోలునుగాక ఆంగ్లనృపసుశ్రీ నెంచి కామేశ్వరీ॥ ౨౪౦

మ॥ శనితోఁగూడె గురుండు, పిమ్మటఁగుజున్ సంధించె జీవుండు, రా
హువునకున్ గేతున కంతరాళముననే యుండెన్ గ్రహాలెల్లఁ, ద
ప్పని లోకాన కరిష్ట? మందుఱ, సకలమ్మున్నీకృపాంకూరము
ల్వినిపాతమ్ము నణంచు నే నెఱుఁగుదున్ విశ్వేశి కామేశ్వరీ॥

మ॥ గతమం దీయువయోగముల్ గలిగియుం గాసంతయున్ సేగి క
ల్పితమైనట్టులు లేదు, కారణము నీ లీలాకృపాంకూరద
క్షత లోనమ్మి జపించు సత్కవుల విశ్వాసమ్మునం దీవు స
త్కృతి చూపించుమటె, యే యరిష్టముల కీవే పూఁట కామేశ్వరీ॥

శా॥ ఉండుంగాక గ్రహమ్ము లష్టమమునం దుగ్రమ్ములై, బ్రహ్మదే
వుండున్ ఫాలమునందుఁ గష్టలిపినే పూరించుఁగా, కెల్ల బ్ర
హ్మాండమ్మొక్కటియై శకించినను నీ యంఘ్ర్యర్చనాసక్తుఁడెం
దుండున్ దద్విషయం బరిష్టరహితం బోయమ్మ! కామేశ్వరీ॥

$ పరాకాష్ఠ=ఉత్కృష్టమైననిష్ఠ. పరాశక్తివలెసాధువు.

మ॥ కలవీయంశము సత్యమంచుఁ దెలుపంగా లక్ష్యముల్ బోలెఁ డీ
యిల నేకాకి సుదర్శనుండు మును దా నేరీతి నిర్జించె నె
వ్వాలనం బోవఁగనీక యడ్డువడుభూప శ్రేణుల, న్నీకృపా
బలమే సర్వము నిర్వహించి సుఖ మాపాదించుఁ గామేశ్వరీ॥

శా॥ పాతివ్రత్యమహావ్రతంబునెడ విశ్వాసమ్ముతోఁ గొండ ఱా
సీతంబోలె జరించు పుణ్యసతు లీసీమన్ గలా, ర్వారికిన్
జేతం బించుక నొచ్చునేని మడియున్ సేనల్ మఱిన్ గీనలున్
నీతో సాధ్వులఁగూర్చి చెప్పవలెనే? నేనిప్డు కామేశ్వరీ ॥

మ॥ అగుఁగా కంతకుఁ దేశమా బ్రదుకు, స్త్రీలా? మమ్ముఁగాపాడువా
ర్నగరాట్పుత్రి! భవత్కృపాశకలమున్నన్ జాలు మాగడ్డకున్
బగతుం డేగతి వచ్చు? నేలుదొరలే సామ్రాజ్యంబురాజ్యంబు హ
స్తగతంబుంబొనరింతుర్, చూడుమిఁక మాసంపత్తి కామేశ్వరీ॥

శా॥ సిక్కుల్ శూరులు, త్రాఁగునెత్తురల 'ముస్లిం' జాతి, 'ఘూర్ఖాలు' పే
ర్దిక్కుంభుల్ విని దద్దరిల్లు, వెలమల్ ధీరుల్, సరే క్షత్రియుల్,
పక్కా యోధులు విప్రులందుఁ గల, రాంగ్లప్రభవం బెవ్వరు
న్నత్కారింపఁగలే, ర్జపాననిన లెక్కా మాకుఁ ? గామేశ్వరీ॥

శా॥ మాలోనే మనుకూలభావమున సామ్రాజ్యంబు నిర్వైరతన్
బాలింపం గల నేర్పులేమి నెపమై వా రీయరే ; దిచ్చుచోఁ
జాలక్ ముప్పులు మూఁడు, నిక్కతననే జాలమ్ముగావింతు, రీ
యాలం బొఁగిన నిచ్చితీరుదురు, తథ్యంబింత కామేశ్వరీ॥

శా॥ చండున్ ముండు వధించి మైతివిగదా చాముండ, వీహిట్లరున్
ఖండింపం దలఁపేల పుట్టదు? ధరన్ గగ్గోలుగావించు వీఁ
డుండన్ శాంతికిఁదావులేదు, చనిర "య్యూదుల్" పటాపంచలై
పిండుల్ పిండులుగాఁగ వీఁడు జగదాభీలుండు కామేశ్వరీ॥ ౨౪౯॥

మ॥ శివుఁ డాడన్ వెనువెంట నాడెడి పిశాచీవర్గముంబోలె ని
య్యవివేకిన్ గని యాడుచున్నది 'జపా', నానాకపర్యంత మీ
భువి కంపింపఁదొడంగె, నీదుదయయే పూఁ, టన్యథాదిక్కు లే,
దవనంబున్ గరుణింపు మీయవని కంబా! వేగఁ గామేశ్వరీ॥

మ॥ అరులే మమ్ము జయించినన్, రిపుల నే మాలమ్ములో నెట్టినన్
గఱవుల్లోనగు నిక్కటుల్ జగతికిన్ గష్టమ్ముగల్పించు, నీ
చరణారాధకు లున్న దేశమిది, వాత్సల్యమ్ముచూపించి యి .
ర్వురు "రాజీ" పడున ట్లొనర్చుటయె కారుణ్యంబు కామేశ్వరీ॥

మ॥ తన దేశమ్మఖిలమ్ము పాడువడియెన్, దారిద్య్రముల్ రోగముల్
పెనుభూతమ్ములపోల్కి నెల్లెడల వ్యాపించెన్, శ్మశానంబు ల
య్యెను "పారీ" స్మాదలైనస్వర్గపురు, లాయీదుండగుండిప్డు ర
ష్యనులన్ జెండఁగలేక డీల్పడెడి రష్యాయందుఁ గామేశ్వరీ॥

మ॥ ఎవనిన్ రాజుగనో పకీరుగనో నీవే చేతు, నీ చూపునం
దవనీచక్ర మొకండెకాదు మఱి బ్రహ్మాండమ్ములెన్నేని ని
ల్చి విరాజిల్లు, నణంగు నొక్కపుడు, నీశీలంబు దుర్బోధ, మీ
యవనీ వేశ్యకుఁ బుస్తెగట్టినమగం డంచున్నె? కామేశ్వరీ॥ ౨౪౩

శా॥ వావిన్ జూడదు, చూడఁబోదు వరుసన్, వాల్లభ్యమున్ గూర్చుచో
ధీవైశద్యము, వర్ణభేదము, గుణాధిక్యంబు, విద్యావయః
ప్రావీణ్యమ్ములుగూడఁ జూడదు, వెసన్ వకిరించు, నే ప్రక్కకో
పోవున్, జ్ఞానులు దీని జోలికెవరున్ బోరమ్మ! కామేశ్వరీ॥ ౨౪౪

మ॥ గతమం దెందఱు దీనిబారిఁ బడిరో, కానున్నవా రెందఱో,
సతమంచున్ మదినెంచుకన్నఁగలదే జాడ్యమ్ము? ప్రాగ్జన్మసం
చితపుణ్యమ్మున రాజ్యమబ్బునెడ దుశ్చిత్తుండుగా కెల్లరన్
సుతులన్ బోలె భరించుతేనిజని సుశ్లోకంబు కామేశ్వరీ॥ ౨౪౫

మ॥ 'అపసున్ ద్రొక్కఁగ నేల కొల్లడుగ నేలా మా'కటంచున్ సురేం
ద్రుఁడు రాజ్యంబిడవచ్చినంగొనరుజ్ఞానుల్, క్షత్రియుల్ మ్లేచ్ఛులున్
బుడమిన్ వీడిరి వేలివేలి; కడకున్ భూపాలకత్వానకున్
గడలు ల్దాఁటుకవచ్చి రీదొరలపైఁ గన్నుంచు కామేశ్వరీ॥ ౨౫౬

మ॥ జనమే లేని ప్రదేశముల్ సయితమున్ స్వస్వమ్ముగా నెంచి మా
దని జెండా నొకఁ డందు నిల్పి తుద కమ్మ్యోచొట్లుబంగారపున్
గను లొనట్లొనరించి రాంగ్లఘను, లీకాలానకున్ వారిపై
జనియించెన్ బెఱవారి కీ, సదియె యీజన్యంబు కామేశ్వరీ॥

మ॥ కఱవుల్ రాని యుపాయముల్ వెదకి, రోగాల్ రానిమార్గమ్ములం
బరిశీలించి, యరిప్రకాండము సధఃపాతాళమున్ ద్రొక్కి, సు
స్థిరులై యుండిన యాంగిలేయులు మహాశ్రీమంతు లివ్వారిపై
కరులే వచ్చిన నేమి కాఁగలదొ? నీవాలింతు కామేశ్వరీ॥

శా॥ మాజేఁడుల్ విని రేని నాదునుడి 'జర్మన్ గిర్మ' నేమౌనొ? ని
న్నారాధించుట కొప్పికొన్న యెడ దేవానీకమున్ బోలె నాం
గ్లోరాజ్యమ్ము త్రుటిన్ జయంబుగొను, నాంగ్లోరాజ్యమందున్న నే
నారాధించెద మాన్నృపాలు విజయంబాసించి కామేశ్వరీ ॥

శా॥ భూకంపంబుల కాలవాలము జపాన్ భూభాగ, మా దేశమీ
భూకంపంబిటుఁ దెచ్చిపెట్టినది, రేపో నేఁడో యీ దేశ మె
ట్లాకంపించునొ గోచరింప, దిపుడే "ఆత్మీయ" మంచు న్మది
న్నెకుఱ్ఱదోఁపనిచో వృథా చెడియెడి న్నిత్తౌచుఁ గామేశ్వరీ॥ ౨౬౦

మ॥ భయమోభక్తియొ లేక ఆమయముసంప్రాప్తించియో నీవు నా
కయసంధాత్రివటంచు బోధపడె, నీయాధారముఁ జేసి యే
వియుఁజిక్కుల్ నను నెట్టకుండ జయలబ్ధింగాంచుచున్నాఁడ, ని
శ్చయమౌ నిప్పుడుఁగూడ నెగ్గునెడ నీ సాయంబు కామేశ్వరీ ॥

మ॥ జననీ! భారతదేశపుం బ్రజలనర్ధభాగమ్ములుం గారు, త్రో
వ నెవండే నగుపట్టి పన్నడుగుచోఁ బన్నిత్తు, రవ్వాఁడు రా
జనియుక్తుం డగుఁ గా, దటంచు లవమున్ శంకింప, రీదేశమం
దుననీకున్ దయదప్పఁగూడదని యుద్బోధింతుఁ గామేశ్వరీ॥ ౨౬౨

మ॥ 'ఎదిరింపుండరి'నంచుఁ బల్కు "నెహురూ" యేముండె మాచేతిలో
బ్రదరంబుల్ గలసేనతో నెదిరి లాభంబేమి ? నిన్వేఁడి యా
పదదప్పించికొనన్ యతించుటె మహోపాయంబు నెహ్రూనుడుల్
సదుపాయంబుగ లేవు, నీకరుణయే శస్త్రమ్ము కామేశ్వరీ॥

మ॥ జయమందన్ సుఖియింతు మే మధిపులున్ సర్వంసహాచక్రమం
దు యశంబెల్లెడఁ బర్వ, లేనియెడ నేదుఃఖమ్మునున్ లేని య
వ్యయమౌ నీపదమందు నిల్వఁ జని యం దానందమున్ గాంతుమో
అయసంధాత్రి! త్వదంఘ్రిసేవ సుఖదంబౌఁగాదె? కామేశ్వరీ॥

శా॥ కన్నుల్ విప్పని చంటిపిల్లలను జంకన్ బూని యేగ్రామపుం
దెన్నుంబట్టిచనంగఁ బ్రాణములు సందేహమ్ము లేకుండ ని
ల్వన్నేర్పు, న్వగఁదోఁగు లోకులపయిన్ వాత్సల్యమున్నించి యా
పన్నార్తిక్షేమంబుగాఁ గలను దెల్పన్ రాదె ? కామేశ్వరీ॥

మ॥ ఎపుడున్ భక్తులు తక్కువే జనని ! వా రేదేశమం దుండ్రు నీ
కృప యవ్వారలరక్షణార్థము ప్రవర్తించున్, మఱిన్ దాన లో
కపునాపత్తు దొలంగుఁ బిమ్మటను దత్కావ్యంబుమంత్రమ్ముగా
నుపయుక్తంబగు, నిమ్ము మత్కవితకే యోగంబు కామేశ్వరీ॥

శా॥ "ఆలస్యాదమృతంవిషం" బనుటచే నాపత్తిరాకుండనే
ఆలం బాఁపుము, నీకుఁ బుణ్యమగు, నాకా ? కీర్తి వర్ధిల్లు, నా
యాలోకుల్ మఱియూరపౌకటియకా దెల్లన్ ధరాఖండము
ల్వాలాయమ్ము సుఖించు, నామనవి నీ వాలింపు కామేశ్వరీ॥

మ॥ అరయన్ జేసితి వాత్రిమూర్తులకు నీవన్యంబు మూర్తిత్రయిన్
గణితల్ గానొనరించి వారలమనోగర్వంబు ఖర్వంబుగాఁ
బరిశీలించితి, వెందు కేనియు భవద్భావంబు శక్తంబు, నీఁ
డెఱుఁగు, న్నేఁటిసమీకమాఁగుటది నీకే బ్రాఁతి ! కామేశ్వరీ॥

మ॥ హిమవత్కందరసీమనుండికద నాఁ డేకార్యమోయున్న చం
దమునన్ వేల్పులదైన్య మాఁగుటకునై తల్లీ ! కనవ్వచ్చి సిం
గముపై నెక్కి ప్రయాణమైయరిగి కంగారొండుకల్పించి శుం
భ మదోన్మత్తు నిశుంభుఁ దున్మితి సురల్ మోదింపఁ గామేశ్వరీ॥

శా॥ వ్యాసున్మోష్టుఁడటందుమో మఱియు దుర్వాసున్మఱిన్గాళికా
దాసుణ్ మూని నగస్త్యు నెందఱ నిటుల్ దర్కించి వాక్రుత్తు, నీ
దాసుల్గారె త్రిమూర్తు ? లోకొక్కకి యనర్థమ్మందు నీవల్ల వా
గ్దాసిన్ బాసి సుఖింపరే ? యమృతముల్ గా వవ్వి కామేశ్వరీ॥

మ॥ పరమాద్వైతుఁడు శంకరుండు నిను సంభావించి పూజించె, నీ
పరమార్థమ్మును గొన్నియోపనిషదవ్యాహారముల్ తెల్పు, నీ
చరణమ్ముల్ మది నమ్మి నేను గవితాసామ్రాజ్యధౌరంధరీ
భరితుండైతిని, నిన్నునమ్మి చెడువాఁడేఁడి ? కామేశ్వరీ॥ ౨౭౧

శా॥ పాపంబీజగమందు హెచ్చి, అనిరూపంబంది ప్రత్యక్షమై
మోసంజొచ్చినమాట సత్య, మెటులో యిప్పట్ల పైరించి యీ
యోషత్తున్ దొలఁగించి సద్యశము నాకర్పింపుమంబా ! భవ
ప్రచ్ఛపాపంబులుగొల్చు దాసునకు నాశీస్సిమ్ము కామేశ్వరీ॥ ౨౭౨

మ॥ ఒకకన్నుణ్ జెవిఁగూర్చియెంచు నెడ నీయున్కిన్ గనన్వచ్చు, బొ
త్తఁకఁ దత్స్వగ్రహణప్రసక్తి యెటు సందర్భించె ? నీయంశమం
దకలంక మ్మెసఁగుణ్ జగజ్జనని ! యీయర్థంబు మూర్ఖేని త
ప్పక యొప్పుణ్, రవియట్లు చంద్రుఁడునటే భాసించుఁ గామేశ్వరీ॥

శా॥ వేదాంతమ్మున నెచ్చటో కలదె? పృథ్వీ జూచి, ఆకాశను
శ్రీ దర్శించి, దశేంద్రియమ్ములం బరీక్షింపగా, జగన్నేత్రియో,
లేదా, నేతయొ యున్నయట్లు తెలియగా లేకల్ గనన్ లేక, యే
దోదారిన్ బడిపోదు రంబ! జనుపాంథుల్ ప్రాలెం గామేశ్వరీ॥ ౨౭౪

మ॥ ఎచటన్ బాంబులు వైతురో? వయివరో? యెచ్చోట నేలాటి ధీ
ప్రచురుల్ చెప్పంగ లేరు, ప్రాణముల పై వ్యామోహమున్ జేసి యే
రెచటన్ జేరిన శ్రేయమో తెలియరా, దేమందువో తల్లి! నీ
రచన న్నిల్పుట నీదుభారమగుటన్ రక్షింపు కామేశ్వరీ॥ ౨౭౫

మ॥ అకటా! భారతదేశవాసుల నిరాయత్తత్వ మేమందుం! 'బ్లె
గుకుం' 'గ్రౌ'కును దాఁటిపోయినది యీగోఁ జెప్ప నేమానోయం
చోకటేభీతిని వేఁగుచున్నది, కృష్ణాయోగమ్మునన్ జేసి దీ
నికి హాయిన్ గలిగించి ప్రోవవలయు న్నీ తేజ కామేశ్వరీ॥ ౨౭౬

శా॥ "లాటీ" పోటులుగావు 'బాంబు' లనినన్, 'లాయర్లు' వారింప రా
ఘాటిన్, జీవసమాధి కేర్పడినగర్తంబె శరణ్యంబు; నీ
రాటంబున్ దలఁద్రుంచి విష్ణు వెటు సంరక్షించెనో యెన్నా, న
ప్పాటన్ దేశము నీవు ప్రోవవలె నంబా! నేఁడు కామేశ్వరీ॥ ౨౭౭

మ॥ పరమార్థస్థితి నెంచిచూడ నెవఁడున్ బ్రాజ్యంబు రాజ్యంబు ను
ర్వర నాకల్పము నేలఁడన్ననుడికే ప్రాధాన్య; మెన్నెన్ని యో
మరియాదల్ పోరి సంఘటించినను నమ్మర్యాదలం దాఁటి రా
జ్యరమాకాంత సురుంగు, నాఁడెకు నమస్కారమ్ము కామేశ్వరీ

మ॥ కలికాలమ్మునుగూర్చి పొత్తములు వక్కాణించుఁ దల్లక్షణం
బులు నానాఁటికి హెచ్చుచున్న, వాని కేమోసమ్ము మోసెత్తియీ
ప్రళయంబుం గలిగించె; నేనియమమున్ బాటింపఁగాఁబోనియీ
పులు లే రాజ్యము లేల నూళులు వనంబుల్ గావె? కామేశ్వరీ॥

మ॥ అరులౌవారలమీఁది కేఁగుటయు న్యాయ్యంబైనఁ గాకున్నఁ ద
న్మరణోపాయములం బొనర్చుటయు నేనాఁడేని యున్నట్టిదే;
కర మే కేలిన వారికే యిడుప్రజన్ గాల్పంబ్రయత్నించు సం
గరముల్ మున్వినలేదు; నేఁటికి వినంగానయ్యెఁ గామేశ్వరీ॥

మ॥ వినుటేకా దనుకొమ్ము, గాంచుటయు రేపే వచ్చినన్ వచ్చు, నీ
యనిమూలమ్మునఁ జావకున్నఁ బ్రళయం బౌనంతకు న్నిల్తుమే?
మును ప్లేగుల్ కలరాలురావె? అవియున్ మోమోటముల్లేనినై
సను ని ట్లేర్చెనె లోక? మియ్యది నవీనం బంబ! కామేశ్వరీ॥

మ॥ మొఱకల్ మోఱకులుంబెనంగి తుదకేమాయౌదురన్నొందమీ
ధర గగ్గోలగుచున్న దేమిగతి! అంతం బింతలో నున్నసం
గరమా? కాదిది; దేవదానవులసంగ్రామంబులన్ మించు సం
గరమే యియ్యది, యెట్లు ప్రోచెదవో లోకం బీవు కామేశ్వరీ॥

శా॥ ఏనేమో జరఠుండ, నాకనయి కా దీ నిన్నుఁ బ్రార్థించుటల్
దీనుల్ మానవు లెందఱో పృథగ నీదేశాన నిద్దానికిన్
గానున్నా ర్బలిగాఁగ, వారికయి నీకారుణ్య మర్థింతు, నే
దేనిన్ మార్గముఁ జూపు బిడ్డలకు నీవే దిక్కు కామేశ్వరీ॥ ౨౮ 3

శా॥ ఏయూరో చని ప్రాణముల్ నిలిపికో నేమెంచుచో, నెవ్వరో
మాయూరే చనుదెంచువారుగనన్నై మాయుద్యమంబాఁగె; దై
వాయత్తం బనుకొంటకన్న సదుపాయం బేదియున్ దోఁపలే,
దోయమ్మా! నిను నమ్మువారు చెడరంచూహింతుఁ గామేశ్వరీ॥

మ॥ చనియెన్వత్సరయుగ్మ మీయని యిటుల్ సాక్షాత్కృతిం జేసి, వ
స్తునికాయంబు దురాపమై ప్రజ కడున్ దుఃఖంచెడిన్, క్షామమే
జనపీడన్ గలిగింప నంతట వెసన్ సంగ్రామరంగంబుగాఁ
గను మాఱెన్, భరతావనీస్థల మెటో కాపాడు కామేశ్వరీ॥

మ॥ తురకల్ పాలకు లెప్పుడైరొ అది.యే తుందుడుక్కు కారంభ మం
బరా! ఆపీడ దొలంచి రీదొరలు, సామ్రాజ్యంబుచేపట్టి; యీ
దొరలందున్ జనియించె నీ సరులకున్, దుర్వారులై వారు సం
గరముంగూర్చిరి, యేమి కాఁగలదొ? లోకం బింకఁ గామేశ్వరీ॥

శా॥ ఆయుస్సేమొ గుణించి పెంచితివి నా, కన్యంబు నిన్ గోర నే
నోయమ్మా! అది కష్టభాజనము గాకుండన్ గటాక్షించు టొం
డే యాచించెద, నీదు భక్తగణమం దెవ్వారి నేఁ బోలుదున్?
నా యజ్ఞానముగూడ నిన్నెఱిఁగె, నానందింతుఁ గామేశ్వరీ॥

మ॥ సఖులున్ జుట్టలు నూరివాండ్రు దరిదేశంపుంబ్రజల్ సర్వులున్
సుఖులై యుంటకె కోరుచుండెదరు ప్రాజ్ఞుల్, స్వీయమా సేమమే
సుఖమంచెంచుట ముప్పు, నేఁడదియె యీక్షోభంబు, "సర్వేజనా
స్సుఖినస్సం-" తని కాదె! పెద్దలని రీసున్నాని కామేశ్వరీ॥ ౨౮౮

మ॥ ఒక సోతెండు జలం బొసంగుటకు నీ యుద్ధంపు గగ్గోలునం
దకటా! రూపిక పుచ్చికొన్న మనుజుం డం దెందొ యున్నట్టు వి
న్కికి వచ్చెన్; విని, వాఁడు శోచ్యుఁడనుకో నీచుల్ సహస్రంబులె
క్కుకుఁ గన్పట్టిరి; బుద్ధియున్నదియె లోకంబందుఁ గామేశ్వరీ॥

మ॥ ఒక బాంబున్ విడినంతఁ బట్టణము మూలోన్మూలితంబై గృహా
దిక మెల్లం జెడు, దాని నాఁగుటకు నేదీ దారి? భావత్క ది
వ్యకృపావీక్షణ మెట్టి యిక్కటులు పాపంజాలు నన్నందు కె
న్నొకతల్ భాగవతమ్మునం జదివి కన్గొన్నాఁడఁ గామేశ్వరీ॥

మ॥ పసిపాపల్ ముదుసళ్లు పూర్ణతరగర్భల్ సాధ్వు లీఘోరసా
ధ్వసమం దెక్కడి కేగువారు జననీ! దాఁగంగఁ జోటేది? యీ
రస కేతెంచిరి చావఁగా మిగులు బర్మా యాంధ్రు, లివ్వారి కీ
రసయు న్నీదయ రెండె ది, క్కరసి సంరక్షింపు కామేశ్వరీ॥

మ॥ అనుకొన్నుండఁగ భారతావనికి యుద్ధాందోళనం బెచ్చె నో
జననీ! నీ కరుణాకటాక్షములు దేశం బెట్లు కాపాడునో
కనుకాలం బరుదెంచె, నీయునికి నిక్కంబైనచో నింతక
న్నను వే ఱెత్తఱిఁ జూపనెంతువనియే నాప్రశ్న కామేశ్వరీ॥

శా॥ ఏ నీ నాగది వీడుచోఁ బనికిరా, నీ నన్నువర్జించి సం
తానం బెచ్చుటికేగు? నిచ్చుటికి దాదాపయ్యె నత్యంతమున్
సేనాస్థానము, యుద్ధరంగమునకుం జెంతన్ గృహస్థుల్ నిలం
గా నెట్లోపుదు, కేడ కేగుమనెదో కామాక్షి! కామేశ్వరీ॥౨౯3

మ॥ కల వీచిక్కులు గేస్తుళ్లరకు నీ కంగారులో; నందులో
బల మేమాత్రములేని వృద్ధు లబలల్ బాలు ర్గడుంబెక్కు చి
క్కులపా ల్గాఁగల రంబరో! కృపను గన్గోకుంటివేనిన్ భవ
ద్బలమే వీరలకున్ బలం బరసి సంబాళింపు కామేశ్వరీ॥ ౨౯౪

శా॥ రక్షింపంబడు దైవరక్షిత మొరుల్ రక్షింపకున్నన్, గడున్
రక్షల్ గల్గియు దైవభక్షితము విభ్రష్టంబగున్, లోకమం
దీక్షింపంబడు నీ విశేషము భవానీ! నీ కృపాంకూరముల్
రక్షింపన్వలె మా ప్రదేశములు మా ప్రాణాలు కామేశ్వరీ॥

మ॥ పరమోచ్చస్థితి నాశనమ్మునకె సంప్రాప్తించు, నాహెచ్చు దే
వర లున్నట్టులు దోఁపనీయదు, స్వయంవ్యక్తస్థితిన్ గూర్చు, నీ
చరణారాధన సేయనీయ, దదియే చంపున్, బడందోయు దు
ర్నరకానన్, గన కూరకే చెడెడి నజ్ఞానాత్మ కామేశ్వరీ॥ ౨౯౬

మ॥ బల మేమాత్రము లేకపోయినను నీ పాదాబ్జముల్ గొల్చునా
కెలమిన్ రోజులు సాగుచున్నయవి యేదేరీతి, నానాఁట నన్
జలముంబూని యెదుర్చుచున్నయది నిస్సత్త్వమ్ము, కాల్యాలకున్
బల మే నెక్కడనుండి తెత్తు నొరులన్ బ్రార్థింపఁ గామేశ్వరీ॥

మ॥ చిననాఁ డాదిగ నిన్నె నే నడిగితిం జేసాచి యెన్నెన్నొ, నీ
యనుకంపాభర మేది నాకొసఁగ లే? దన్నింటి నాకిచ్చె; ని
న్ననిశమ్ము న్నుతియించుకైతకు ఫలం బావంత చేవం సృజిం
చినఁజాలుం మరియాద దక్కు సుఖినై జీవింతుఁ గామేశ్వరీ॥

మ॥ నిను సేవింతును నిన్నుఁగొల్చెదను నిన్నే మ్రొక్కెదం దల్లి! నీ
యనుకంపాభర మాససేయుదును నా కాధార మీవార్ధకం
బున నీవే సకలాన, కే సిలుగులం బోకార్ప నీకన్న నెం
దును వేఱొక్కటి లేదు చిక్కుడిపి నన్నుం బ్రోవు కామేశ్వరీ॥

మ॥ జననాభావ మనుగ్రహింపుమను వాంఛ న్మున్నె నీతోడ నే
మనవిం జేసితి, నందు కేఁ దగనిచో మన్నించి నం బుట్టువ
ద్దనిగాఁ జేయుము పెండ్లిపేరఁటముల న్నెన్నొల్ల, మోక్షం బొసం
గినయట్లే ముదమందువాఁడ జననీ! కేల్మోడ్తుఁ గామేశ్వరీ॥

శా॥ చిక్కుల్ గల్గినఁ గల్గుఁగాక యెటులో సేమంబు చేకూర్చి గ
ట్టెక్కంజేసెదు, నీకృపాగరిమ నే నెంతంచు వాకుత్తు! నో
యక్కా! యే జనినాఁటినోముఫలమో ప్రాప్తించె నీనాఁట నిన్
మ్రొక్కంగాఁగల తెల్వి, నిల్వ మిదియే మోక్షంబు కామేశ్వరీ॥

మ॥ తెలి వీలాఁటి దొకం డొసంగితివి సందేహమ్ము లే దిద్ది యి
మ్ముల నీలోకముమాత్ర కాదు పరముం బోషించు,నీజ్ఞప్తి సా
కలలో నేనియు విస్మరింపనిగతిం గాంక్షింతు నోయమ్మ! అం
జలి సంధించెద ని మ్మిదొండు వరముం శర్వాణి! కామేశ్వరీ॥

మ॥ * జననీ! ఆస్తికు లున్న దేశ మిది స్వచ్ఛందప్రవృత్తిం జనన్
జనుఁ డెవ్వండును సంశయించు, భగవత్సత్త న్మది న్నమ్ముమ
మ్మనయుల్ నాస్తికు లగ్నిసాత్కృతిగఁ జేయంబోవ నప్పాపులం
దునుమ న్నీకువినాగ దిక్కు మఱియొందుం లేదు కామేశ్వరీ॥

---

* నాస్తికులు=జపానుదేశీయులు, బౌద్ధులు.

శా॥ దండింపందగనట్టి యోగ్యుల వృథా దండించు టేలాటిదో,
దండింపందగినట్టి ఘాతుకులపై దాక్షిణ్యమూలాటిదే ;
రెండుఁ దప్పని నీ వెఱుంగుదువు దూరీభూతకారుణ్యు లీ
"గుండాల్" వీరలకుఁ జయంబొసఁగుటల్ ఘోరమ్ము కామేశ్వరీ

శా॥ తాళంబెత్తుననుండి యంబరతలస్థంబౌ విమానమ్ముతో
నోలిఁ బాంబులు తాటిపండ్లగతి నెన్నో రాల్చుచో నప్డు డా
భీలుల్ వైరుల మొ్రక్కి వేడికొను నాభీభత్సదృశ్యంబు మే
మాలింపన్ మదిలో జనించె వణఁకత్యంతమ్ము కామేశ్వరీ॥

మ॥ సను గర్వోనియుఁగానివాని నెటులో నానాఁటికిం బెంచి పె
ద్దనుగావించితి పేరుమ్రోఁగుసటు సంధానించి, తే నున్నచో
టనె మత్స్రాస్త్రముసందయుద్ధమునిరూఢంబయ్యెనాయుక్కికిన్
ఘనతన్ గల్పనసేయుమంచు మనవిన్ గావింతుఁ గామేశ్వరీ॥

మ॥ ఎవరో నాఁటిస్త్రీకు లున్న హేతువుననాయీపాత్రంతమందెల్లెడన్
దవధూమంబు రగుల్పఁజేయవల దోతల్లీ! భవద్భక్తుఁడన్
గవి నే నున్నకతాన మండలము రక్షావంతమైనట్లు మ
త్కవితావేత్తలు చెప్పికోవలెఁ జరిత్రం బిద్ది కామేశ్వరీ॥ ౩౦౭

శా॥ శిక్షాపాత్రులఁ బ్రోచు టెట్టులని యాక్షేపింతువో, యుక్తమే
ఆక్షేపంబిది; వీండ్రు వచ్చుజనిలో నన్నానకున్ దూరులై
భిక్షాపాత్రులుగూడఁ గాక చెడుటే విశ్వాస్య; మీయుద్ధమే
భక్షింపన్వలెనొక్కొ? పాప మెటులో బాధించుఁ గామేశ్వరీ॥

మ॥ అగుఁ,గా కుందురుగాక దుర్జనులు, నీ వవ్వాండ్రకై యెల్లరన్
దెగఁగాఁజూచుట న్యాయమౌనె? కడు సద్ధీకుల్ మహాభాగులెం
దుఁగలా ర్వారిమొగంబు చూచియయినన్ దుర్ధీకులంగూడఁ జే
ర్మిఁ గటాక్షింపుము, చుట్టుముట్టినదిసుమ్మీ యాజి కామేశ్వరీ॥

మ॥ "ప్రజలన్ జంపఁడు శత్రుసేనలపయిన్ బాంబుల్ ప్రయోగించు ని
ర్వృజినంబా ప్రజమీఁదఁ జాలధనమున్ వెచ్చించునా బాంబులన్
ధ్వజినీనాథుఁడు నైవ నొప్పఁ డనుచున్ వ్యాఖ్యానముల్ సేయువా
ర్ప్రజలందుం గల రేటిమాటలు! యథార్థంబా నె ? కామేశ్వరీ॥

శా॥ 'బోసున్నాఁడు జపానులో నతఁడు సెప్పన్ బాంబులన్ గుప్పనీఁ
డే సందేహము లేదు సేనలనె వా ర్హింసింతురి నిక్కమ్మటం
చా సన్గొల్పెడివారు గొందఱు గలా రంబా! మహాయుద్ధపున్
వ్యాసంగ మ్మిది, నిన్న నమ్మవలయు న్సంసారి కామేశ్వరీ॥

మ॥ జగమున్ మ్రింగు 'జపానుపై' నమెరికా సాక్షాత్తుగా బాంబున్
దెగ వర్షించినవార్త పత్రికలలో నేఁడంబ! వీక్షించి మా
వగ చల్లాఱఁదొడంగె, నిట్లగుట స్వప్నమ్మందు నూహింప, మా
నగరాట్పుత్రి! జపాను నెట్లొ గెడపన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ॥

మ॥ అకటా! నేడు జపాను పట్టణములం దాబాలవృద్ధమ్ముగా
వికలాంగుల్ విగతాయువుల్ పొగులనుద్వేగమ్ము గల్పించె బాం
బు కరాళాగ్ని రగిల్చి యయ్యమెరికా పుణ్యంబో పాపంబో దె
బ్బకు దెబ్బే యగుఁగాక సంతసిలుటల్ పాపంబె కామేశ్వరీ॥

మ॥ జనులం దెంతటి యోగ్యులుండిరొ సువిస్పష్టంబుగా నేఁడు గ
న్గొననౌ! బంగరుకన్న నెక్కుడు వెలన్ గొన్చుండెఁబో నల్లమం
దునకున్ వర్తకుఁ, డెల్లవస్తువు లిటుల్ దుర్ధికు దెచ్చించి బల్
ధనికుల్గాఁ బ్రియతించుచుండి రిదియున్ లాభంబె? కామే॥

శా॥ "మం దన్నప్పుడు మట్టియైన మఱి హేమంబైన నేమైనఁ గై
కొందుర్గా? ప్రజ లెంత హెచ్చువెలకున్ గొంకర్గదా" యన్న దు
శ్ఛందంబే వణిజుల్ మహానరకవాస్తవ్యుల్ బొనర్పం దలం
చెం, దల్లీ! యెదియేని లోభగుణమే చేయించుఁ గామేశ్వరీ॥

శా॥ ఆంగ్లేయ మార్గము లేదటంచనెదొ యీ యాలంబు, నే నెట్లు ప్రే
రేపింతు న్నిజ మట్టిదేని, సకలారిప్రాణముల్ వేల్మిడిం
బాపన్నేర్తువు నే నెఱుంగుదు భవన్మాహాత్మ్యము, న్నీకు బ్రాఁ
తే? పాపారివినాశనంబు త్రుటిలోనే చేతు కామేశ్వరీ॥ ౩౧౬

శా॥ సేనం బంపినదంట ఆ యమెరికా, చీకాకులో నున్న మా
కానంద మ్మొకకొంత గల్గె, నిదియే ఆంగేన్ జపాన్ దాఁడినం
చే నెంతున్, భవదీయమైనకృప మా కెల్లాపినం జాలు నీ
శానీ! స్వస్తిఘటించుచో నదియె వ్యాజం బబ్బుఁ గామేశ్వరీ॥

మ॥ జగతిన్! మానవజీవితంబన నవిశ్వాసార్హ, మిద్దానియం
దు గుణంబన్నదిసున్న; స్వాత్మకృపకనుద్యోగించుటొక్కండెయిం
దగుపట్టున్ గుణ, మందునమ్మకము లే కాయీ ప్రపంచమ్ము పె
ల్లగచాల్లంబడు, నిన్ను నమ్మి చెడఁ డేయజ్ఞుండు కామేశ్వరీ॥

మ॥ బలవంతుల్ బలహీనులన్ దినెడి ఆపత్కాల మాసన్నమై
ప్రళయంబున్ మఱపించుచున్నయది, నిర్మర్యాదులీఘోరపున్
విలయం బూరక తెచ్చిపెట్టిరి; బ్రిటన్ వే ల్లక్షలున్ గొట్టిటన్
బలిగాకుండఁగఁ జూచుచుండె నేఁటిలో ప్రాపిమ్ము కామేశ్వరీ॥

మ॥ ఇఁక నీమాదిరిచక్రవర్తులను మే మెన్నాళ్ళు ముక్కుల్ బిగిం
చుక పొట్టల్ బిగఁబట్టి యెంతటి తపస్సుల్ జేసియున్ గూడఁ దె
చ్చికొనన్నేర, మసూయలేని యొకఁడున్ జెప్పన్ నిజం బిట్లు; ల
చ్చికి సద్భోగయొనర్చు చంచలసుమీ శ్రీబుద్ధి కామేశ్వరీ॥

శా॥ "స్త్రీబుద్ధిః ప్రళయంకరీ" యనిరిగా ధీరుల్, నిజం బింతియే,
"శ్రీబుద్ధిః ప్రళయంకరీ" యనుచుఁ దోఁచె న్నాకు, స్త్రీ శ్రీగుణ
ప్రాబల్యంబు మఱింత లోకమునకుం బ్రాణాంతమా, సర్వథా
శ్రీబాంధవ్యము జ్ఞానులైనజను లాపేక్షింతురే కామేశ్వరీ॥ ౩౨౧

మ॥ ఎగురన్నేర్చిననేమి ఆకసముపై, 'హ్రీం క్లీం' జపమ్ముల్ వినా
పగరన్ జంపుమహాస్త్రముల్ శతము సంపాదింపనే, మెంతయెం
తగఁ గోటల్ సృజియింపనేమి, సుఖనిద్రన్ బొందునే? తేడహో!
దిగులెప్డున్ దిగఁదీయు, లచ్చి నెవఁడర్థిన్ గోరుఁ గామేశ్వరీ॥

మ॥ మును పాబ్రహ్మశిరంబులోనయిన వే మూఢుండు దన్నేర్పుశ
త్రునిపై లక్ష్యముఁజూచి వాడెడి; జగద్ద్రోహమ్ము గన్పట్ట వెం
టనె వారించిరి మాను; లట్టి రెటుఁ గన్పట్టంగఁబో రిప్డు ; భూ
జనులన్ బ్రోచుట నీ యధీనమని విజ్ఞాపింతుఁ గామేశ్వరీ॥ 323

మ॥ కలిగెంగా మన కాయుధమ్ములని లోకం బేర్చినట్లే ప్రబు
ద్ధులు రాట్భ్రాసన మూఁతగాఁగ భగవద్ద్రోహమ్ముగావించి, ర
వ్వలిముప్పున్ గణియింప, రార్చిరిసుమీ బ్రహ్మాణ్య, లవ్వారికి
క్కలిలో గణ్యత లే దెఱుంగవాకో? నిక్కంబీవు కామేశ్వరీ॥

మ॥ * ఇపుడున్ మించద, మైలపడ్డగుడు లట్లేయుండె బాంబుల్ పడన్
చపలాగ్నిన్ గుడి కాలికూలు నెటులో, సామాన్యమౌ శిక్షతో
నపరాధమ్ము క్షమింపు, దేవళము లెట్లార్జింతుమోయమ్మ! దే
శపుసౌభాగ్యము నీయధీన మఘమున్ సైరింపు కామేశ్వరీ॥

మ॥ ధర సత్యోత్కటపుణ్యపాపములకున్ దత్తత్ఫలావాప్తి చే
కుఱి తీరున్ వెనువెంట నంటకిదియేగో! లక్ష్య, మెట్లో మతుల్
గఱికన్ మేయు నొకప్డు, బిడ్డలము కంగా ద్రాపులోనుండె, నా
గరకత్వం బిది తెచ్చె, దేవళములన్ గాపాడు కామేశ్వరీ॥

మ॥ దొసఁగుల్ రూపఱునట్టిమార్గ మదియేదో చూడు, దేవాలయా
ది సదుద్దేశము లంటునడ్డను బునాది న్నిల్పుచో మంత్రతం
త్రిసమాయోగమునం బవిత్రతను సంపాదించుకోవచ్చు, దు
ర్వ్యసనుల్ చేసిన తప్పు వోనడఁచుఁ బ్రాయశ్చిత్తి కామేశ్వరీ॥



* చపలాగ్ని=వైద్యు (మెఱుపు) తాగ్ని

శా॥ స్వాతంత్ర్యప్రియుఁడంచు నన్నెఱుఁగునీస్వాంతంబు; నీపాదముల్
చేతమ్మందున నమ్మికొంటి జడుఁడన్ జీకాకులో దింపకో
మాతా!నీ దరిఁజేర్చికొమ్మనియె నిం బ్రార్థింతు, నాకై తనూ
జాతాదుల్ శ్రమనొందకుండుటయె నిచ్చల్ కోర్కి కామేశ్వరీ॥

మ॥ బ్రదుకన్ వచ్చునుగాని వార్ధకమునం బ్రాణానశిష్టమ్ముగా
బ్రదుకన్ జేసితి, కొంతదూర మరుగన్ బాదప్రచారంబు సే
యుదునన్నన్ దగనైతి నందులకు నే నో తల్లి! యీమాత్ర నా
కొదవన్ జేయుము చేవ, సార్థమగు నాయుస్స్థితి కామేశ్వరీ॥

మ॥ ధనవంతుల్ భయమందఁగావలయు యుద్ధంబన్న, విద్వాంసుఁడో
జనుఁ డేమాత్రము జంకఁ డామరణమున్ స్వప్రజ్ఞ స్వాధీనమ్మం
దున నుండున్, బరిపంథికి స్వశ మెటుల్, దోర్వీర్య మిద్దానిపైఁ
బని లేశమ్మును జేయ, దియ్యదియె సంపాద్యంబు కామేశ్వరీ॥

మ॥ తరముల్ గొన్ని గతించుపైఁ గవిత ముత్తాతన్ జెళప్పిళ్ల శ్రీ
నరసింహాప్రవరున్ వరూధినిబలె న్గామించెఁ దానై, యనం
తర మీనన్ను వరించి, తిర్పతికవి న్గా కన్యులన్గూడఁ బ
ల్వుర ధన్యాత్ములఁజేసె, నినె నెపుడుం బూజంతుఁ గామేశ్వరీ

మ॥ కవితాపూజ యనంగ నీదగు పురస్కారంబుగా నెంతు, భా
షవు నీవే, సిరి వీవె, సర్వము పరాశక్తిస్వరూపంబె, యి
య్యవనిన్ సత్కవి నీస్వరూపము,"త్వమేవాహం"వచస్సారభం
బు వచింపంగల దీ రహస్య, మిది దుర్బోధంబు కామేశ్వరీ॥

మ॥ నృపు నర్ధాసన మెక్కినట్టి ఘనులు, న్నీరేజనేత్రా మన
స్సుపథంబందుఁజరించినట్టి ఘనులున్, శూరాగ్రణుల్ వచ్చి మ్రొ
క్కి పారిన్ వేఁడిన లక్ష్యపెట్టని ఘనుల్ కీర్తిస్ఫురద్దిక్కులై
యిపుడుంగూడఁ గలారు, విద్దియకు దీటే యొండు? కామేశ్వరీ॥

మ॥ పదియాఱేఁడుల బాలమూర్తిఁ గద నీ ప్రాణేశుఁ డీ వెప్పుడున్
ముదిమింజెందని ముద్దరాల వెద మిమ్ము న్నమ్మి సేవించు నే
ముదిమిన్ లోఁగి కృశించు మేనిబరువున్ మోయంగ లేకుంటి, నే
మిది? యద్వైతత నాయెడం గొలుపలేవే తల్లి? కామేశ్వరీ॥

మ॥ హరియైనన్ హరుఁడైన నీరజభవుండైనన్ భవల్లీలచేఁ
బరమైశ్వర్యపరీతు లౌ టెటిఁగియే ప్రార్థింతు ని న్నింతగా
సురలట్లైన నరుండ భూసురుఁడ, మచ్ఛోచ్యస్థితిన్ జెప్పఁగాఁ
దరమే? నీకల నింపి మేని కిడుమీ దార్ఢ్యంబు కామేశ్వరీ॥ 33౫

మ॥ ఒకనాఁడేమొ అజీర్తి, పిమ్మట జ్వరం, బొండొక్కయీ రెండు వె
న్నకుఁ దగ్గ బలునొప్పి, యిట్టులెదియో నన్నుం గలంప న్నిరా
సకతాభారము మందులం దిడి యుపేక్షంజూపె, దేమందు నీ
దుకటాక్షం బనుపాన ముండక రుజ న్మాలించుఁ గామేశ్వరీ॥

మ॥ $ అతిసారంబగు మేను గల్గు సరులే ఆఁగంగలే రమ్మరో!
అతిసారంపురుజాభరంబునకు, నేనా దీనిఁ మాలించుటల్ ?
మృతి కేదేనొక వ్యాజముండవలె, సం దీవ్యాజమే యోగిస
మ్మతమాటన్ గణనీయమే యనుచు సంభావింతుఁ గామేశ్వరీ॥

మ॥ * నినుఁ గొల్వంగల జ్ఞానమిచ్చితివి గానీ దాని నే నెట్లుగా
వినియోగించితినో యెఱుంగ, గృహినై వృద్ధుండనై తప్పిదం
బునుగ న్నొట్టితి లాభమేమి? యిదియుంబు న్నమ్మె 'యాంతే' యటం
చని యోగీత, యిదెప్పుడు న్నిలుపుమం చర్థింతుఁ గామేశ్వరీ॥

మ॥ బ్రిదుకంగోరెడి నెట్టి యార్తి సతమై బాధించుచున్నన్, దురా
పద లేలాటివి తగ గలంచిన, నెటో ప్రాణమ్ముల న్నిల్పుకో
నెద నెంచు న్మనుజుండు దేనికొఱకో? యేసాఖ్య మాసించియో
ఇదమిత్థంబని దీనితత్త్వ మెఱుఁగం డెవ్వాఁడు కామేశ్వరీ॥ 33౯

---

$ శ్లో॥ అతిసారేణ మరణం యోగినా మతిదుర్లభమ్-

* యాంతే మతి స్సా గతిః=అనిగీత-

శా॥ ఏదోరీతిని బొట్టఁబోసికొనుఁగా కేజీవియున్, గాసివా
సోద్దైన్య మ్మది లేకయున్న నదియే సూ. వేత్త కైశ్వర్య,మా
మీఁదన్ మేడలు మిద్దె లున్న యెడలన్ మే,లుండకున్నంతలో
లే దేదైన్యము, విద్దెయే యగును దల్లీ మేడ కామేశ్వరీ॥ ౩౮౦

శా॥ గాయత్రీమనువర్ణరూపకము త్వత్కాయంబు నాఁబోటికిన్
ధ్యేయం బెట్లగు? నేను దాపసుఁడనే? దీనుండఁ బంచాక్షరిన్
శ్రీయస్కాముఁడనై జపించెదను, మచ్ఛ్రీయమ్ము తన్నిఘ్నమై
ఆయుశ్శ్రీ నిడె, సౌఖ్య మీ వొసఁగుమీ ఆవంత కామేశ్వరీ॥

మ॥ పరిశీలించిన నీవునుం గలవుసూ పంచాక్షరిన్, జంద్రమో
విరహాంబోర్చునె చంద్రికాతరుణి; దేవీమంత్రమం దుండు దే
వర, తన్మంత్రమునందు నీవు గల, వేనంభూతసిద్ధాంత మా
దరణీయమ్మయి నేఁ బఠించెదను దన్మంత్రంబు కామేశ్వరీ॥

మ॥ జననీ! రాత్రి కేమిగాని పగలే సాయాహ్నపర్యంతమున్
బని యేమాత్రము లేక సోమరిగతిన్ బన్నుండి కాలమ్ము నే
వినియుక్తంబొనరించుచుంటి నదియో వీక్షించుటో వ్రాయుటో
పనిగాఁ, బోవఁగని మ్మిటేని జని, సౌభాగ్యంబె కామేశ్వరీ॥ ౩౮౩

శా॥ ఏ నీ నాఁటనుగూడ సోమరిని గా, నేపద్యమో గిల్కుటో
మౌనంబూని పరుండి నీజపము నామ్నాయించుటో 'ఓనమా'
లేని న్మన్మల కోలిఁ జెప్పుటొ యిటే యెల్లప్పు వెళ్ళింతు, మ
త్పూర్వుల్ సోమరు లెట్టులైరని మదిన్ శోధింతుఁ గామేశ్వరీ॥

శా॥ లోకం బేమనుకొన్ననున్ సరియె నాలో నేనె లజ్జింతు నీ
పాకంబుం గని; సోమరిన్ గనినఁ గోపం బాత్మ నెక్కొల్పు నీ
నాకున్ సిగ్గుగ నీవె యిట్టు లనుసంధానించితో యేమొ? మ
త్తోకంబున్ గృషిమంతమున్ సలుపు ముద్బోధించి కామేశ్వరీ॥

శా॥ నా కేచింతయు లేదు, సోమరులుగా నా కుఱ్ఱ లున్నారు, పీం
డ్రే కొంచెమ్ము పనిం బొనర్పరు, బజా రేగంగ నుండన్వలె
న్నాక, గ్లింతటి రాజసమ్మునకు నే నాలోన లజ్జింతు, నే
లా కాలమ్మును నెట్టఁగాఁ గలరొ? యీలాగైనఁ గామేశ్వరీ॥

మ॥ 'పెరటన్ బాఁదిడ రేల?' నా, నవుకరుల్ పెట్టన్వలెన్; జంటిబా
లురకున్ బాలల వాండ్రె తేవలయు; నాలో నేనె లజ్జింతు 'నా
సిరి యేపాటి' దటంచు; పీండ్ర కెటు లాశీర్వాదముం జేసి సం
సరణమ్ము న్నెఱవేర్చెదో? యిది మదజ్ఞానమ్ము కామేశ్వరీ॥

శా॥ మాతాతేమొ కొమాళ్లతో సనెడియమ్మాటల్ మదింవోఁచు 'నే
నేతన్మాత్ర శరీరము న్విడిచిపో, నీరావిచె ట్టెక్కి మీ
చేఁతల్ చూచుచునుందు భద్రి' మని; మచ్చేతఃపరీతాపమో
తాతా! మించిన, చెట్టిపామరుఁడనో తర్కింపు కామేశ్వరీ॥

శా॥ భూమిన్ గొడ్కులు విక్రయింతురని యేమో భీతి మాతాత, కా
శ్రీమంతుం డది పంచిపెట్టకయె తాఁ జెల్లించెఁ గాలమ్ము, వృ
ద్ధై మేని న్విడువేళఁ బుత్రులు భయంబందంగ నస్లాదెనం
చేమో తండ్రి వచింప వింటి, నతఁడే యే నిప్డు కామేశ్వరీ॥

మ॥ పరమం దేని యిహాన నేని శుభముల్ ప్రాపింపగాఁ నెంచు ధీ
వరుఁ డెవ్వండును నీదయోదయమునే ప్రార్థించుటొప్పున్, దురు
ద్ధరసంసారసముద్ర మీఁదుట కుపాయం బింతకన్నన్ మఱొం
డరయన్ రాదు, పురాణవాక్యములు సత్యంబంబ! కామేశ్వరీ॥

శా॥ నన్నున్ వేపెడి లోభదుర్గుణము నిన్నన్ మొన్నఁ బ్రారంభమై
యెన్నం డేను బ్రయోజకుండగుటనో యేమో? గొనాలందు నీ
సన్నంపుంగొన మున్నయట్లె యెఱుఁగన్ సత్యంబు నేఁడన్న నా
కన్నన్ దీనికి లేఁదు చుట్టమని వక్కాణింతుఁ గామేశ్వరీ॥ ౩౫౧

మ॥ ఎఱుఁగున్నామది యీగోనంబు దొసఁగం చేలాభమద్దాన; నె
వ్వారికో చెప్పమటన్నఁ జెప్పఁగల; మత్పాండిత్య మంతే, నను౯
భరమై వేపెడి లోభము౯ గెలుచునప్పట్ల౯ వృథా, దానధ
ర్మరతుండౌదునుగాక దీని విడనేర౯ దల్లి కామేశ్వరీ॥ ౩౪౨

మ॥ దురితంబుల్ పొనరింపఁజేయునది యీ దుర్లోభమే, యేలు భూ
వరు లిద్దానికతాననే జగతికి౯ భారంబు గల్పించు సం
గరరంగమ్మున కగ్గమై రెఱుఁగుదుం, గార్పణ్యము న్వీడ నా
తరమే! పుత్రులు పోమరుల్ గఱపి రీ తప్పిద్దు కామేశ్వరీ॥

మ॥ మనకుం బిమ్మట వీండ్రు సంస్కృతిని సంబాళించు టెట్లంచు నె
మ్మన మప్డప్పుడు చింతలోమునుఁగు, సంపాదించి యేకొంచెమో
ధనముం జూపుట పుత్రులం దలసతాధానంబు గల్పించె, నే
జనకుం డప్పులు సూపు నాజనకుఁడే శ్లాఘ్యుండు కామేశ్వరీ॥

శా॥ *పాతివ్రత్యవిహీన తల్లియు, ఋణప్రాగ్భారము౯ జూపున
త్తా, తండమ్మలరారుభార్యయును, విద్యాహీనుఁడౌకొడుక్కుప్ర
ఖ్యాతుల్ శత్రువులంచుఁ, దండ్రిఋణమున్ గన్పట్టఁగాఁజేయుటే
నాతాత్పర్యమునందు మంచిదనుచున్ గన్పట్టుఁ గామేశ్వరీ॥

మ॥ ధనికాపత్యముకన్న నిర్ధనులసంతానమ్మునందే కడున్
వినయ మ్మొక్కటెకాదు విద్యమొదలౌ విఖ్యాతిమూలమ్ములౌ
గొనముల్ మంచిప్రయోజకత్వమును గన్గోనయ్యెడి, న్నెను పై
జనికిన్ విద్యనె కోరికొందు నిడుమీ శర్వాణి! కామేశ్వరీ॥ ౩౪౬

మ॥ చినకుఱ్ఱన్ జదివింప లేనయితి, నీచింతాభర మ్మెప్పుడు
న్నను వేధించెడి, యత్నమందు లవమైనన్ లేదు నాలోప, మా
జ్ఞను వృద్ధుండనుగానఁ గుఱ్ఱ వినఁ, డేఁ జాలం బ్రయత్నించితి
న్నను నింద్యుం డనిపింపఁబోకు మిదియే నాకోర్కె కామేశ్వరీ॥

---

* శ్లో॥ పితాతు ఋణవాం చ్ఛత్రు ర్మాతాతు వ్యభిచారిణీ, భార్యా రూపవతీశత్రుః
పుత్త్రశ్శత్రు రపండితః

మ॥ జనిచక్రమ్మున విద్య రాఁదగు ఖగేట్సంపత్తి కొంతుండి శ్ర
ద్ధను గైకోమి ఫలింపకున్నయది, శ్రద్ధన్ సుంత యిప్డేని నీ
యనుకంపాభర మబ్బఁజేయునెడ వాఁ డైతీరుఁ బ్రాజ్ఞుండు; నీ
మనమం దీమనవిన్ గ్రహించి సుతు మన్పంగోర్కె కామేశ్వరీ॥

మ॥ పదుమూఁడేండ్లు వయస్సు, పాఠమెపుడున్ వల్లింపఁ డేనూరకే
చదివింతున్, జదివింపకున్న మొదలే సంస్కారశూన్యుండగుం
గద, యిప్డేనియు శ్రద్ధ నీ విడినచో జ్ఞానంబు చేకూరు, నీ
యదనే తగ్గది విద్య, కక్కుర్తన నిన్ యాచింతుఁ గామేశ్వరీ॥

మ॥ జననంబందుటకున్ ఫలమ్ము చదువే, జ్ఞానంబదే యిచ్చు, శ్రీ
ఖనిఁ జేయున్, సభకర్హుఁ జేయు, నిహమేకా కన్యముం గూడఁ గై
కొనఁ జేయుర్ ధన మెంతయున్నఁ జదు వేకోశమ్మునన్ లేనిచో
ఘను లవ్వాని దృణమ్ముకన్న నధముంగా నెంత్రు కామేశ్వరీ॥

శా॥ ధారాదత్తముచేసినాఁడను వపుస్సారమ్ము సర్వమ్ము నే
నీరోగానకు; శల్యముల్ మిగిలె, నన్నేలా రసాభాసుకున్
దూరుండౌనటు కాలము న్గడపెదో? దోశ్శక్తి లేకున్నచో
నీరోగం బెటుభోగ్యమౌ నెఱుఁగవే? యాగోడు కామేశ్వరీ॥

మ॥ ఉతుకన్ గుడ్డలు కట్టి వాడుటయుఁ గాదంబా! అదే నిన్నిమా
ర్లతుకుల్ వేయుట, గాజుకుండవలె నీయంగంబు పోషించి మే
యితికర్తవ్యము నిర్వహింతునికఁ, బోయెన్ మంచిగాఁ గాల, మే
వెతకుం జొన్పకు మమ్మ! నీ కివె నతుల్ వేవేలు గామేశ్వరీ॥

మ॥ లవమున్ లేవఁగఁ జేవలే, దెటులు? గాలం బెట్టులోయుండెఁ ద
ల్లివి, నీపేర్మి యొకింత చూపవలయున్ లేకున్నచో రోజు లే
గవు, వార్ధక్యము వ్యాధిపీడయును సంగ్రామంపు గో, డిట్లు న
న్నవమానించుట నీకు ధర్మమగునమ్మా! దేవి కామేశ్వరీ॥

శా॥ * "చైనా" దేశము నెంత మెచ్చినను మెచ్చంజెల్లు, నాపైని ర
ష్యానో చెప్పెడిదేమి యీయుభయరాజ్యమ్ముల్ గదా నేఁడు 'నా
జీ' నైర్ఘృణ్యము నా 'జపా'నహము భంజించెన్, బ్రిట స్వేని నీ
పై నొక్కున్, భవదీయసాహ్యమునకై ప్రార్థింతుఁ గామేశ్వరీ॥

మ॥ పొగరుంబోతుతనమ్ముతో నొరులపైఁ బోనెంచు రాజ్యమ్ములన్
దిగఁద్రొక్కన్నినులోకముల్ పొగడుఁగానీ లేశమే నెవ్వఁడున్
దెగడం డమ్మరో! నీ ప్రవృత్తి యెపుడున్ దృప్తార్థనంబేకదా ?
నిగమ స్తవ్యము నీప్రయత్నమగుత న్నేఁ డెందుఁ గామేశ్వరీ॥

మ॥ జగదీశాని భవాని యీశ్వరి మహేశానీ మహామాయ ధ
ర్మగతుల్ దప్పి శఠించు దుర్భగులు మర్యాదల్ దిగంద్రావి యే
వగనో దేశము పాడుచేయుటకు దుష్ప్రారంభకుల్ పూని, రి
ష్ఠగుపట్టన్ వలె నీదు సత్త్ర, బ్రిటనే ఆఢ్యంబు కామేశ్వరీ॥ ౩౬౬

మ॥ దయయే చూపక ఆలసించునెడలన్ దావాగ్ని కాననన్ బలెన్
రయ మీదేశముఁగూడ బాంబ్వనలభారం బేర్చు, నీపుట్టిని
ల్లయముం బాయు టొకండె కాదు లయమై యందున్న నీహార మ
వ్యయమౌ నెట్టకుఁ దానకంబగుఁ గృప స్వర్షింపు కామేశ్వరీ॥

మ॥ సిరి సంద్రమ్మునఁ బుట్టు, నయ్యెడలకే చేరెన్, వితంత్వంగనల్
తలఁ చిక్కే పొనరింత్రు, భర్త యెచటో డాఁగెన్ మృతుండైనచో
నఁగనో యీసిరికైదది, భ్రాంతివడియెన్ సాక్షాన్మహావిష్ణువున్
సిరికిన్ జూపితివేని మమ్ము మనుచున్ శ్రీలిచ్చి కామేశ్వరీ॥

మ॥ మును నేలెన్న నహుషుండను స్వర్గ;మ్మఘుమేమోమూఁడి యింద్రుండు
డాఁగె నవంమన్ గనరానిచోట; నపు డాగేస్తుక్ శచీదేవి గ
న్గొనఁగాలేక నినున్ భజించుచయిఁ గన్గొంగల్గె, శ్రీకల్గె భ
ర్త్రను జూపించితివేని మా కలరు భద్రంబిప్డు కామేశ్వరీ॥

* పిసిన్ = జొన్నని జపానులను.

మ॥ ఇహమంచున్ బరమం జెఱింగినది ఆయీ దేశమే, మున్ను ధూ
ర్వహులౌ ఱేఁడులు వేదముల్ దెలుపు మార్గం బంటి పాలించి స
త్యహరిశ్చంద్రులుగా మెలంగి, రిపు డాయామార్గముల్ మాటి యి
య్యహమే సర్వము నయ్యె, సైఁపఁదగ దీదృగ్రీతి కామేశ్వరీ॥

మ॥ ఒక డప్పుల్ హరియింపఁ జేయు, నొకఁడో యుద్యోగియై యంత్యజా
తికి దేవాలయ సుప్రవేశ మిడు, నీ దేశమ్మునం దిట్టిపా
తకముల్ మున్నెపుడేనివింటిమె? దురంతం బేది యోమూఁడునం
చకటా! శోచ్య లెఱుంగ రేమిగతి కుయ్యాలింపు కామేశ్వరీ॥

శా॥ పాపంబుం బొనరించువాఁ డెవఁడో అప్పాపంబు బోసేయు టే
శాపాస్త్రుల్ వచియించి, రానుడి యపాస్తంబై జగంబెల్ల న
ప్పాపంబున్ గుడువంగఁ బొల్పుదుట గన్పట్టున్, భవద్రక్షణ
వ్యాపారం బిటులున్న లోక మెటు లీపై నిల్చుఁ గామేశ్వరీ॥

శా॥ హిందూదేశము పుట్టినిల్లని కృప స్వీక్షించితో? లే కిఁకే
సందర్భం బెటు సంఘటించెనో? ననున్ సంతుష్టుఁగాఁ జేయ నీ
డెందంబందుఁ దలంచితో? అనికినై డీకొన్న శత్రుండు వో
యెం బూరమ్ముగ; సంతసించె జగ మాయామాత్రఁ గామేశ్వరీ॥

మ॥ జలధిన్ యుద్ధపునౌకల న్నిలిపి దేశంబున్ గ్రసింపన్ సుమా
ర్నలుబైమైళ్ల సమీపమందున 'జపాన్' సైన్యంబు వర్తిల్లు, నెం
దులకో దూఁకదు భూమిమీఁదికి, భవత్స్తోత్రమ్ము వ్యర్థమ్ముగా,
దెలమిన్ మా కిఁకు, శత్రు వియ్యెడకు రానేరాఁడు కామేశ్వరీ॥

మ॥ నెప మేదే నగుఁగాక లోకమునకున్ సేమమ్ము చేకూర్ప నీ
కృపకున్ మించిన దొంపు లే దనుచు నా కెప్పట్టుఁ గన్పట్టి ప
ద్యపు సందోహముచేత నిన్నును బొరిన్ ధ్యానమ్ముగావింతు నీ
కృపకుం బాత్రుఁడ నేని యిమ్ము ప్రజకున్ శ్రేయమ్ము కామేశ్వరీ॥

శా॥ 'జర్మన్'జాతి యొకండు దక్క సకలాశామండలస్థుల్ ప్రజల్
దుర్మానుష్యులటంచు హిట్లరనియెన్ దోశ్శాలి, సందబ్బుటన్
బర్మా మ్రింగి 'జపా' నికేమొ కబళింపంజూచు, నీ వెందుకీ
దుర్మార్గంబుసహింతువో? యెఱుఁగరా దోదేవి కామేశ్వరీ॥

మ॥ నృపులన్నన్ మఱి దస్యులన్న భిద లేనేలేదు; దస్యుల్ పరం
తపులై పిమ్మట రాజులౌదురు; 'జపా' న్వర్తించుదుర్వృత్తి ద
స్యుపరాక్రాంతియె, నేఁడో రేపో 'బ్రిట' నుద్యోగించి బర్మా
మొదల్ రిపుభూముల్ గబళించు నీదుకృప నుద్రేకించి కామే॥

మ॥ జననీ! యీదృశసంకటమ్ములయెడన్ సాక్షాత్కృతిన్ జూపి దే
వనికాయమ్ముల కీ వొనర్చిన మహోపద్వారణమ్ముల్ తపో
ధను లందందు లిఖించిపెట్టిరి; యథార్థంబంచు నవ్వాని న
మ్మిన నన్నున్ గరుణించి మా "బ్రిటను"కున్ మేలిమ్ము కామే॥

శా॥ ఆయాగాథలు నమ్మ నాస్తికులలో నాద్యుండు వీఁ, డియ్యెడన్
జేయన్ రాని ప్రమాణమేనియుఁ బోరిన్ జేయన్, ఋషుల్ మో
సగాండ్రై యట్టుల్ విలిఖింప, రేఫలము వారాసింప, రా నిస్పృ
హుల్ నీయునికి న్మది నమ్మి, రేను నటులే, నిక్కమ్ము కామే॥

మ॥ ఒక దుశ్శీలుఁడు కారకుండయి జగం బూఁగించుచున్నాఁడు వా
నికిఁ బెండ్లామని బిడ్డలంచని యెదిన్ లేదెందు, నేకాకి, నా
స్తికుఁడేయయ్యును, ఆస్తికన్ బలెఁ బ్రవర్తించున్, ఘృణాశూన్యుఁ
డంబికరో! హిట్లరు వాని పేరు, కడు నిర్భీకుండు కామేశ్వరీ॥

శా॥ ఏపున్నెమ్మననో యెఱుంగ జననీ! యీనాఁడు పైఁబడ్డ యీ
యాపత్కాలమునందు వార్ధకమునం దాతంకనిర్వృత్తికిం
బోపారాధ్యులయాంధ్రభాగవతపున్ వ్యాసంగ మబ్బెన్, సుఖం
బోపాదించుత మిద్ది లోకమున కత్యంతమ్ము కామేశ్వరీ॥ ౩౮౧

శా॥ పాపారాధ్యుల దేవిభాగవతపుంబద్యమ్ములన్ సంస్కృతి
శ్రీపూర్ణంబులుసేయుభార మది నాచేఁ బెట్టినా రమ్మ దణం
బాపాదించెడి బేతపూడిశరభయ్యారాధ్యు; లీసంస్కృతి
వ్యాపారమ్మున కీ వొనర్పవలె సాహాయ్యమ్ము కామేశ్వరీ॥

మ॥ శరభారాధ్యులు నన్నుఁ గోరినపు డీసంస్కారభారమ్ము నీ
శ్వరి యిట్లేలుపు సాయమైనయెడ నే సాఁగింతునన్మాట వి
స్మరియింపంజనునమ్మ! తల్లివి స్వయంశక్తుండ నే నన్న నో
ప్పరికింపన్ జనుఁగాక; అట్టినుడి నే వాకృవ్వఁ గామేశ్వరీ॥

శా॥ భూదాహంపువిధాన మొక్కటి యనత్పూర్వంబు రష్యా యెడన్
బ్రాదుర్భాతినిగాంచె; నయ్యది యిటన్ బ్రారంభమానంచు వే
శాదర్శుల్ వచియింతు, రీపరిశయకాలం బెవ్వ రాఁగంగలా
రో దేవీ! కలిగించుకోవలయు నీ వొక్కంత కామేశ్వరీ॥ ౩౮౪

శా॥ ఏ నేమో? జరతుండ నాకొఱకుఁ గా దీనిన్నుఁ బ్రార్థించు, టీ
దీనత్వ మ్మఖిలమ్ము లోకమునకే, దీవింపు వేవేగ నీ
వీనిస్సారపులోకమున్; జెడుఁజుమీ యిస్థాలసింపన్, భవ
ధ్ధ్యానంపున్మహిమంబుఁ జూపుతతి దాదాపయ్యేఁ గామేశ్వరీ॥

మ॥ ధనమార్జించుట కష్ట, మార్జితపదార్థం బెట్లు కాపాడినం
జనుదోవల్ గల వెన్నియో యనిరి శాస్త్రజ్ఞాత, లాతోవలం
దున దస్యుల్ ప్రబలించు టొక్కటని యాందోళించుసంపన్నుల
న్వినినం గంపమువుట్టు, నిర్ధనులె మేల్వారెట్లు కామేశ్వరీ॥ ౩౮౬

మ॥ ధన ముండం బని లేదు పేరొకటి సందర్శించినన్, వారి కీ
దినముల్ క్రూరము లెట్లు పోవు చెదవో కో దేవీ! భవత్సృష్టి నేఁ
డనఘుల్ భక్తు లెటుంగఁగావలయు, దేశారిష్ట మేరీతి నీ
యనుకంపాభర మాఁగునో? కని నుతిం తాపైని గామేశ్వరీ॥

శా॥ "శోకంబందెడిదానికిన్ మగఁడురా, శోకింప కెట్టెట్టులో
యేకుల్ దీయు సపత్నికిన్ మగఁడు రాకేపోవునే" తల్లిరో!
నాకై నీ కొనరించుమొఱ్ఱ జగతిన్ రక్షింపనుంకించెడిం
గా కద్దాన యశంబు నాకుఁ గలుగుంగా కంబ! కామేశ్వరీ॥

మ॥ ఎవరో, కాశికనుండి పంపి, రది నేఁడే వచ్చెఁ బొత్తంబు నీ
స్తవమే అయ్యది, నీదు నామముల భాష్యం బుండె నద్దాన, నే
నవినాభావముగా నినుఁ దలఁచుచో ప్పాయీవిధిం బండెనం
చవలోకించెద, నీదునాదృతికి జోహార్లంబ! కామేశ్వరీ॥ ౩౮

మ॥ నలుబైకోట్లకు మించు భారతప్రజ న్నానాఁటి కి ప్డేడుకో
ట్లులు భిక్షాటకులైరి, పట్టణము లొట్టుంబెట్టుకొన్నట్లు వీ
రలవంకం గన,వాక్క పల్లియలె పీండ్రిం బెంచి కాపాడఁగా
వలయున్ క్షామము హెచ్చె నెట్టులిఁకసంబాళింతొ? కామేశ్వరీ

మ॥ తెలవాఱన్ భయ, మేగుదెంచెదరు నాఽస్తిక్యమ్ములే దాహిమా
చల మాసేతువు భారతావనిని, బిచ్చంబన్నచోఁ బెట్టుటే
యలవాటీప్రజ, కక్కతానఁ బ్రతివాఁడాయీ దురుద్యోగమున్
సుళువంచుం గొనసాఁగె, సోమరులు శోచ్యుల్ పేంద్రు కామేశ్వరీ

మ॥ *చదువున్ సందెయునేర్చి వృత్తులెవియున్ స్వాంతానకున్నచ్చకీ
యుదరంపున్ సొదదీర్చికో ద్విజులలో నొక్కం డెవండో దినం
బుదయంబాదిగ బిచ్చమెత్తికొను టెందో యుండె, నేఁ డట్లుకా
దిది బల్ సోమరిమూఁకపాలఁ బడుటన్ హేయంబు కామేశ్వరీ॥

మ॥ ఒకఁడున్ గన్పడఁ డిందు కర్హుఁడగువాఁడో యమ్మ! భిక్షాటక
ప్రకరంబెల్ల ననర్హా, మిట్టి జడులన్ భారం బటం చెంచఁబో
క కుటుంబుల్ భరియించుచుండి రిపుడో క్షామంబు,యుద్ధంబు,గే
స్తుకోలం బెట్టులు నెగ్గు, లే దనికి నంతున్ బొంతుఁ గామేశ్వరీ॥

* "బ్రాహ్మణస్య ధనం భైక్ష్యమ్"

శా॥ ఎంతో శాంతముగాఁగ నుండు ధనికుండేయయ్యు నిక్కాలమం
దంతశ్శాంతిఁ ద్యజించునట్లు జగ మత్యంతమ్ము తా మాఱె, నే
ప్రాంతమ్మందును బిచ్చపున్ జనమె, యిందర్హుల్ గడున్ దక్కు, వే
సంతోస మ్మిటు మార్చి తీభరతదేశంబెల్లఁ! గామేశ్వరీ॥ ౩౯౪

శా॥ కూలిన్నాలినిఁ జేసికోఁదగు నరుల్ కోటానకోట్లిందులో
వాలాయమ్మును జేరి గేస్తుల నెటో వంచించుటేకాక యే
వీలున్ లేక తపించుభిక్షుకులకున్ వృత్తింజెడంగొట్టి, రీ
జాలమ్మున్ గనిపెట్టి బిచ్చమిడునే? సంసారి కామేశ్వరీ॥ ౩౯౫

శా॥ ఏదో పీడ వదల్చికొందమని గేస్తివ్వాండ్రికున్ బెట్టు, నం
తే దానార్హులటంచుఁ గాదు, తుద కీయూఁ గెల్ల శ్రీశూన్యులన్
బోఁదోలెన్ బికిరాన, కిందుఁ బొగరుంబోతుల్ గడున్ ధృష్టులై
యేదో పెట్టినఁ బోరు, వాండ్రిహర మెంతే వింత కామేశ్వరీ॥

శా॥ "రై"లివ్వాండ్రకు"ఫ్రీ" యెటోనవుకరుల్ రానిత్తు, రొక్కొక్క చో
నోర్లిన్ దింపుదు, రాపయిన్ జనుదు రేయూరేని, తత్రత్యులన్
"వేళాపాళ" లు లేక వేపుదు, రెదో వేసంబు, బైరాగి కీ
శీలంబుండునె? దేశ మిట్లు చెడె నోశ్రీదేవి! కామేశ్వరీ॥ ౩౯౭

మ॥ ఎటు గేస్తుల్ తరియింపఁగావలయునో? యేజోగికిం బెట్టి యే
జటిలున్ బొమ్మని త్రోసిపుచ్చవలెనో? సత్య మ్మెటుల్ గోచరిం
చుట, మాయామయమైన యీ జగమునన్ జోద్యమ్ము లీలాటివె
న్నిటినో నించితి, గేస్తులె ట్లెఱుఁగనా నీమాయ కామేశ్వరీ॥

శా॥ కుంచెండేనియు బియ్య మే దినమునన్ గోర్కుమ్మిష్టి వెచ్చించుఁగా
కెంచంగాఁ బనిలే దనర్హులకె ఆయీయీవి, యేపాటునిన్
గాంచంబో మొకభిక్షుకున్, దదితరుల్ గ్రామంబుఁ బీడింతు, రే
మంచున్ వీరల మన్నమందు, వొకఁడే నర్హుండె కామేశ్వరీ॥

శా॥ పందుల్ గొడ్డలుపీండ్రవెంట నెపుడున్ 'బార్బ్యారు' మంచూళ్లలో
సందుల్ గొందులు నిండు, వీండ్రకిదు బిచ్చమ్మెట్టి సార్థక్యమున్
జెందించున్ గృహి; కిప్పుడిప్పుడు మఱిన్ జీకాకుగా రేఁగె నీ
చిందుల్, ప్రొద్దుదయించుకే తడ, విదేచేటొక్కొ? కామేశ్వరీ

మ॥ ఒకటే తంతిని వేణుదండమున కొండొక్కండు గీలించి సా
రెకు "టింగ్టిం"గనిపించుచున్ వెడలెడిన్, రేప్రొద్దునన్ వీఁడె మా
ధుకరం బం చది వీడివచ్చు, దినమందున్ రాత్రియందున్ గృహ
స్థకటా వీండ్రకు దాస్యమున్ సలుపు టేమార్గంబు? కామేశ్వరీ

మ॥ ఎపు డెవ్వానికిఁ బెట్టకుండు గృహి కాయీచిక్కు లేకుండఁగా
కెపుడో యెవ్వని కేనిరాల్చు గృహి కే యీచిక్కు, ద్వారమ్మునం
దెపుడున్ దప్పక యొక్కఁ డుండవలె నాయీధర్మకార్యాన, కే
కృపణుండో ఉదయాదిగా నఱచుటయ్యెం దల్లి! కామేశ్వరీ॥

శా॥ ఆయీభారతదేశమందలి విరాగాయత్తులున్, విద్యకై
యేయూరో చను బ్రహ్మచారులును ముష్టివృత్తిఁ బ్రేమించి ర
క్తియాచ్నన్ గడు గౌరవించి, రిపుడో హేయాతిహేయమ్ముగా
నాయూజాతులు దీనిలోనఁ బడి చేయంజొచ్చెఁ గామేశ్వరీ॥౮౦౩

మ॥ పరలోకం బిహలోకముం జెడనియబ్బంగిన్ బ్రవర్తించు గే
స్తురు దిక్కాలమునందుఁ, దాదృశుల కిష్టత్యాంతమున్ జిక్కులే
అరయంగాఁబడు, మోసగాండ్రు తఱచై యయోగ్యుఁబీడింత్రు సం
సంసరణం బేగతి నీఁదు మానవుఁడు మోసంబాఁగి కామేశ్వరీ॥

మ॥ వయసుల్ నాల్గిట జవ్వనంబు మిగులం బాపిష్ఠ, మైశ్వర్యము
న్నయెడం జెప్పెడిదేమి? వార్ధకము విజ్ఞత్వంబు సుంతున్న నే
భయమున్ లేనిది, యష్ట సంసృతిమహాభారమ్ము నెత్తెక్కదే
నియు దేహిన్ దరియింపఁజేయు నిదియే నిక్కమ్ము కామేశ్వరీ॥

మ॥ పరువం బుత్తమమంద్రుడుగాని భగవద్భక్త్యాదు లం దబ్బ ట
బ్బర, మాహేతువుఁజేసి వార్ధకమునే పూజ్యంబుగా నెంతు, సం
సరణమ్మున్ సుతులందుఁ బెట్టి మది నాసాయమ్ము నీనామసం
స్మరణమ్ముం బొనరించునట్టి గృహి కోశర్వాణి! కామేశ్వరీ॥

శా॥ కామాద్యంతరరిప్రకాండము నెడన్ గామంబె దుష్టంబు, వృ
ద్ధేమాత్రమ్ము వివేకమున్నఁబడఁడాయీ యేవమందున్, సుతుల్
సామర్ధ్యమ్మున నింటిభారము వహించన్ జాలుచో వృద్ధు శ్రీ
రామా! కృష్ణ! యటంచుఁ దాఁ గడపు వార్ధక్యంబు కామేశ్వరీ।

మ॥ ప్రళయంబే యిది, లేదుసందియము ప్రారంభించె ఝంఝామరు
చ్చలితంబుల్ తరఁగల్, క్రమక్రమముగా సర్వంసహాచక్రమున్
గిళితంబుం బొనరింపకే విడుచునే? గీడెంచి మేలెంచికో
వలయున్ మంగళమున్ ఘటించుటకు నిన్ బ్రార్థింతుఁ గామే॥

మ॥ పలుబాముల్ వడనుండె దేశ మెటు లీపాకంబు వారింతువో
కలవో? లేవో? యటన్నసందియ మెదన్ గన్పట్టు, లేకున్నచో
నిలమెట్టుల్ నిలుచున్, రవీందులకు నాయీ తేజ మెట్లబ్బునం
చలమున్ బ్రశ్నము, లుంటివన్నదియె సిద్ధాంతమ్ము కామే॥

మ॥ యుగమర్యాదను బట్టిచూడ నెవ రుద్యోగించినన్ దేశ మి
వ్వగకం బాసి సుఖించుమార్గ మగుపింపంబోదు, నానాఁటికే
దిగులో గన్పడుచున్న, దెట్టు లిఁక నీ దీనత్వమాఁగున్, శుభం
బగుపట్టన్ భవదీయమైనదయనే ప్రార్థింతుఁ గామేశ్వరీ॥ ౨౧౦

మ॥ జరిగెన్ భారతయుద్ధ మయ్యది శతాంశంబేని యీనాఁటిసం
గరమం దుండదు, ఖండఖండముల కీకంగారు ప్రాఁకెన్ సుదు
స్తర మేరీతిని మార్పుచెందునో ? ప్రపంచంబెల్లఁ బీడించు ని
క్కఱి వెట్లాఁగునోకో? అయోమయముగాఁగన్పట్టుఁ గామేశ్వరీ॥

*

మ॥ గెలుపున్ గాంచియు నోడుమూఁడియును దుఃఖింపన్ మొదల్వెట్లుటే
ఫల మీయాజికి; నింటనొక్క రితరుల్ బాహ్యాంబునందుం బోరిన్
బలవింపన్ దొరకొండ్రు, దేశమున కీపైనేని కళ్యాణమున్
గలిగింపంగదవమ్మ! నీకిదె నమస్కారమ్ము కామేశ్వరీ॥ ౪౧౨

శా॥ యుద్ధం బాఁగినమీఁదఁగూడ సుఖమం చున్నట్లు లేదంచు నే
సిద్ధాంతమ్మొనరించి రీధర, కదే సిద్ధాంతమో? పాప మం
తిద్ధాత్రీసతి యేమిచేసికొనెనో? యీవేని గల్గించుకో
మాత్మద్ధత్య మ్మది యెట్టిదో? తెలియుఁగా కష్టంబ! కామేశ్వరీ॥

మ॥ దురహంకారము దుస్స్వభావము జగత్తుంబట్టి పీడించు, నె
వ్వారు రాజ్యంబుల నేల రీ ద్వితయమే పాలించు, నీవృత్తికి
న్నరకంబే శరణంబు, దీని యెడలన్ వ్యామోహమే నేఁటిసం
గరముంగూర్చిన, దద్ది గూఁరిచె మహోత్సాహంబు కామేశ్వరీ॥

మ॥ అపుడవ్వామనమూర్తి విక్రమముభూమ్యాకాశముల్ నిండి దూ
రిపులన్ గాతరులంబొనర్చె, నిపు డేరీ తాదృశుల్? రాజ్యమ
న్నపు డెప్డేనియు వీరభోజ్య, మటన్యాయాన్యాయముల్ సున్న, దు
ష్కపటం బూనక నెగ్గనే? హరికి నీకార్యంబు కామేశ్వరీ॥

మ॥ ఎవరో గైకొని యిప్పు డేలు ధర మాదే పూర్వ మిండంచు నేఁ
డవనీపాలకులైనవారి సమగిన్ వ్యాపించియున్నట్టివా
రవనిన్ దానిమొసంగ నెంచువరె? యేగై యుండ్రుగా కీసు, లే
కవి యీయీవికి సమ్మతించు నిది భిక్షారీతి కామేశ్వరీ॥ ౪౧౬

మ॥ నినుఁ గొల్వన్వలె, నిన్నుఁ బాడవలె, నిన్ సేవించి నీవల్ల నీ
జనికిన్ సార్థకతన్ గడింపవలె, నిస్సారంబు సంసారమం
చు నెఱుంగన్వలె, నట్టివానిబ్రదుకే శోభించు నన్యాన్ గణిం
చినచోఁ గైతకు నొప్పుగల్గదుసుమీ! శ్రీదేవి! కామేశ్వరీ॥

శా॥ పాపారణ్యకుఠారధారయగు నీపాదద్వయీభక్తియే
యాపత్తుంగనకుండ భక్తులను సర్వావస్థలందున్ సదా
కాపాడున్, లలితాసహస్రమిటు వక్కాణించు, నీవే కృపన్
బాపుల్ నెగ్గఁగఁ జూపియుంటి తరణోపాయంబు కామేశ్వరీ॥

మ॥ జననీగర్భమునుండి వచ్చినమొదల్ చావొందునందాఁక నే
మనుజుండేని యఘంబుసేయమి యసంభావ్యంబు, పాపమ్ములం
బొనరించున్, బొనరించుఁగాక యెపుడెప్డో నిన్ను ధ్యానించువాఁ
డనఘుండై భవదంఘ్రిసన్నిధిని సౌఖ్యంబందుఁ గామేశ్వరీ॥౮౧౯

శా॥. ఆధివ్యాధులతోడ బాధపడువాండ్రంబా! నిను న్వేఁడి యా
బాధన్ వాసికొనన్ యతింప, రిదియే భైషజ్యమం చెన్నియో
గాథల్ గన్పడెడిన్ బురాణములఁ, దద్గ్రంథమ్ములన్ జెప్పువా
రో ధర్మజ్ఞు లసత్యమాడెడి యయోగ్యుల్ గారు కామేశ్వరీ॥

మ॥ జనియించుం గొని సంసృతిన్ బడునెడన్ సారజ్ఞుఁడేయౌచు స
జ్జనుఁడేయౌచును బాపభీరువగుచున్ సత్యవ్రతుండై చరిం
చునుగాకయ్యదిగూడ నెవ్వనికో గూర్చున్ సేగి;యింకెట్టులో
మనుజన్మం డనఘుండుగా బ్రదుకు నమ్మార్గంబు కామేశ్వరీ॥

మ॥ పరమాసహ్యపుసంసృతిం బడి భవద్భక్తిన్ లవంబేని ఆ
మరణంబున్ గనకే జనిన్ గడపు దుర్మానుల్ శతం బున్నయి
త్రుటి జన్మించియు మూఢభక్తి నెటులో త్వత్పాదపద్మద్వయీ
స్మరణమ్మున్ బొనరించుచుంటిఁ దరియింపంజూడు కామేశ్వరీ॥

మ॥ పరమాజ్ఞానులకున్ ప్రపంచవిభుతాపాకంబు గల్పింతు వీ
శ్వరి! నీసత్తు నెఱుంగ కీయిల విపత్పాథోధిలో ముంచి, రు
ర్వరతాపంబునయందుమగ్గ, నెపుడో బాంబ్వభ్రనిర్ఘోషముల్
చెఱుపంగాఁ బనిలేదు, నేఁడె చెడియెన్ క్షీణించి కామేశ్వరీ॥

శా॥ యావల్లోకము యుద్ధపంకమునయం దాకంఠమున్ మున్గె, నిం
దేవాఁడున్ మిగులంగ లేఁ, డెటులొకో యీగోడుచల్లాఱుటల్?
నీవే వత్తువొ? భర్త నంపెదవొ? యీ నిర్వేదమూగంగ నో
దేవీ! శక్యముగాదు వేఱొకరికిన్ దిక్కీవె కామేశ్వరీ॥ ౨౫౨

శా॥ నీ నామ మ్మొకమాఱు తా నెఱిఁగిగానీ నేరకేగాని యే
దీనుం డాత్మఁ దలంచు వాఁ డనఘుఁడై దేదీప్యమానప్రభా
స్థానంబై యిహమం దటుండఁగఁ బరస్థానంబునంగూడ నెం
తేనిన్ శోభిలునంచుఁ బల్కిరి మునుల్ నిక్కంబు కామేశ్వరీ॥

శా॥ నే నే నేమము చేఁతగానిజడుఁడ న్నిన్ గొల్చి సర్వామయ
స్థానంబయ్యు సుఖించు టెందుల కగున్ దార్కొణ నాకన్న ని
ష్ఠానాస్తిక్యముగల్గు మానవులు విశ్వమ్మందు మృగ్యుల్ భవ
ద్ధ్యాన మ్మొంచుకతక్క నే నెఱుఁగ నే తంత్రమ్ము కామేశ్వరీ॥

మ॥ గురువుండన్వలె మంత్రతంత్రములకున్ గొండొక్కఁడీనాకు నీ
చరణంబే గురు, వింటివేల్పవని నిచ్చల్ నిన్ను ధ్యానించుటే
పరమార్థం బనుకొంటి నయ్యది శుభప్రాగ్భారముంగూర్చి నన్
గఱువల్ మెచ్చెడివానిఁ జేసి యశమున్ గల్పించెఁ గామేశ్వరీ॥

మ॥ * ఎదియో సిద్ధినిగోరి చేయుజపమేనీ దేశికుం డుండి ‘యి
య్యది యట్టుల్ మఱి యద్ది యిట్లని రహస్యార్థంబు బోధించి ది
ద్దఁదగు, న్నాయొనరించునట్టిది యెదో ధ్యానంబు సత్యవ్రతుం
డిది నా కిచ్చెను, దేశికుం డతఁడె నా కిప్పట్లఁ గామేశ్వరీ॥ ౨౫౬

మ॥ గురు వుండన్వలె వేదశాస్త్రములకున్ గూలంకషంబౌ మతి
స్ఫురణం బుండవలెన్ భవత్పదయుగాంభోజమ్ములన్నెమ్మదిన్
స్మరియింపన్ గురువేల? పూర్వజనిసంస్కారమ్మునన్ దాదృశా
దర మొం డబ్బినఁ జాలు, సంసృతి నదే దాఁటించుఁ గామేశ్వరీ॥

---

* సత్యవ్రతుని కథ దేవీభాగవతమునఁగలదు, చూ,

శా॥ రిక్కల్ వాయుపథమ్మున న్నిలిచెనే? పృథ్వీభరం బూనెనే
దిక్కుంభుల్? మఱి వాని కాదరు వదేదీ? సర్వసంభర్త వే
ఱొక్కం డుండెడినంచుఁదోఁచుమదిలో యోజించుచో వేదపుర
వాక్కుల్ దెల్పఁగనేల? భూతగణమే వాక్రుచ్చుఁ గామేశ్వరీ॥

మ॥ ప్రకృతిన్ జూచి "యి దెట్టు లుద్భవిలె? భూభాగంబు సంద్రమ్ము నీ
వికృతుల్ దేనివి? కామలోభములు నిర్వేదంబు మోదంబు దే
నికతానన్ ఘటియించుఁ? గర్మమున కేని కారణం బేది?" యం
చోకమాత్రేని గణించుచోఁ గలుగు నేదో జ్ఞప్తి కామేశ్వరీ॥

శా॥ శ్రీకిన్ జాపలతాగుణ మ్మొకటియే చెప్పన్ బురాణమ్ము, లే
నా కంజాలయ కింకనొక్కఁ డిట వ్యాఖ్యానింతు, నెవ్వాండు దు
ర్ధీకుండో, కణమేని యర్థి కిడఁడో, దీనుం గటాక్షింపఁడో,
ఆకంక్షోష్ముని యింట నుండు సతత మ్మాయమ్మ కామేశ్వరీ॥

శా॥ తా నెచ్చో సడు గుంచు నయ్యెడల విద్యాగంధ మంటంగనీ,
దేనోధీనములై నకృత్యములపై నిచ్చల్ రగుల్కొల్పు, దు
ర్మానిన్ జేయును లచ్చి; నూటి కెవఁడో మాన్యుండుగా నున్న న
వ్వానిన్ వీడఁగ నెంచు నాయమస్వభావం బిద్ది కామేశ్వరీ॥

మ॥ సుర యేలాటిదొ శ్రీయు నట్టిదియె, యెచ్చో నద్ది వర్తించు బల్
గరువం బయ్యెడ నుప్పతిల్లి తుదకున్ గంకోష్ముఁగామార్చు, నా
సిరిచే నుత్తమలోకముల్ గనిన సుశ్రీకుల్ గలా; రట్టి వా
రరయన్ మృగ్యులు, సత్త్వశక్తి యిటు లేలా మార్చుఁ గామే॥

మ॥ సిరికిన్ సాత్త్వికియన్న గౌరవ మెటుల్ చెల్లున్, దదంఘ్ర్యంబుజా
తరజం బంటినయిండ్ల నెల్లెడ రజస్సంపత్తి గన్పట్టు, నే
సరసత్వంబాకో? వాగ్వధూటిని రజస్సంసక్తగా నిర్వచిం
చిరి విజ్ఞుల్; పరికింప సాత్త్వికము తచ్చిహ్నంబు కామేశ్వరీ॥

శా॥ నీ కేతత్త్రితయమ్మునం దొకటియున్ లేకున్న దూరాక్షసా
నీకమ్మున్ వధియించుపొంటెఁ దమమున్ జేకొంటచే దానినే
నీకున్ సాజముగా వచించి రది మన్నింపంగరా దంబ! సు
శ్లోకుల్ నిర్గుణవంచుఁ జెప్పిరి నినున్ శోధించి కామేశ్వరీ॥౪౩౭

మ॥ ఎవనిన్ భారతి గారవించునో అతం డెందుండు నాయింటిలోఁ
గవనంబో, మఱిగానమో, యుభయమో కైవారముల్ సేయుచు
న్నవనీహారసదృక్షమాయశము సంధానించి యద్దేవి దే
హావిలాసంబు నటింపఁజేయు టిది ప్రత్యక్షంబ కామేశ్వరీ॥

మ॥ కవనంబున్ మఱి గాన మీయుభయమున్ గా కన్యపుస్తమ్ము లే
వ్యవహారమ్మునొ బోధసేయు నవి "బీర్వా"లెన్ని నిండించినన్
ద్రవిణంబిచ్చునుగాక వాణి యచట న్నాట్యంబుగావింప ది
య్యవియే విద్యలు, కైత యీద్వయమునం దాఢ్యంబు కామే॥

శా॥ న్యాయస్థానపుఁ బీఠ మెక్కి సకలాన్యాయమ్ములన్ జేసి యీ
కాయమ్మున్ సతమంచు నెంచికొని.రొక్కమ్మెంతొ యార్జించుఁగా
కాయయ్యం గని రోయు నీ జగము, విద్యన్ నేర్చికొన్నందుకీ
రోయంగాఁబడు టే ఫలంబె? యిది దుర్యోగంబు కామేశ్వరీ॥

శా॥ "లంచంబే యెఱుఁగం డితండు ధనమున్ లక్షింపఁ డత్యుత్తముం
డంచుం బేర్గణియించు నొక్కఘనుఁడయ్యాఢ్యుండు తత్కీర్తితో
మంచం బెక్కక లక్షద్రవ్య మొకటేమా ర్కన్నుగుట్టంగ లో
భించు, నోములు నూఱు వోయి చెడెడిన్ బే రప్డు కామేశ్వరీ॥

శా॥ జారుల్ చోరులులోనుగాఁ గలుగుదుర్జాతుల్ శతం బుండ్రుగా
కేరున్ లంచముపట్టుపెద్దలబలెన్ బృథ్వీమహాదేవికిన్
భారంబై వెతగొల్పు, రీఘనులు విద్వచ్ఛ్రేణిలోఁ జేరియుం
భూరిన్ మేసెద, రెట్లు వీరి జననంబున్ మెత్తుఁ గామేశ్వరీ॥

మ॥ కవులుం బండితులుం బ్రతిగ్రహణముల్ గావింతు రాకిచ్చువా
రెవరుం గన్పడ, రట్టి లాభములు నీ రెట్లాచరింపంగలా?
రవనీపాలనియుక్తులే తగుదు రాయా లాభముల్ గూర్ప, న
ట్లవురుం వీరలు పూరిమేయు నటు సంప్రాప్తించుం గామేశ్వరీ॥

శా॥ జంతుప్రాణములన్ బలింగొనుచు నశ్రాంతమ్ము జీవించు దు
స్స్వాంతుల్ గూడ శిరమ్ము నెత్తికొనంగావచ్చుంగటా! లంచగాం
డ్రింతేవాసులకన్న నీచు, లలవా రార్జించుద్రవ్యంబు కా
సంతే నాంగదటం చెఱింగియును వా రార్జింతు రీ కామేశ్వరీ॥

మ॥ కరణంబాది దివానుదన్క నిదియేకా జీవనోపాధి కా
మరణంబుం బొనరించువ్యాపృతి, యధర్మంబయ్యు నీలంచ మె
వ్వరొ తక్కంగ యికొంద్రుసర్వులుం, గవిత్వంబుం మతిం గానముం
దిరిపం బెత్తునుగాక ధన్యములగుం దీవింపు కామేశ్వరీ॥ ౨౨౨

మ॥ ప్రతివృత్తిం గల వేవియో దొసంగు, లేవ్యాపారముం జేయ కే
మతిమంతుండును నెగ్గడంచు నెఱుంగు న్మన్మానసం, బీయస
త్కృతిలోనున్న యపాత్రతం గుఱిచియే యే నింతచింతింతు, ని
ష్కృతితుల్ భూమికి భారభూతులని మద్భావంబు కామేశ్వరీ॥

మ॥ ధనవాంఛం విడువంగ లేఁడుకద విద్వాంసుండుగానీ మహా
ఘనుఁ డేగాని విరాగిగాని యెవఁ డేగానీ యెదో లంచముం
గొను నేమంత యఘంబటన్న, నిది యే క్రూరుండు పాటించు వా
నిని స్వాంతమ్ము త్యజించిపోవునెటకో నీతొంచుం గామేశ్వరీ॥

మ॥ ఎపు డేదో రుజ పీడవెట్టఁగను న న్నెన్నాళ్ళిటుల్ మన్తు, నీ
కృపకుం బాత్రుఁడనై వెతంగుడువ నీ కేకీర్తి? నీ గాథలం
జపియింపంగల స్వాస్థ్యమే నొసఁగి నం సాఁకంగ లేవమ్మ? యే
యుపకార మ్మిటువంటి యాయువులు సేయుం దల్లి? కామేశ్వరీ॥

మ॥ ఒక బిల్వంబో? యొకింత కుంకుమమొ? నీకొక్కప్పు డర్పించుచో
సకలవ్యాధులు నాధులున్ సురిఁగి విశ్వస్తుత్యమౌ కీర్తితో
నకలంకంబగు సంపదల్ నెగడునం చన్నారు మౌనీంద్రు, లెం
దు కుపేక్షించెదు నన్ను, నీ కరుణ చేఁ దోఁగింపు కామేశ్వరీ॥

మ॥ ధన మార్జించుట, సంతతిన్ గనుట, విద్వత్తన్ విజృంభించి భూ
జనమాన్యత్వము గాంచు టీసకలమున్ జ్ఞానైకదృష్టిన్ వివే
చనగావించిన నాత్మకుం గలుగుస్వేచ్ఛన్ ద్రుంచుకొం టేయగున్
గనియున్ గానరు, విజ్ఞులుం బడుదు రీ గాలానఁ గామేశ్వరీ॥

మ॥ ప్రతివస్తుప్రతతిన్ జతుర్గుణితద్రవ్యంబిచ్చి కొన్గోలు ప
ద్ధతిలో క్షామము హెచ్చెఁ, బండెడిని గేదారంబు లేలాభ? మీ
క్షితికిన్ క్షామపుఁబీడ తగ్గదు, స్వదేశీయుల్ వణిక్కుల్ దురా
గతమున్ గానక పెంపుచేసెద రిటుల్ క్షామంబు కామేశ్వరీ॥

శా॥ ఏదో తైలముతోడ దీపములు ము న్నెట్లో వెలింగెన్, జగం
బేదో యన్నము మెక్కె, మేనిబలమం దేలోపమున్ లేక యుం
కే దైన్యమ్మునుగూడ లేక బ్రదికెన్, హీనాతిహీనత్వ మి
ట్టీదేశమ్మును గ్రుంగఁదీసె నెటులో యీమీఁదఁ గామేశ్వరీ॥

శా॥ కాఫీతోఁ జెడెఁ గొంత దేహబల, మింకన్ శేషమంచున్నచోఁ
'టీ' పాడుంబొనరించె, బాల్యముననే "టీకాల" నిర్బంధ, మిం
కాపై బోలెఁడు దుష్టముల్ వ్యసనముల్ వ్యాపించె దేశాన, నే
రాఁపన్ జాలుదు రీమహావ్యసనదుర్వ్యాసక్తి కామేశ్వరీ॥ ౨౫౨

శా॥ స్నానంబుండదు కాళ్లునే న్గడుగ రాసాయంబు మంచుండు దే
శానన్ వారిది యెవ్వ రందురు దురాచారంబటంచున్; మఱిం
కానారీమణు లా నరోత్తములు మా కద్దంబుచూపించువా
రైనా, రెంతటి దుర్విపాక మిది సహ్యంబౌనె? కామేశ్వరీ॥

మ॥ పసికుఱ్ఱల్ బడి కంపుచో శ్వపచకోపాధ్యాయుఁ డౌదుం బడిన్
దోసఁగుల్ బోలెఁడు 'టీచరీ' పదవి కాదోసమ్ము లే లేనిచోఁ
బోసఁగుంబా టుదయింపదిట్లు చెడియెంబో విద్య యీముప్పు 'కాం
గ్రెసు' వార్దెచ్చి రెటుల్ నివార్యమగు నీ కీడిప్డు కామేశ్వరీ॥

మ॥ మఱియూదల్ చెడునన్న యంతవఱ కేమాన్యుల్ ఋషుల్ వ్రాసియుం
చిరి, యి ప్డావివరంబు బోధపడె, నాఁ స్తికంబ సర్వానర్ధ
గుఱు త్తై రాజ్యము సేయుచున్నది, యనేకుల్ చేయిపై కెత్తు టే
శరణం బన్నిటి, కద్దియే జగతికిన్ శాస్త్రంబు కామేశ్వరీ॥ ౨౫౪

శా॥ మాలం డ్రొజ్జగనుంటకన్నను గడుం బ్రాముఖ్య మర్పించి రే
శాలన్ మాలలకుట్టఁ దుండఁ దది నిష్కాస్యంబుగాఁ జెప్పచున్
రూ లేర్పర్చుక తాన 'మాస్టరులు' 'రారో' మాబడి న్నిల్ప నం
చోలిన్ మాలల వేఁడఁగావలసె నయ్యో! పీడ కామేశ్వరీ॥

మ॥ ధనమన్నన్ దృణమట్లు చూచుసలవిద్వాంసుండె కాలాంతరం
బునఁ బ్రాణమ్మునకన్న హెచ్చుగ ధనమ్ముంజూచు గేహమ్మునన్
దనయుల్ మన్మలు గల్గుగేస్తు ధనమే దైవం బనున్, జోగికా
ధనముం బూరియు నొక్కటే, యిదియెతత్త్వంబు కామేశ్వరీ॥

మ॥ తల బోడింబొనరించికొన్న యతియున్ దవ్యంబు నాసించుచోఁ
దలఁ పవ్వానికి బోడి గాదనుటయే తథ్యమ్ము, సంసారమే
వలపించున్ ధనముం, దదన్యునకుఁ దద్వాంఛోదయం బెన్నఁడుం
గలుగంగూడదు, కల్గుచో నది పురాకర్మంబు కామేశ్వరీ॥ ౨౫౭

మ॥ ఇపుడో శేషా యటన్న వృద్ధులకు నీహేయంపులోభంబు వ
చ్చిపడున్, వారల కస్తిఁ జూచి పరులిస్సీయంచు మాపింతురి, వా
రి పరీతాపము స్వార్థమైనయెడ వారిన్ దూఱఁగావచ్చు, గా
దు పరార్థం, బిది సంస్కృతిస్థ మగు దుర్దోషంబు కామేశ్వరీ॥

మ॥ ఎవఁడో యొక్కరుఁ డేవమూని చనుఁగా కీఘోరసంసారమం
దవనీచక్రము సర్వ మిందుఁ బడి పెల్లావృత్తిపాలౌఁ, బున
ర్భవమేగాంచనివారు మృగ్యు, లది సంప్రాప్తించియేతీరుఁ, ద
ద్భవపున్ బాగునకై యతింపవలె వృద్ధప్రాణి కామేశ్వరీ ॥

మ॥ తన కున్నంతటిలోన దానము, భవద్ధ్యానమ్ము, దీనావన
మ్ము, ననాసక్తి, యధర్మవర్తనయెడన్ ముమ్మాటికిన్ ద్వేష మీ
గొనముల్ గల్గినఁ జాలు వచ్చుజనికిన్ గొంతేని శ్రేయంబుగాం
చనువచ్చున్ మనుజుండు మోక్షమది దుస్సాధంబు కామేశ్వరీ॥

శా॥ ఈమాత్రినకుఁగూడ నోఁచనిజనంబే నూటికి న్నూఱుగా
భూమిన్గన్పడు, మోక్షముం గనఁగ నమ్ముమ్మార్తులుంగారటం
చేమేమో నిగమాంతముల్ పలుకున స్వర్గానికిన్ లభ్యమా?
సామర్థ్యానకు మించుదాని కెగురన్ శక్యంబె? కామేశ్వరీ॥

మ॥ ధనలోభ మ్మొకఁ డంతరింపవలె విద్వత్తాఫలమ్మై జనుం
డనయమ్మం బరమార్థతత్పరతమై నాయుష్యము న్నెట్టి;దా
నిని రిక్తుల్ విడనాడనేర్తురు ధను ల్నేరంగఁబో ర్వీడ;దు
ర్ధనికత్వమ్మునకన్న నిర్ధనతయే ధన్యమ్ము కామేశ్వరీ॥ ౨౬౩

శా॥ ఏ యుద్ధమ్మునయందొ చచ్చిన జనంబే పుణ్యవంతమ్ము, వ్య
ర్థాయుష్కుంబయి చావకే మిగులు సర్వప్రాణివర్గంబు ని
శ్శ్రేయస్కం, బెటు జీవయాత్రగడపున్? శ్రీ వోయె, మృత్యొక్కటే
యీ యుద్ధమ్మున పోక నిల్చెడి ధనం, బేమందు? కామేశ్వరీ॥

మ॥ పరమాత్మాంశు శరీరధారియయి జీవత్వమ్మునం బేర్చి సం
సరణమ్మం బొనరించునంచుఁ బలుకన్ ఛందశ్శిరస్సుల్, భయం
కరమౌ సంసృతిపంకమందుఁ బడ నే కర్మంబొ యవ్వాని? కీ
నరక మ్మా పరమాత్మ కేటి కనుచు న్నాపరీక్ష కామేశ్వరీ॥

శా॥ ఏ కర్మమ్ములు లేనివాఁడుగద యయ్యాశానుఁ, డేకర్మము
ల్లేకే కల్గదు జన్మ మండ్రు, మఱి యేలీలన్ బొసంగెన్ జనుః
పాకం,బీవిషయం బెఱుంగుటకునై పాండిత్యముల్ చాల వెం
తో కొంతుండవలెన్ విశేష,మది యెంతోయుండుఁగామేశ్వరీ॥

మ॥ సెలవే నీవలె,నిల్పఁగాఁదలఁచుచోఁ జే వించుకం తేని యీా
వలయు,న్నీదయ నెన్నిసార్లో యిటునేఁ బ్రార్థించితిన్, బెండుకుం
దులయీ మేన్ భరియించుటెట్లని మదిందోఁపంగఁబోదొక్కొ? నా
తలమే కాలము నెట్టఁ? జేవసయి నిన్ ధ్యానింతుఁ గామేశ్వరీ॥

మ॥ తగుపాత్రమ్ము తటస్థమైనపుడు దాతల్ రిక్తహస్తమ్ము చూ
పఁగ లే, రీ వటువంటివారలకు ప్రీత్యం బేటికో పుష్కల
మ్ముగ నీ వంటకొ ? 'అస్తికోక్తముల 'లోఁబొమ్మంచు నర్థిన్ హతా
శుఁగ నంపించు టొకొకం.., ఏమి నెటు వైచుకా దాత? కామేశ్వరీ॥

మ॥ ధనికుల్ సర్వులు దాతలే యగుసెనేఁ దారిద్ర్యమే లేదు కా
వున నే లోభము నంటఁగట్టితివి, సత్పుణ్యాన స్వర్లోకమం
దున సమ్మర్దము చెప్ప,నింద్రుఁ డెలమి "మ్యాసెన్సు" వారించునీ
కనయమ్ము న్వినయమ్ము చూపఁదగువాఁ డౌఁగాక కామేశ్వరీ॥

శా॥ వేదశ్రోత్రియులన్ బదింబదిగ నావృత్తు ల్వచించెన్, గృహ
స్థై దైవాఱుట సంతు విస్తరిలె, నయ్యార్యుండు భిక్షాటనం
డీదేశమ్మున సత్రిపాత్రులకు దాతృత్వమ్ము చూపం డెవం
డో దేవి! యిఁక వేదశాస్త్రముల కాయు స్సేది? కామేశ్వరీ॥

మ॥ కొమరున్ వేదవిదున్ బొనర్చుటకు నకార్యాలంకషం బిష్ఠసా
మములం జెప్పుచు వచ్చె నన్నుఁ గనఁగా,స్మార్తమ్ము కంఠస్థ మా
శ్రిమకుం దగ్గఫలమ్ము గన్పడదు దుష్కాలమ్ము దాపయ్యె శ్రౌ
తము స్మార్తమ్మును బైపయింగలవె విద్యామూర్తి కామేశ్వరీ॥

మ॥ ఎవరో పెండిలులన్ సదస్యము లటం చివ్వారలం బిల్చి గా
రవపూర్వమ్ముగ నిచ్చువా రెదియొ పూర్వంబు, బిడ్డ ఋ ష్టీకరా
త్రి వివాహమ్ములు రద్దుచేసె, సకలశ్రీయస్సు లీరీతిగా
నవనిన్ రూపతు నెల్లుగా బ్రిదుకు బ్రాహ్మణ్యంబు కామేశ్వరీ॥

మ॥ భవకాలానలదహ్యమానమగు జీవవ్రాతముల్ బ్రోవ నీ
స్తవ మొండే శరణమ్ముగా నొడివెడిన్ దత్త్వజ్ఞసిద్ధాంతముల్
శివసంధాయిని పూర్వజన్మకృత మీ శ్రీయస్సు నా కిచ్చె నా
కవన మ్మన్నివిధాల నా కవనమే యాయెంగాక కామేశ్వరీ॥౪౭౩

మ॥ చదువుల్ సందెయుఁ దెల్వితేటలు భవత్సాహాయ్యమర్పించె డె
బ్బదిమూఁడిప్పుడు బుద్ధియున్నది, నినుం బ్రార్థించు సచ్చింతతో
నదనేగించుట మేలొ, సంసరణపుణ్యవ్యాప్తిన్ మదిన్ జొన్పి స్వః
పదనిశ్రేణిక చూచికోమి తెలియదో? వాక్రువ్వ కామేశ్వరీ॥

శా॥ కాయంబూడ్చిన నొంటుకాయము జలూకాన్యాయతస్స్వీకృత పూ
ర్వాన్యాయించుచు నిగ్గిసాంటి పిసాపిమయు, ఘనకోటి వాంచుకోఁ
గా యత్నింపఁగ వానికి నిమ్మకటితకచ్చన్ డక్కి, ప్రాప్తియమ్మతే
నాయమ్ముం బోసటింప, నే నెటుఁగియో చర్చింతుఁ గామేశ్వరీ॥

మ॥ మనుమిందుం దెమలమ్ము పల్లింపఁగను చూపన్ మూర్ఖంబు బంగండునం
దనులం గూర్చిరొకో సమ్మలంగ జిచియా తాపగ్నియుంబందుటే
కనుపట్టెన్ బరిసౌఖ్యమేమి యొసగింగా నేర్చు వ్యాపారమ్? ని
న్ననయంబున్ స్మరియించుటే పరసుఖం బర్పింపుఁ గామేశ్వరీ॥

శా॥ సంతుం గాంచనిపూర్వ పుణ్యముగ నే సంతాప, మద్దానికిన్
సంతాన మ్ముదయించుచుపిమ్మటనె యీ సంసార తాపత్రియం
బంతుంబొంతును లేకయున్నయది, నా యజ్ఞానము న్నిక నే
స్వాంతమ్మం దనిఁగించి చెప్పితి రహస్యం బేల కామేశ్వరీ॥

శా॥ కామక్రోధములాదియైన యరిషట్కమ్మందు లోభ మ్మొకం
డే మిత్రమ్మగు వృద్ధపట్టుఁ, గ్రుధకో, వృద్ధుండు తావిచ్చుఁగా
నీ మన్నింపరు వానికోప మెవరు, న్నెమమ్ముగా లోభమే
సామాన్యమ్మగ వృద్ధు వీడ,దది వాస్తవ్యంబు కామేశ్వరీ॥

మ॥ తతి నూఱేబడు లెక్కఁడుక్క ధనము చేతం గల్గుచోఁగాని దా
నతపస్సిద్ధి ఘటింపనేరదు ; మనోనైర్మల్యమోహ యోగసం
తతులన్ గల్గెడి సంద్రముగాని అది సందిగ్ధంబు; నీనాఁడుసం
స్కృతియే సంస్కృతిపాటి మేను కలిగెన్ "మేల్ రైలు" కామేశ్వరీ

శా॥ అన్యోన్యాయయము గాన్పి [illegible] సద్బుద్ధివ్యాహార, సోదర్యముల్
[illegible] లు [illegible] [illegible] ని
[illegible] ముద్రింపుమ్ము [illegible]
[illegible] [illegible] కామేశ్వరీ॥

శా॥ [illegible]
[illegible] సద్గతి
[illegible] పుంగవ్యముల్
ఛీ! ఛీ! భారతదేశ మెట్లు చెడెనో శీలింపు కామేశ్వరీ॥ ౨౮౧

శా॥ నీతోఁ పాటుగఁ బూజ నాకు జరిగె, న్నీ పేర్మికల్మిన్ జగ
న్నేతల్ గౌరవమాచరించి, రెటనేని న్లేదు లోపంబు, ప్ర
ఖ్యాతింగూర్చిలి శేష మిట్టులె చనంగా నిన్నుఁ బ్రార్థింతు, నే
యూహింక మ్మడఁగింపనేరదు త్వదీయాశీస్సు కామేశ్వరీ॥

మ॥ ఎవియు న్నచ్చని నన్ను సంస్కృతిని నీ వేమంచుబంధించితో?
కవిగాఁ జేసితి, చాలు నెందులకయో గార్హస్థ్యమందుంచుచుంటిం
దు వివేకుల్ క్షణమైన నుండ రిది యేదో వైదు; లే దంబ! యిం
దవలోకించిన నేది గూడ హృదయాహ్లాదంబు కామేశ్వరీ॥

శా॥ దారప్రేమను లోఁగి యిందు దిగి సంతానమ్ము నార్జించి సం
సారం బక్కటతనన్ బలంపడుటచే సంతోషముంగాంచి య
వ్వారిన్ బెంచుటకై ధనార్జనకుఁగా వాణీమహాదేవి చే
హారిన్ బోలె వ్యయించునట్టినికి సౌఖ్యం బేది? కామేశ్వరీ॥

మ॥ కొమరుల్ గల్గిన [illegible] లుద్భవిలినన్ గో[illegible]కోట్లైన ద్రి
వ్యమున్ శోకం దు[illegible] గ [illegible] విద్యావ్యాప్తి యాత్మీయవం
శమునం దుండినఁ [illegible] దృష్టి [illegible] గన్పట్టఁబో
దుమ! నీభక్తుఁడ [illegible] నీవు నుగ్రహింపు కామేశ్వరీ!

మ॥ జననీ! గేహమునందు నీవగుననుచున్ సర్వోదగ్ర శ
క్తిని దర్శించితి దేహమందున, [illegible] దేవీప్రణామమ్ముగా
నినుఁ బూజించుట గాంచి [illegible] కూర్చుచున్నావు, వృ
[illegible] కామేశ్వరీ॥

మ॥ [illegible] ! [illegible]
[illegible] విధి [illegible]
[illegible] సౌభాగ్యముగా [illegible]
[illegible] కామేశ్వరీ॥

మ॥ ప్రతిసంవత్సరము న్మహాంబు సలుపన్ బాపాత్ములల్ గూడ దు
ర్గతికిన్ దూరగులై జని న్వడి మహారాజన్యజన్యత్వసం
గతులై వాజిరథద్విపోద్భటభటగ్రామంబు సేవించు న
న్నతికై కొందు రటంచుఁ జాటెడిఁ బురాణశ్రేణి కామేశ్వరీ॥

మ॥ వ్రత మట్టుల్ బొనరింపఁజాలని దరిద్రాళుల్ భవత్పూజనం
బితరుల్ చేసెడిదేని చూచునెడ నాయుష్యున్నె ముంబట్టి దు
ర్గతికిన్ దూరగులౌదు రౌ, దవలఁ బారావారపుత్రీసమం-
చితదృష్టిర్తికి వారి గేహములలోఁ జెల్లాడుఁ గామేశ్వరీ॥ రతా

మ॥ కొమరుల్ తండ్రికి నుత్తమంపుగతిఁ గైకోఁ జేయు రంగ్మట లో
కమునం దున్నను వక్రమార్గ మది, దుఃఖప్రాయమౌ సంసృతిక్
శ్రమమే గాని శమమ్ము సున్న, యెటులో సాధించి నీనామమం
త్రము దాసక్ [illegible] గాపలయు విద్యాసంపు కామేశ్వరీ॥

మ॥ కఅసె తెంచెను, నీమహాజనపమున్ గల్పించి కోయుఞ్యయున్
శరభాస్వాసు [illegible] సలుపు [illegible] మహే
శ్వరి! నీకుక్ గలిగించుగాక మునమున్ జ్ఞానంబు శాంతించి యు
ర్వరకున్ భద్రమొసంగుగాక యిదియే ప్రార్థ్యంబు కామేశ్వరీ॥

మ॥ ప్రతియేటు న్ననవరాత్రికాలమున నీ భక్తవ్రజుం డిట్లు సే
యుతఁ సంతర్పణముల్, గనుంగొని జగమ్ముల్ సంతసించుచు తన్
మతిమంతుల్ [illegible] నీకృపన్ మన్నించి కావించి ధ
న్యత [illegible] గాక నీకరుణ న్వర్ధిల్లి కామేశ్వరీ॥ ౮౯-౧

మ॥ [illegible] కామేశ్వరీ
[illegible] మహిమంగ, [illegible] చిత్తము [illegible]
[illegible] భక్తుడు [illegible] ద్ధృ
ష్టి [illegible] భక్తుల [illegible] కామేశ్వరీ॥

మ॥ భవదీయమ్ము గుపూజఁ జూపితి, భవత్ప్రాదనాథ్యమ్మునన్
జవిజూపించితి, వెందఱో బుధులకున్ సాంగత్యముం గూర్చి తో
శివసంధాయని! నీ కృపాకలనచే శ్రీమన్నయం గంటి, నా
కవినాథావముగా భవత్స్మరణ లభ్యంబౌతఁ గామేశ్వరీ॥ ౮౯-3

శా॥ ప్రారబ్ధమ్ములు డుల్లు, సంపదలు సంప్రాప్తించుఁ, దాపత్రయం
బాఱున్ బేరనునూరు లేక, శుభముల్ వ్యాపించు, సౌఖ్యంబు వి
స్తారంబౌ భవదీయశీతలకృపాసారప్రసారంబు చే
కూరన్ సర్వము భద్రమౌనని యెఱుంగున్ వీఁడు కామేశ్వరీ॥

మ॥ పలువోసమ్ముల కాలవాల మగుచు న్వర్తిల్లు నీలోకమం
దిల సర్వత్ర సమీక మేర్పడుటచే నెన్నెన్నియో క్రొత్త చి
క్కులు మొలెక్కెత్తె,గృహస్థులన్ మనుచుదిక్కున్ మొక్కగన్పట్టదీ
ప్రళయంబాఁగి జగత్తుఁ బ్రోవుమని నిం ప్రార్థింతుఁ గామేశ్వరీ॥

మ॥ నిరు డుంటిన్ బెజవాడలో నెలలు రెండేకాక పక్షమ్ముకం,
డరుదేరంగల శక్తి లేకయుఁ ద్వదీయార్చన్ గన న్వచ్చి యీ
పురి మాసమ్మును బక్షమున్ గడచినన్ బో లేకయున్నాఁడ నీ
గిరి నెక్కందగు శక్తి లేదు మదిలోఁ గీర్తింతుఁ గామేశ్వరీ॥

మ॥ గిరి నిన్నెక్కి దరిసింపకుండినను భక్తి న్నిన్నుఁ బూజించు
శరభారాధ్యుని యింటఁ గాంచి మదిలో సంతోషమందెంచి నీ
చరణారాధన కంగమౌ సభలలో సంగీతసాహిత్యముల్
పరిశీలించితి నింతకన్నఁ గలదే భాగ్యంబు కామేశ్వరీ॥ ౯౭

శా॥ ఏవో ధర్మములాచరించి అపునర్వృత్తస్థితిన్ గాంచిరో
తీ్రయుక్తుల్ సృష్టులాసమస్తమును దుశ్చేతస్కులౌ వారిచే
మాయమ్మా యెటంచెఱింగియును నామ్నాయజ్ఞులీగాఁడునున్
జేయన్మానరు,మానికో నెది పరశ్రేయస్సు కామేశ్వరీ॥

శా॥ "ఏగ నే" ననుకొన్న యీసభకె న న్నేగించుచున్నావు,స
ర్వాగోమూల మసత్యమం చెఱిఁగి న న్నాడించినట్లయ్యె నీ
రాగంబో యిదమిత్థమంచుఁ దెలియన్ రాదమ్మ, నన్నేచు దూ
రోగం బాఁగవు త్రిప్పుచుందు శమ మారోపించి కామేశ్వరీ॥

మ॥ శనివే తెంచి పదేఁడులాయె, జయపూర్ణమ్మాట్టురమ్మన్నఁగో
రిన రాలే ననిపించి పంపితి, వటే రేచర్లగోత్రుండు ర
మ్మన గంగాధర రామరావు మదరా సాప్రోలికిం బంపి, తే
నన్నృతంబాడిన యట్టులయ్యె నిది నీయాశీస్సు కామేశ్వరీ॥ ౧౦౦

మ॥ సభలో నాకు నుపన్యసింపఁగలవాక్చాతుర్యముం జూడ ని
ష్ఠు భరంబై కనుపట్టుచున్నయది, గ్రామోఫోను చందాన వా
గ్విభవంబే నగుపట్టి నిందనుక నిర్వేలంబుగా, నిప్పు డా
ప్రభ కాయాసము మూఁడె నేమి గతి?సంబాళింపు కామేశ్వరీ॥

మ॥ గతమయ్యెన్ వయ సిట్లు చాలవఱ కే కంగారు లేకుండ,దు
ర్గతికిన్ దూరగుఁజేసి ప్రోచితివి, నీకారుణ్యము న్నమ్మి జీ
వితము న్నెట్లొ భక్తులం బ్రోకపుఁడన్, వేధింపనీకమ్మ! యే
వెతలు న్నన్నిఁక,నీక యానలు లివే వేవేలు కామేశ్వరీ॥౫౦౨

మ॥ మనుమకండన్ బయిపెచ్చు రుగ్ణుఁడ నినుఁగా ముక్తిప్రదా వేఁడ కి
య్యదనన్ దేనినొ కోరి వేఁడు టుపహాస్యంబె యగున్, బ్రీత్రి
మ్మది యావశ్యక మెందు కేనియును నిన్నే నమ్మి నే నుంటి,ద్వ
త్పదముల్ నమ్మి చెడం డెనండనుచు మద్భావంబు కామేశ్వరీ॥

మ॥ భగవద్భక్తుల కేని యాపదలు సంప్రాప్తించుఁ, బ్రాప్తించుఁగా
క గజేంద్రాదుల యాపదల్ వలెనె సుక్కింపేతు రీవో మఱి
న్నగసంవాసియొ లేక తద్ధరుఁడో నీనామంబు సర్వాపయా
పగ, మీామర్మ మెఱింగియే తలఁతు నేఁ బల్మాఱుఁ గామేశ్వరీ॥

మ॥ ఒక రుద్రాక్షను దెచ్చి నా కొసఁగె విప్రోత్తంసుఁడొక్కండు నేఁ
టికి వారాసకు మున్ను స్వప్నమున; నాఁడే శ్రీ ంచె నేనో మహా
సుకృతం బబ్బెడి నంచు వెంబడిగ సుశ్లోకంబు స్తాంపం బిటుల్
ప్రకటింపన్వలెనంచు నచ్చె గవిమూ భద్రయ్య కామేశ్వరీ॥

మ॥ శివనామస్మరణమ్ముకన్న జనికిన్ శ్రేయమ్ము లే దెందు; నే
'నవుఁగా' దంచన లే? విఘ్నపతి నీ కంబా! కుమారుండు, ద్రా
క్షవు సోదర్యుఁడు, మీాపురాణ మిది, భాగ్యం బిట్లు తానై వరిం
చె, విరించాభుఁడు వీరభద్రయ యశశ్శ్రీఁ గాంచుఁ గామేశ్వరీ॥

మ॥ అతఁడుం దాఁ గవియయ్యె నెందులకొ నన్నర్థించె, నీచేతఁ బ్రే
రితుఁడై యుండెడినేమొ? లేనియెడ నీవృద్ధు న్మది న్నమ్మి యే
కత మీ నా దరి కెట్లు వచ్చు? నిది సత్కార్యంబు నీపేర్మి యీ
యితికర్తవ్యము నెగ్గఁ జేయవలె నే నెవ్వండఁ గామేశ్వరీ॥ ౫౦౮

శా॥ దేవీభాగవతంబు నీదుబలమే దిద్దించె నాచేత, నా
ధీవైశద్యము గా దెఱుంగుదును నీదే శక్తి సర్వమ్ము; త్వ
త్సేవాతత్పరు లింగధారిసుకవిన్ శ్రీవీరభద్రయ్య సం
భావింపందగునంచు నిందు దిగితిన్ మన్నింపు కామేశ్వరీ॥

శా॥ స్కాందంబున్ దెలుఁగించు భద్రయ శివాకారుండు ప్రేరేప నీ
యందున్ భారము వెట్టి యాశువుగ నేఁ బ్రారంభమున్ జేసి సూ
రీందుల్ మెచ్చఁగ మాసమాత్రమున నాయీయూరనీభర్తకున్
విందున్ జేసితి మల్లికార్జునునకున్ విన్పింతుఁ గామేశ్వరీ॥ ౫౦౯

మ॥ జననీ! యీపొరుగూరియందు మన భసత్సాహాయ్యమున్నమ్మి మ
న్మనికిన్ గోష్ఠుకు నగ్గఁ బెండిలియు సామర్థ్యమ్ము లేకుండియున్
వెనుకం జేయక చేయఁబూనితిఁ; గృప న్వీక్షించి యీభద్రముల్
జనసుత్యంబగున ట్లొనర్పుటయె నీ సాయంబు కామేశ్వరీ॥ ౫౧౦

మ॥ అరసె న్వీఁడు ధనమ్ముఁ గూడ నిడు, దష్టైశ్వర్యముల్ నీ మగం
డఱిచేతం గలవాఁడు, పుట్టినిలహో! హైమాద్రి, నీ భర్తకీ
వెఱఁగింపంబని లే దొసంగెదవు కేనే కోంకెదన్ గోర; నె
వ్వారో సంపూర్తిగ నిచ్చిరీ వాసగుమీ భద్రంబు కామేశ్వరీ॥

మ॥ శరభారాధ్యుఁడు కోటయారాధ్యుఁడు ప్రకాశం బల్లఁ జుగ్గంటి చుం
డురి శ్రీ వేంకటరెడ్డి భద్రియయు వీ రున్నారు; నేఁ గోరుచో
మఱియున్ గొందఱు నుండి రేమిపని కంబా? చాలు నీవుంటి 'దే
వురుగొ' ట్టందురు వార్ధకమ్మున నిటుల్ పోనిమ్ము కామేశ్వరీ॥

మ॥ మనుజుం డున్నది పుష్టిగాఁ దలఁచెడిన్, బశ్వాదికంబో కడున్
దినుచే పుష్టిగ నెంచు నీ వెఱుఁగవే? దీనత్వమొందున్న యొ
క్కనిఁ గాసిమ్మని యుండికూడ నడుగంగాఁబోవుచో? లేనినాఁ
డనినన్ దప్పనిదే; అనామయతకై ప్రార్థింతుఁ గామేశ్వరీ॥

మ॥ అనుకొన్నట్టు సమస్తముం జరిగె, నీయవ్యాజకారుణ్యమే
మని వర్ణింతు? శరీరపాటవము శూన్యంబైన నాచేత నీ
ఘనమౌ భద్రమొనర్పఁజేసిన నినున్ గైవారముల్ సేతుఁ బ
ద్యసికాయమ్ములచేత నీచరిత ప్రస్తావింతుఁ గామేశ్వరీ॥ ౫౧౪

(సశేషము)

గద్య॥ ఇది శ్రీ తిరుపతి వేంకటీయంబు శ్రీ సౌభాగ్య కామేశ్వరీ
స్తవంబు, ఉత్తరార్ధము (సశేషము) సమస్తసన్మంగళాని
భవంతు. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ